తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-8-2017 మంగళవారం సంపుటి :23 సంచిక : 188 పేజీలు :12 వెల : 5.00

కరవుపై సమావేశం
నేటికి వాయిదా

హైదరాబాద్, అగస్టు 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై జరగాల్సిన అత్యవసర సమావేశం వాయిదాపడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం సోమవారం జరగాల్సి ఉండగా, అది మంగళ వారానికి వాయిదావేశారు. సోమవారం రాఖీపండుగ కావడంతో పలువురుఅధికారులు కరవు సమావే శానికి హాజరయ్యేందుకు సుముఖత చూపలేదని తెలిసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు లేక పంటలు ఎండిపోతుండగా, కొన్ని జచోట్ల అసలు నాట్లే పడకపోవడంతో సంబంధిత రైతుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. వీటిపై అత్యవసర సమావేశంలో చర్చించి కరవు ప్రాంతాలకు ఏదైనా ప్యాకేజీని అమలు చేసే అవకాశాన్ని ప్రకటిస్తారని పలువురు రైతులు ఆశతో ఎదురు చూశారు. అయితే రాఖీ పండుగకావడంతో ఈ అత్యవసర సమావేశానికి రాలేమని పలువురు అధికా రులు స్పష్టంచేయడంతో దాన్నిమంగళవారానికి మార్చుకోవాల్సి వచ్చిందని ఉన్నతాధికారిఒకరు వెల్లడించారు.



సోమవారం రక్షాబంధన్ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు అక్క విమల రాఖీ కడుతున్న దృశ్యం



న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీకి రాఖీలు కడుతున్న చిన్నారులు



మైనారిటీ వైద్య కళాశాలల్లో
సీట్ల భర్తీపై స్టే
మొదటి విడతలో సీట్లు పొందిన వారి చేరికకు గడువు పెంపు!

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ వైద్య విద్య కళాశాలల్లో సీట్ల భర్తీపై హైకోర్టు సోమవారం స్టే విధిం చింది. ఆ కళాశాలల్లో ఏకేటగిరి సీట్లు తగ్గించి.. బి కేటగిరి సీట్లు పెంచడాని ్న సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యంపై న్యాయస్థానం సోమవారం విచారించింది. గతంలో ఏ కేటగిరి కన్వీనర్ కోటా సీట్లు పెంచడంతో..ఏ కేటగిరిలో 50 శాతం, బి కేటగిరిలో యాభై శాతం మారాయని పిటిషనర్ తరుపు న్యాయవాది రచనా రెడ్డి న్యాయస్థానంలో వాదించారు. ఏ ≫2

ఇక భూ రికార్డుల ప్రక్షాళన

గ్రామం యూనిట్‌గా సర్వే సెటిల్‌మెంట్
సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ భూ సర్వే
బ్యాంకుల లావాదేవీల తరహాలో ఆన్‌లైన్‌లో భూ రికార్డులు
సిఎం కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు 7: రాష్ట్రంలోని భూ రికార్డులన్నీ ప్రక్షాళన చేయా లని, ఏభూమి ఎవరి పేరుమీదున్నదనే విషయం నిగ్గుతేల్చి బహిరంగ పర్చాలని టిఆర్ఎస్ అధి నేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగాస్పెషల్ డ్రైవ్ నిర్వహించి సర్వే సెటిల్ మెంట్ చేయాలని కోరారు. ఇకపై భూమి అమ్మ కాలు, కొనుగోళ్లన్నీ పూర్తి పారదర్శకంగా జరగాలని చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు, పహాణీ పత్రాలు మరింత సరళంగా ఉండాలని, గందరగోళానికి దారితీసే అంశాలకు తెర వేయా లని సిఎంసూచించారు. బ్యాంకులో లావాదేవీలు ఎంత పారదర్శకంగా జరుగుతాయో అంతే పారదర్శకంగా భూమిరికార్డుల నిర్వహణ జరగా లన్నారు. భూమి రికార్డులను ప్రక్షాళన చేయడంతో పాటు, భవిష్యత్తులో సరళతరంగా లావాదేవీలు జరుపుకోవడానికి అనుసరించాల్సిన వ్యూహం ఖరారు చేయాలని అధికారులను ఆదే శించారు. గ్రామం యూనిట్‌గా జరిగే సర్వే సెటిల్‌మెంట్ కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణను రూపొందించి, వీలైనంత తొంద రగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.

భూమి రికార్డుల ప్రక్షాళనకు అనుసరించాల్సిన వ్యూహం ఖరారు చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం ప్రగతి భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏడు గంటల పాటు సాగిన ఈ సుదీర్ఘ సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నిజాం కాలంలో 1936లో చేసిన బందోబస్తు తప్ప మళ్లీ భూమి రికార్డులన్నీ ప్రక్షాళన చేసే కార్యక్రమం జరగ లేదు. దీనివల్ల అనేక ఇబ్బందులు, వివాదాలు తలెత్తున్నాయి. శాంతిభద్రతల సమస్యలకు కూడా భూ వివాదాలు కారణమవుతున్నాయి. ఈ భూ వివాదాలకు స్వస్తి చెప్పడానికి రాష్ట్రంలోని భూభాగాన్నంతా సర్వేచేయాలని నిర్ణయించారు. ఏభూమి ఎంతవిస్తీర్ణంలో ఎవరి పేరు మీదుందో సర్వే నిర్వహించాలని, దీనికోసం సర్వే అఫ్ ఇండియాతో పాటు దేశంలోని వివిధ సర్వే ఏజె న్సీల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు.

'వచ్చే ఏడాది నుంచి రైతులకు ఎకరానికి రూ.4వేల చొప్పున రెండుపంటలకుగాను రూ.8 వేలను పెట్టుబడిగాఅందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. కానీ వ్యవసాయాధికారులు నిర్వహించిన సర్వేలో వెల్లడైన వివరాలు రెవెన్యూ రికార్డులతో సరిపోలడంలేదు. వ్యవసాయ శాఖ ఓ గ్రామంలో 300 మంది రైతులున్నారని తేలిస్తే, రెవెన్యూ శాఖ రికార్డుల్లో 1100 మంది ఉన్నట్లు తేలింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి ఎవ రికి ఇవ్వాలనే సంశయం వస్తుంది. లెక్కా పత్రం లేకుండా, భూమి కలిగిన అసలైన రైతులకే డబ్బులు పోకుంటే అది పెద్ద కుంభకోణంగా మారి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. అర్హులైన రైతులకు ఫలితం అందకుండా పోతుంది. ఇదొ క్కటే కాకుండా భూరికార్డులు సరిగా లేకపోవడం వల్ల ఇంకా చాలారకాల సమస్యలు వస్తున్నాయి. అవినీతికి ఆస్కారం కలుగుతున్నది. శాంతిభద్ర తల సమస్యలు తలెత్తుతున్నాయి.

భూ వివాదాల వల్ల హత్యలు కూడా జరుగుతు న్నాయి. వీటన్నింటికీ చరమగీతం పాడాలంటే ఏ భూమి ఎవరికి చెందుతుందనే విషయంలో మరోసారి స్పష్టతకురావడం అవసరం. దీనికోసం రెవెన్యూ స్పెషల్ డ్రైవ్‌చేయాలి. గ్రామం యూని ట్‌గా సర్వే జరగాలి. గ్రామంలో ఎంత భూమి ఉంది? ఏ భూమి ఎవరి పేరు మీద ఉంది? అనే విషయంలో స్పష్టతకురావాలి. మొత్తం రాష్ట్రం లోని 2.70 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో కూడా ఏ భూమి దేని కింద ఉంది అనే వివరాలు తయారు చేయాలి. ఇలా ఒక్కసారి ప్రక్షాళన చేయడం ద్వారా ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయానికి రూ.8వేల పెట్టుబడి పథకం సక్రమంగా అమలు కావడంతో పాటు వివాదాలకు కూడా తెరదింపిన ట్లవుతుంది. భవిష్యత్తులో కూడా వివాదాలను నివారించినట్లవుతుంది' అని ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పారు.

'భూమి పెరగదు. తగ్గదు, ఎంత ఉండాల్నో అంతే ఉంటుంది. ఏది ఎవరి పేరు మీద ఉందో స్పష్టత ఉంటే సరిపోతుంది. గ్రామ పరిధిలో వివరాలు సరిగ్గా నమోదు చేస్తే సరిపోతుంది. రాష్ట్రంలోని 10,850 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరగాలి. రాష్ట్రంలోని దాదాపు 3500 మంది రెవెన్యూ అధికారులను ఒక్కొక్కరిని మూడు గ్రామాలకు ఇన్‌చార్జీగా నియమించాలి. ఒక్కో గ్రామంలో పదిహేను రోజుల్లో గ్రామ స్తులు, గ్రామరైతుసంఘం ఆధ్వర్యంలోనేసర్వే చేయాలి. సర్వే నిర్వహించడానికి అనేక ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి ≫2

చేనేత కార్మికుల సంక్షేమానికి
100 కోట్ల నిధి

నేతకు అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం
వచ్చే ఏడాది నుండి కొండాలక్ష్మణ్ బాపూజీ పేరుమీద అవార్డులు
ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి కెటిఆర్ పిలుపు



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో 'వీవర్ జిందాబాద్' పుస్తకాన్ని, సిడిని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,ఆగస్టు 7, ప్రభాతవార్త: చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొ స్తామని రాష్ట్ర ఐటీ, చేనేత జౌళిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో జాతీయ చేనేత సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి చేనేత వస్త్ర ప్రధర్శనను ప్రారంభించి, ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తూ చేనేతను ప్రోత్సహించేలా అందరితో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 'వీవర్ జిందాబాద్' పుస్తకాన్ని, 'తెలంగాణా చేనేత మరనేత వైభవ గీతాలు' సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఉపాధి కల్పిస్తున్నది చేనేత ర ంగమన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చేనేతకు రూ.1280 కోట్ల బడ్జెట్ కేటాయించామని చెప్పారు.

1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన రోజు కావడంతో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రూ.100కోట్లతో నిధి ఏర్పాటు చేశామని, 3వేల మంది చేనేత కార్మికులకు రుణాలమాఫీ కోసం రూ.1500కోట్లు కేటాయించామని చెప్పారు. వచ్చే ఏడాది నుండి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట 30 మంది చేనేత కార్మికులకు అవార్డులు ఇవ్వనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. దాదాపు 40వేల మంది కార్మికులకు ఫింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తామన్నారు. చేనేత కార్మికుల ముడి సరుకుపై 50శాతం రాయితీ ఇస్తున్నామని, జియోట్యాగింగ్ ద్వారా చేనేత కుటుంబాలను గుర్తిస్తున్నామన్నారు. చేనేత దుస్తులు ప్రతి ఒక్కరు ధరించాలని, నేతన్నలకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

నేతకార్మికులు చేసేది వ్యాపారంగా భావించవద్దని, వారి కలని గుర్తించాలనా ్నరు. కార్మికుల దగ్గర నిల ్వఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి టెస్కో ద్వారా విక్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్,ఐఎఎస్ అధికారులు జయేష్‌రంజన్, శైలజారామయ్యార్, టీఆర్ఎస్ మహిళావిభాగం అద్యక్షురాలు గుండు సుధారాణి, మాజీ ఆప్కో డైరెక్టర్ మామిడాల శ్రీరాములు, జెల్లా మార్కేండేయులు, ≫2



పాన్ కార్డులు
11 లక్షలు రద్దు
నకిలీ కార్డుల ఏరివేత

ముంబయి, ఆగస్టు 7: నకిలీ పాన్ కార్డులపై దృష్టి పెట్టిన ఆదాయపన్నుశాఖ ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 11.44లక్షల పాన్‌కార్డులను రద్దు చేసినట్లు సమాచారం. ఒకే వ్యక్తి పలు పాన్ కార్డులు కలిగి ఉండడం, నకిలీ పాన్ కార్డులను నియంత్రించడంలో భాగంగా ఐటిశాఖ గత కొన్ని రోజులుగా వీటిపైదృష్టిపెట్టి చర్యలకు ఉపక్రమిం చింది. ఇందులో భాగంగానే పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. దీనికోసం ఆగస్టు31వరకు గడువు కూడా విధించింది. పాన్‌కార్డు రద్దయిందో లేదో తెలుసుకోవాలంటే ఆదాయపన్ను శాఖ వెబ్‌సైట్ లోకి వెళ్లి చూసుకోవాలి. దీని కోసం తొలుత ఇన్‌కం టాక్స్ ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. హోం పేజీలో ఉన్న 'నో యువర్ పాన్' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. మీ ఇంటిపేరే, మొదటి పేరు, పాన్‌స్టేటస్, జెండర్, పుట్టిన తేది, ఫోన్ నెంబర్‌తో రిజిస్టర్ కావొచ్చు. అప్పుడు మీ రిజిస్టర్ మీ ఫోన్ నెంబర్‌కు వస్తుంది. మీ పాన్ కార్డు వాలిడ్ అయితే యాక్టివ్ అని చూపిస్తుంది. ఒకే విధమైన వివరాలతో పలు పాన్ నెంబర్లు కలిగి ఉంటే పేజీలో అలర్ట్ వస్తుంది. ఆధార్‌తో అనుసంధానం చేసుకోకపోతే ఈ ఏడాది డిసెం బర్ నాటికి పాన్ కార్డు రద్దవుతుంది.

రూ. 8వేలు కొందరికేనా?



పంట పెట్టుబడిపై కసరత్తు
ఆదాయమే ఆధారం
భూమికి సీలింగ్ కండిషన్
సన్న, చిన్న, మధ్యతరగతి వర్గాలకే అమలు!
తుది దశకు మార్గదర్శకాలు

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: వ్యవసాయ పెట్టుబడులకు ఆర్థిక సాయం చేసే విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. పెట్టుబడి పథకం కింద ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రైతాంగానికి అందించేందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. పరిమితు లతో కూడిన ప్రతిపాదనలు తెరముందుకు రానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాల రూపకల్పన దాదాపు పూర్తికావచ్చినట్లు తెలియ వచ్చింది. ఆర్థికంగా పేదలైన రైతాంగానికి పెట్టు బడి సహాయాన్ని అందించాలని, ఇందుకు ప్రధానంగా రైతు వార్షిక ఆదాయాన్ని పరిగణ లోకి తీసుకోవాలని మార్గదర్శకాల్లో పొందుపరచి నట్లు సమాచారం. దీంతోపాటు, పంట భూమికి సీలింగ్ నిబంధనను కూడా వర్తింప చేయను న్నారు. వచ్చే ఖరీఫ్ సీజను నుండి ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఎకరానికి 4వేల రూపాయలుచొప్పున పంటలను పండించేందుకు ప్రభుత్వం తరపునుండి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పలుమార్లుప్రకటించారు. ఈనేపథ్యంలో ఆర్థిక సాయంపై అవసరమైన ప్రతిపాదనలు, మార్గదర్శకాలకు సంబంధించిన ప్రతిపాదనల రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకు అవసరమైన రైతులపూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యా ప్తంగా రైతుల భూములకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వం సమగ్రసర్వే నిర్వహి స్తోంది. ఒక్కోరైతుకు ఎన్నిఎకరాల సాగు భూమి ఉంది, అందులో ఏఏ పంటలు పండుతాయి, వర్షాధారమా లేకబోర్లు, కాల్వలకింద భూములు, వాటి విలువ తదితర సమాచారాన్ని ఈ సర్వేలో పొందుపరుస్తున్నారు. ≫2

జిఎస్టీ ఓ ప్రయోగం
ఫలితాలు ఎలా ఉంటాయో?
అమలులో ఇబ్బందులతో వెనక్కి తగ్గిన పలు దేశాలు
సిఎం కెసిఆర్‌తో ఎన్.రామ్ భేటీ
సమకాలీన అంశాలపై చర్చ 2లో

తెలియదు, గుర్తులేదు, మరచిపోయా..

ఆబ్కారీ శాఖ అధికారులను ముప్పతిప్పలు పెట్టిన కమింగా
ఇక్కడ అందరికీ డ్రగ్స్ అలవాటు చేయడానికే వచ్చా
ముగిసిన డచ్ స్మగ్లర్ మూడు రోజుల కస్టడీ
తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలింపు

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: డ్రగ్స్ రాకెట్ వ్యవహారంలో పట్టుబడ్డ నెథర్లండ్స్ (డచ్) దేశవాసి మైక్ కమింగా అబ్కారీ శాఖ అధికారుల విచారణలో డొంక తి రుగుడు సమాధానాలతో పాటు తెలియదు, గుర్తులేదు, మరచిపోయా... అనే పొంతనలేని జవాబులు చెప్పి ముప్ప తిప్పలు పెట్టాడు. సోమవారంతో అతని కస్టడీ ముగి యడంతో మియాపూర్ కోర్టులో హాజరు పరిచి అనంతరం చంచల్‌గూడ జైలుకు తర లించారు.

నగరంలో వెలుగు చూసిన మాదకద్రవ్యాల స్కాంలో రెండవ ముఠాకు నాయకుడుగా వున్న డచ్ స్మగ్లర్ కమింగా సాదాసీదా వ్యక్తి కాదని తేలిపోయింది. అబ్కారీశాఖకు పట్టుబడ్డ మొదటి ముఠాకు నాయకుడుగా వున్న కెల్విన్‌ను అతని అనుచరులను విచారిస్తున్న క్రమంలోనే కమింగా పట్టుబడడం తెలిసిందే. కెల్విన్ ముఠాను విచారించిన అబ్కారీ శాఖ వీరి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా టాలీవుడ్‌కు చెందిన 12 మంది ప్రముఖులతో పాటు మరికొందరు వ్యాపా రులను విచారించడం తెలిసిందే.

ఇదే సమయంలో అనూహ్యంగా పట్టుబడ్డ కమింగా ముఠాపై అబ్కారీశాఖ విచారణ చేయగా సరికొత్త విషయాలు వెలుగు చూశాయి. కెల్విన్ ముఠా కొకైన్‌తో పాటు ఎల్ఎస్‌డి మాదక ద్రవ్యాలను సరఫరా చేయగా కమింగా ముఠా దీనికి భిన్నంగా డిఎంటి అనే మరో రకం మాదక ద్రవ్యాన్ని సరఫరా చేసేదని తేలింది. కెల్విన్ ముఠా టాలీవుడ్‌ను తనకు నమ్మకమైన ఖాతాదా రుగా ఎంచుకోగా కమింగా ముఠా ఐటి కంపెనీల నిర్వాహకులు, అందులోని ప్రతినిధులను టార్గెట్ చేయడం గమనార్హం. కొకైన్, ఎల్ఎస్‌డితో పోలిస్తే డిఎంటి అనే మాదకద్రవ్యం కొంత ఖరీ దైనది కావడంగమనార్హం. ఒక గ్రాము డిఎంటి అవసరాన్నిబట్టి పది వేల రూపాయల నుంచి పా తిక వేల రూపాయల వరకు వుంటుందని అబ్కారీశాఖ తేల్చింది. ఏడేళ్లుగా నగరం లోని నానక్‌రాంగూడలోవుంటూ ఇక్కడి ≫2



సోమవారం మంత్రి కెటిఆర్‌కు రాఖీ కడుతున్న సోదరి ఎంపి కవిత



గవర్నర్ నరసింహన్‌కు రాఖీలు కడుతున్న చిన్నారులు



న్యూఢిల్లీలో రాష్ట్రపతి కోవింద్‌కు రాఖీలు కడుతున్న మహిళలు

నేటినుంచి ఐసెట్ వెరిఫికేషన్

11న తుది విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగష్టు 7 ప్రభాతవార్త: టిఎస్ఐసెట్ తుది విడత సీట్ల కేటాయింపు కోసం మంగళ వారం సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయనున్నారు. అలాగే మంగళ, బుధవారాలు ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. ఈనెల 11వ తేదీన ఈ తుది విడత సీట్ల కేటాయింపును చేయను న్నారు. కాగా మొదటివిడతలో సీట్లను కేటాయిం చినా ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయని వారు మాత్రమే ఈ తుది విడతకు హాజరు కావాలని ఐసెట్ అధికారులు సూచించారు.

100 కోట్ల నిధి

» కంట్రీక్లబ్ సీఎండీ రాజీవ్‌రెడ్డి, ఐటీ ఉద్యోగులు, సహకార సంఘాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

వీవర్ జిందాబాద్-హాండ్లూమ్ వాక్

అంతకు ముందు చేనేత స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో వీవర్ జిదాబాద్-హాండ్లూమ్ వాక్ జరిగింది. ఎన్‌టీఆర్‌గార్డెన్ నుండి పీపుల్స్‌ప్లాజా వరకు ఈ వాక్ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఐఎఎస్ అధికారులు జయేష్ రంజన్ , శైలజా రామయ్యార్‌లు జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య వేదిక కన్వీనర్ తడ్క కల్పన ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ చేతల మీదుగా కొంతమంది చేనేతకార్మికులకు సన్మానిం చారు. ఈ సత్కారం అందుకున్న వారిలో అ ంకం యాదగిరి, సిహెచ్ యాదగిరి, భారత వినోద్, రుద్ర వెంకటేశం, గానంసత్తయ్య, విడం వెంకటేశం, దేవదాసు, కృష్ణయ్య, లక్ష్మీణారా యణ, గానం యాదగిరిలను కేటీఆర్ సన్మా నించారు.

వారం - వర్జ్యం

8-8-2017 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
బ.పాడ్యమి రా. 11.39
ధనిష్ఠ రా. 2.59
వ. ఉ. 7.55-9.27
రా.కా. మ.3.00-4.30వ

రికార్డుల ప్రక్షాళన

» వచ్చాయి. సర్వే ఆఫ్ ఇండియాతో పాటు ఇతర సర్వే ఏజెన్సీల సహకారం తీసుకోవాలి. ఇంత మంచి కార్యక్రమం కాబట్టి ప్రజలు కూడా సహకరిస్తారు. కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులకు ఈసర్వే పూర్తయ్యే వరకు మరే పని అప్పగించేది లేదు. ప్రస్తుతం ఇస్తున్న పట్టాదార్ పాస్‌పుస్తకాలు, పహాణీ పత్రాలు కూడా గందరగోళంగా ఉన్నాయి. అన్ని కాలమ్స్ అవ సరంలేదు. సరళంగాఉండాలి. ఒకసారి ప్రక్షాళన జరిగినతర్వాత ఆ వివరా లన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. సర్వే పూర్తయిన తర్వాత కొత్తపాస్‌పుస్తకాలు ఇవ్వాలి. ప్రతీ భూమికి ప్రత్యేక నెంబర్ కేటాయించాలి. అవసరమైతే భూము లకు హద్దురాళ్లుకూడా పాతాలి. గ్రామ స్థాయిలో నిర్వహించే రికార్డుల్లో ఉన్న వివరాలే సిసిఎల్ఏ దగ్గర కూడా ఉండాలి. ఎక్కడ ఏ మార్పు జరిగినా ఆన్‌లైన్‌లోనే అన్నిచోట్లా రికార్డులు మారాలి. బ్యాంకులో వేసిన డబ్బులు ఏ ఎటిఎంలో తీసుకున్నా వెంటనే మెసేజ్ రావడం, బ్యాంకు రికార్డుల్లో వివరాలు నమోదు కావడం, ఎస్ఎంఎస్ రావడం ఎలా జరుగుతుందో భూమి రికార్డుల నిర్వహణ కూడా ఉండాలి. బ్యాంకులు అవలంభిసు_న్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దీనికి ఉపయోగించాలి' అని ముఖ్యమంత్రి ఆదేశిం చారు. సిఎంవద్ద జరిగన సమీక్షలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, ముఖ్యకార్య దర్శి ఎస్‌పి సింగ్, సీనియర్ అధికారులు ఎస్.నర్సింగ్‌రావు, బిఆర్ మీనా, జయేశ్‌రంజన్, శాంతకుమారి, ప్రియదర్శిని, నదీమ్ అహ్మద్, స్మిత సభర్వాల్, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్వర రావు, రంగారెడ్డి కలెక్టర్ రఘునందన్‌రావు, జెసి సుందర్ అబ్నర్ తదితరులు పాల్గొన్నారు.

కొందరికేనా?

» రైతుకు వచ్చే ఆదాయం, పంటల వారీగా పెట్టుబడి వ్యయం, బ్యాంకుల ద్వారా తీసుకుం టున్న రుణాలు వంటి అంశాలను కూడా సర్వేలో సేకరిస్తున్నారు. ఈవిధంగా రైతుకు సంబంధించి మొత్తం సమాచారాన్ని సమగ్రంగా సర్వే ద్వారా రాబడుతున్నారు. మరోవైపు ఈ సమాచారాన్నం తటినీ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఈనెలా ఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సంబంధించిన సమగ్ర సర్వేను పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారథి ఇటీవల జరిగిన వీడియోకాన్ఫరెన్స్‌లో స్పష్టంచేశారు. ఈ సమగ్ర సర్వే ఆధారంగా ధనిక రైతులు, భూస్వాములకు ఈ పెట్టుబడి పథకంనుండి మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇందుకు రైతులను వర్గీకరణ చేస్తున్నారు. అర ఎకరం నుండి 2.50 ఎకరాల వరకూ సన్న కారు రైతులు, 2.50 ఎకరాల పైబడి ఐదు ఎకరాల వరకూ చిన్నకారు రైతులు, ఐదు నుండి 10ఎకరాల వరకూ మధ్య తరగతి రైతులు, 10 ఎకరాల పైబడి భూములు ఉన్న వారిని పెద్ద రైతులుగా వర్గీకరిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల భూమి 6.10 లక్షల మంది సన్న, చిన్న, మధ్యతరగతిరైతులవద్ద ఉన్నట్లు అధికారవర్గాలు లెక్కకడుతున్నాయి. మరో23.50 లక్షల ఎకరాల భూమి 1.70 లక్షల మంది మధ్యతరగతి రైతుల వద్ద ఉంది. అయితే కొన్ని చోట్ల 10 ఎకరాల పైబడి భూములు ఉన్నా వాటికి నీటి వసతి లేకపోవడంతో అంతంత మాత్రంగానే పండుతు న్నాయి. ఇటువంటి పలుఅంశాలను పరిగణలోకి తీసుకోనున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

సీట్ల భర్తీపై స్టే

» కేటగిరి ఫీజు ఏడాదికి రూ.60 వేలు ఉండగా, బి కేటగిరిలో రూ.14 లక్షలు ఉందని దీంతో మైనారిటీ ఎంబిబిఎస్, బిడిఎస్ కళాశా లల యాజమాన్యాలకు సీట్లు అమ్ముకునే అవకాశం ఏర్పడిందని ఆమె వాదించారు. చట్ట విరుద్ధంగా సీట్లు కేటాయింపు నిష్పత్తి మార్చి నందుకు జీవో 115, 117, 119లను నిలిపివేసి గతంలో మాదిరిగా 130 జీవో ప్రకారమే సీట్ల భర్తీ చేయాలని కోరారు. అన్నీ రాష్ట్రాల్లో ఇదే విధానం ఉందని, ఇప్పటికే మొదటి విడత కౌన్సిలింగ్ కూడా పూర్తయిందని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం హైకోర్టుక తెలిపింది. దీనిపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం మైనారిటీ విద్య, వైద్య కళాశాలల్లో తదుపరి సీట్ల భర్తీపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. పూర్తి వాదనల కోసం కౌంటర్లు దాఖలు చేయాలని కాళోజీ హెల్త్ యూనివర్సిటీని, ప్రభుత్వాన్ని ఆదేశించింది.

కాగా మొదటివిడతలో కౌన్సిలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు వారి వారి కళాశాలల్లో చేరడానికి సమయాన్ని మరింత పొడిగించారు. ఈనెల 7తో చేరడానికి చివర గడువు ఉండగా..దీనిని 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించారు. ఆయా కళాశాలలు 10వ తేదీ మధ్యాహ్నం 1 గంట నుంచి కళాశాలల్లో చేరని వారిజాబితాను ఓయూ కేంద్రానికి పంపిం చాలని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వైద్య కళాశాలలు ప్రిన్సిపాళ్లకు ఆదేశించారు. అనంతరం 10వ తేదీ సాయంత్రం రెండవ విడత మెడికల్, డెంటల్ సీట్ల కేటాయింపును చేయనున్నారు. ఇందుకు మెరిట్ లీస్టును కూడా..త్వరలో వెల్లడించనున్నారు.

జిఎస్టీ ఓ ప్రయోగం

సిఎం కెసిఆర్‌తో ఎన్.రామ్ భేటీ, సమకాలిన అంశాలపై చర్చ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7: దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జిఎస్టీ విధానం ఓ ప్రయోగ మని, దీని ఫలితాలు ఎలాఉంటాయనేది ఎదురుచూడాల్సి ఉందని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభిప్రాయపడ్డారు. గోదావరి, కృష్ణా నదుల్లో చాలినంత నీరుంది, వాటిని సద్వినియోగం చేసు కోవడం వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు బాగుపడతాయని సిఎం చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణ పట్ల చూపించిన వివక్ష, నిర్లక్ష్యం వల్లనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేయాల్సి వచ్చిందని గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో తాము అనేక మార్లు చెప్పినట్లే, తెలంగాణ రాష్ట్రం ఆదాయ వృద్ధిరేటులో ముందంజలో ఉందని ప్రకటిం చారు. హిందూ దినపత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్, ప్రస్తుత కస్తూరీ అండ్ సన్స్ లిమిటెడ్ చైర్మన్ ఎన్.రామ్ సోమవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కలుసుకున్నారు.

ఆయన ఇటీవలరాసిన 'వై స్కామ్స్ ఆర్ హియర్ టు స్టే' పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అందించారు. ఈ సందర్భంగా సమకాలీన అంశాలతో పాటు తెలంగాణ ఉద్యమం, కొత్త రాష్ట్రం పయనిస్తున్న తీరుపై చర్చ జరిగింది. ఎన్.రామ్ ముఖ్యమంత్రిని పలు ప్రశ్నలుఅడిగారు. ముందుగా జిఎస్టీ విధా నంపై ముఖ్యమ ంత్రి అభిప్రాయం ఏమిటనిఅడిగారు. 'జిఎస్టీ ఓ ప్రయోగం. ప్రపంచంలో చాలాదేశాలు జిఎస్టీ విధానం తెచ్చాయి. కానీ అమ లులో ఏర్పడిన ఇబ్బందుల వల్ల చాలా దేశాలు వెనక్కి తగ్గాయి. మన దేశంలో ఏమవుతుందోచూడాలి. పన్నుల శ్లాబులవిషయంలో కూడా భిన్నాభి ప్రాయాలు ఉన్నాయి. కేంద్రానికి వినతులు అందుతున్నాయి. కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి' అని ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పారు.

తెలంగాణ ఉద్యమం ఎందుకు చేయాల్సి వచ్చిందనే ప్రశ్నకు కూడా ముఖ్య మంత్రి వివరణాత్మక సమాధానంఇచ్చారు. '1956లో హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంతో కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. దీనిపై మొదట్లోనే వ్యతిరేకత వచ్చింది. ఫజల్ అలీ కమిషన్ తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగానే ఉంచాలని సిఫార్సు చేసింది. అప్పటి ప్రధాన మంత్రి నెహ్రూ కూడా ఆంధ్రప్రాంతం వారు తెలంగాణ ప్రాంతాన్ని కోరుకోవడం సామ్రాజ్య వాద విస్తరణ కాంక్ష మాత్రమే అని చెప్పారు. అయినా సరే, ఆంధ్రవాళ్లు ఢిల్లీలో లాబీయింగ్ చేసి హైదరాబాద్ స్టేట్‌ను కలుపుకున్నారు. నిజాం రాజ్యంలో ఉన్న తెలంగాణ నాయకులకు ఢిల్లీతో పరిచయాలు తక్కువ. ఆంధ్ర ప్రాంతం బ్రిటీష్ రాజ్యంలో ఉండటం వల్ల వారికి మొదటి నుంచి ఢిల్లీ వారితో సన్నిహితంగా ఉండేవారు. ఢిల్లీలో లాబీయింగ్ చేసి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుచేశారు. కానీ దీనిపై కేవలం తొమ్మిదేళ్లకే ప్రజల్లో వ్యతిరే కత వచ్చింది. తెలంగాణ ప్రాంతంలో ఆందోళన మొదలైంది. 1966లో నిరసన ప్రారంభమైంది. 1969 వచ్చేనాటికి మర్రి చెన్నారెడ్డి నాయక



'ది హిందూ' మాజీ ఎడిటర్ ఎన్.రామ్ సోమవారం సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన దృశ్యం

త్వంలో ఉధృతమైన ఉద్యమంవచ్చింది. అప్పుడు నేను 9వ తరగతి చదువు తున్నాను. నేనుకూడా లాఠీ దెబ్బలు తిన్నాను. మా నాన్న చెన్నారెడ్డికి అనుచరుడు, మా ఇంట్లో చెన్నారెడ్డి 10 రోజులు ఉన్నారు. సమైక్య పాలనలో రోజురోజుకూ వివక్ష ఎక్కువైందే తప్ప తకు ్కవ కాలేదు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన వెంటనే కొత్త రాజకీయం వచ్చింది. నేను కూడా టిడిపిలో చేరాను.

దాదాపు రెండు దశాబ్దాలు ఎమ్మెల్యేగా పనిచేశాను. మంత్రిగా కూడా ఉన్నాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రిగా నేను తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై నిత్యం పంచాయితీ పెట్టుకునే వాడిని. చివరికి 1999లో కరెంట్ చార్జీలు పెంచడంతో రైతులు బాగా నష్టపోతారని చెప్పాను. అయినా వినలేదు. దీంతో పదువులన్నీ వదిలి ఉద్యమం మొదలు పెట్టాను. కిరణ్ కుమార్‌రెడ్డి నిండు అసెంబ్లీలో తెలంగా ణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అని ప్రకటించారు. ఆంధ్ర పాలకుల గర్వానికి, అహంకారానికి అది నిదర్శనం. వివక్ష, నిర్లక్ష్యం అన్ని రంగాల్లో కొనసాగింది. తెలంగాణ ప్రజలు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రం సాధించారు. మేము ఉద్యమ సమ యంలో చెప్పినట్లే తెలంగాణ రాష్ట్రం గొప్పగా ముందుకు పోతున్నది. 21శాతం ఆదాయ వృద్ధి రేటుతో దేశంలోనే నెంబర్ వన్‌గాఉన్నాం. గోదావరి, కృష్ణానదుల నీళ్లను సద్విని యోగం చేసుకోవాల్సి ఉంది. ఆందుకోసం మేము ప్రాజెక్టులు కడుతున్నాం' అని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్.రామ్‌ను సాదరంగా ఆహ్వానించిన కెసిఆర్, ఆయనను కారు దాకా వచ్చి సాగనంపారు.

ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిసి కమిషన్ బిల్లును ఆమోదిస్తాం

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హన్స్‌రాజ్ గంగరామ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఈపార్లమెంటు సమావేశాల్లోపుగానే జాతీయ బిసి కమిషన్ బిల్లును రెండుసభల్లో ఆమోదం పొందేటట్లు చర్యలు తీసుకుంటామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హంసరాజ్ గంగరామ్ జాతీయ బిసి సంఘం నాయకులకు హామీఇచ్చారు. ప్రతిపక్షాలు సహక రించపోవడం వల్లనే ఈబిల్లు ఆమోదం పొందడంలో జాప్యం జరుగుతోం దని వెంటనే ఆమోదం పొందేటట్లు చూస్తామని ఆర్.కృష్ణయ్య నాయ కత్వంలో సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన బిసి నాయకుల బృందానికి హామిఇచ్చారు.

ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తాము జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదాకల్పిస్తేనే ఓర్వలేని రాజకీయపార్టీలు బిసిలకు యాబైశాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే ఎలా సహకరిస్తారని మండి పడ్డారు. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడానికి ప్రధాని మోడీ ప్రభుత్వం చర్యల తీసుకోవాలని కృష్ణయ్య కేంద్రమంత్రిని కోరారు. కాగా జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా కల్పించడానికి, చట్టసభల్లో బిసికు యాబైశాతం రిజర్వేషన్లు కల్పించడానికే పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే 36 రాజకీయ పార్టీల ఫ్లోర్‌లీడర్లతో అఖిలపక్ష సమావేశం జరపాలని ఆయన హంసరాజ్ గంగరామ్‌ను కోరారు. ఈ ప్రతినిధి బృందంలో ఎర్ర సత్యనారాయణ, కేశన శంకరరావు, రామలింగం, గొరిగే మల్లేష్‌యాదవ్, ఆర్. సత్యనారాయణ, కోలా జనార్ధన్, బర్కకృష్ణ, కర్రి వేణుమాధవ్, లక్ష్మీ, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరిస్తే సా ్కలర్‌షిప్‌లు, రీయంబర్స్‌మెంట్‌కు బడ్జెట్ ఇస్తాం: కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాసు అథవాలే

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఓబిసి రిజర్వేషన్లను 4 లేదా 5 గ్రూపు లుగా వర్గీకరించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగాఉందని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అథవాలే బిసి సంఘాల నాయకులకు హామీచ్చారు.

ఈమేరకు ఢిల్లీలోని మంత్రి నివాసంలో కలుసుకొని గ్రూపుల్లేకపోవడం వల్ల ఓబిసి జాబితాలో అత్యంత వెనుకబడిన కులాలకు, సివిల్‌సర్వీస్, బ్యాంకింగ్, రైల్వే, రక్షణ శాఖ ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందని ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన బిసి సంక్షేమసంఘం జాతీయాధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు.

ఈప్రతినిధివర్గంలో గుజ్జకృష్ణ, గుజ్జరమేష్, కృష్ణుడు, నీలవెంకటేష్, అఖిలాష్ యాదవ్, నగేష్, సాధంవెంకట్, గొరిగే, శారదగౌడ్, భూపేష్ సాగర్, లక్ష్మీ, రమ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ఏపి, తెలంగాణ ప్రభుత్వాలు అమలుచేస్తున్న మాదిరిగా ఫీజుల రీయిం బర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పథకాన్ని అమలు చేయాలనీ దేశమంతా అమలు చేయాలని కృష ్ణయ్య కోరగా వీటికి 80% మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలనే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నామని మంత్రి హామీచ్చారు.

మరచిపోయా

» అమ్మాయిని వివాహం చేసుకుని ఒక బిడ్డ కు తండ్రి కూడా అయిన కమింగా తన దేశం నుంచి డిఎంటిని పెద్ద ఎత్తున తెప్పించి దానిని చిన్నపాటి పొట్లాలుగా తయారు చేసి విక్రయించే వాడని అబ్కారీ శాఖ తేల్చింది. ఇందుకు అతని భార్యతో పాటు స్థానికంగా వుండే కొందరు నేరగాళ్లు సహకరించే వారని అబ్కారీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు. కాగా కమింగా నేరాలపై ఆరా తీసేందుకు అతన్ని మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన అధికారులకు ఆశించిన స్థాయిలో వివరాలు వెలుగులోకి రాలేదు. విదేశీయుడు అవడంతో అతని న్యాయవాది సమక్షంలోనే అబ్కారీ శాఖ అధికారులు విచారించారు. మొదట్లో తనకు ఇండియాలో మాదకద్రవ్యాల వాడకంపై నిషేధం వున్న విషయమే తనకు తెలియదని, తమ దేశంలో ఇదంతా సర్వసాధారణమని అతను చెప్పినట్లు సమాచారం. తనకు చాలాకాలంగా మాదకద్రవాల అలవాటు వుందని ఖరీదైన డిమిథైల్ ట్రిప్టామైన్ (డిఎంటి) అనే మాదకద్రవ్యాన్ని తాను సేవిస్తానని , దీనిని హైదరాబాద్‌లోని చాలా మందికి అలవాటు చేశానని కమింగా అబ్కారీ అధికారులకు వెల్లడించాడు. తన దేశంలో ఇలాంటివి సాధారణమైన విషయమని, డిఎంటి వాడకం దచ్‌లో పెద్ద నేరం కానేకాదని అతను చెప్పాడు. డిఎంటి అనే మాదకద్రవ్యం తమ దేశంతో పాటు చాలా దేశాల్లో వాడుతున్నారని ఇందులో పెద్ద తప్పు వుందని తనకు తెలియదని అతను వెల్లడించినట్లుతెలిసింది. ఇండియాలో తాను ఏడేళ్లుగా వుంటున్నా నని, అక్రమంగా వున్న మాట వాస్తవమేనని, ఇక్కడి అమ్మాయిని వివాహం చేసుకోవడం కూడా తప్పేనని, ఒక బిడ్డకు తండ్రి అవడం కూడా నేరమేనని అతను అంగీకరించాడని సమాచారం. అయితే ఇదే సమయంలో తాను పలు ఐటి కంపెనీలను సలహాదారుగా వున్నానని, ఈ క్రమంలోనే తనకు పరిచయం వున్న వారికి డిఎంటిని అలవాటు చేశానని, ఈ క్రమంలోనే తాను దండిగా డబ్బులు సంపాదించానని కమింగా చెప్పాడని తెలిసింది. తనకు బాగా నమ్మకంగా వున్న వారికే మాదక ద్రవ్యాన్ని అందించానని, ఇందులో కొందరు దళారులుగా కూడా మారారని, వారి వివరాలు తన వద్ద వున్నాయని అతను చెప్పాడని సమాచారం. తన సెల్‌ఫోన్లో వారి వివరాలు వున్నట్లు వెల్లడించిన కమింగా సోమవారం నాటి చివరి రోజు విచారణలో ఎంత మాత్రం సహకరించలేదని తెలిసింది. మొదటి రెండు రోజుల్లో ఏదో నాలుగు విషయాలు చెప్పిన కమింగా తన సెల్ ఫోన్లో వున్న మాదకద్రవాల ఖాతాదారుల వివరాలను చెప్పేందుకు, ఈ ఫోన్ కోడ్ లాక్‌ను చెప్పేందుకు నిరాకరించాడని తెలిసింది. దీనిపై అబ్కారీ శాఖ అధికారులు పదేపదే ప్రశ్నిం చినా తెలియదు, గుర్తులేదు, మరచిపోయా...అని మొండిగా సమాధానం ఇచ్చాడని తెలుస్తోంది. తన సెల్‌ఫోన్‌లో చాలా మంది నంబర్లు వున్నాయని చెప్పిన కమింగా సెల్‌ఫోన్ లాక్‌కోడ్‌ను మరచిపోయానని చెప్పడం గమ నార్హం. ఈ ఫోన్‌కోడ్ లాక్‌నుతెరిచేందుకు అబ్కారీ శాఖ అధికారులు విఫల యత్నం చేశారు. కాగా కమింగా కస్టడీ ముగియడంతో అతన్ని సోమవారం మధ్యాహ్నం మియాపూర్ కోర్టులో హాజరు పరచగా కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి అతనికి రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం అధికారులు అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:113 DrawDate on:07/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 947605
2nd Prize Rs.7.000/- 46385
3rd Prize Rs.3.500/-
00261 34398 41241 49971 52492
56004 59203 68558 89227 97357
4th Prize Rs.200/-
0475 0988 1277 2289 2728 3031 6524
6711 6838 7809
5th Prize Rs.100/-
0777 1018 1211 1614 3377 4201 5040
6390 6807 9442
6th Prize Rs.50/-
0111 1560 3298 5073 6793 8195 9427
0152 1617 3401 5136 6973 8253 9429
0209 1781 3696 5343 7073 8505 9434
0390 1845 3714 5461 7167 8554 9488
0418 1871 3781 5494 7169 8728 9562
0564 1939 4261 5526 7212 8816 9608
0575 2098 4317 5528 7518 8823 9678
0588 2272 4472 5850 7559 8858 9733
0594 2299 4479 5997 7590 8929 9835
0695 2545 4486 6088 7596 8959 9956
0830 2564 4690 6128 7693 9113
0965 2948 4910 6213 7749 9139
1060 3090 4983 6274 8045 9282
1503 3112 4991 6276 8167 9293
1504 3222 5043 6509 8182 9411

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 051185
2nd Prize Rs.7.000/- 30567
3rd Prize Rs.3.500/-
00540 14089 19985 20385 34883
39833 49866 53575 60257 74802
4th Prize Rs.200/-
0171 0763 1441 3225 3946 4970 7138
7794 7945 8239
5th Prize Rs.100/-
0092 1306 3607 4563 4906 5250 6731
7667 8969 9695
6th Prize Rs.50/-
0135 1231 3406 4561 5732 7328 8919
0180 1302 3550 4692 5774 7381 8978
0490 1649 3767 4744 5793 7432 9312
0493 1859 3915 4846 5814 7562 9319
0517 2091 3964 4905 5839 7594 9532
0537 2124 4098 4924 5861 8084 9606
0609 2317 4146 4935 6061 8101 9632
0630 2341 4162 4968 6131 8285 9806
0631 2380 4230 5154 6199 8351 9940
0680 2446 4305 5208 6224 8384 9982
0701 2893 4321 5337 6242 8576
0807 2914 4396 5365 6315 8583
0927 3201 4404 5509 6356 8628
0974 3330 4420 5634 6990 8819
1213 3355 4424 5642 7062 8914

ROSA DEER ROYAL MONDAY
Draw No:113 DrawDate on:07/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 419238
2nd Prize Rs.7.000/- 59051
3rd Prize Rs.3.500/-
16460 20987 37853 39688 43697
69759 77075 80307 82356 88375
4th Prize Rs.200/-
0175 1245 1712 3252 3586 5114 5174
5479 7228 7674
5th Prize Rs.100/-
0283 0602 1769 2842 3280 3743 6228
7781 8405 9136
6th Prize Rs.50/-
0058 1635 2679 3883 5577 7569 8807
0320 1704 2760 3948 5664 7574 8963
0323 1773 2918 3949 5919 7582 8988
0332 1775 3009 4104 6065 7624 9014
0415 2090 3021 4147 6083 7861 9246
0460 2195 3053 4234 6141 7869 9260
0600 2196 3150 4462 6184 7987 9294
0670 2234 3179 4874 6231 7999 9349
0731 2357 3189 5104 6287 8106 9511
1077 2445 3361 5151 6355 8157 9641
1119 2468 3492 5217 6846 8180
1295 2485 3687 5312 7150 8361
1359 2506 3729 5340 7484 8363
1371 2602 3760 5372 7490 8618
1534 2621 3821 5481 7557 8650

DEER SERIES
1st Prize Rs.10.000/- D 455391
2nd Prize Rs.7.000/- 86216
3rd Prize Rs.3.500/-
06305 31970 40200 46990 49793
57006 85611 87601 95356 98447
4th Prize Rs.200/-
0084 0244 0947 0994 1353 1433 1732
7219 7724 7759
5th Prize Rs.100/-
0017 1538 2122 3957 4107 4730 5315
6132 6827 7388
6th Prize Rs.50/-
0190 1262 3019 4480 6221 7417 8607
0319 1710 3072 4629 6256 7482 8965
0324 1819 3236 4936 6300 7494 8998
0465 1836 3390 5024 6405 7546 9019
0515 1884 3545 5204 6409 7568 9108
0595 1971 3656 5310 6515 7714 9144
0625 2062 3667 5376 6559 7735 9264
0880 2126 3768 5650 6642 7765 9300
0967 2135 3785 5694 6657 7928 9824
0977 2159 3929 5816 6718 8150 9888
1151 2211 4078 5904 6805 8196
1165 2314 4181 5949 7147 8323
1196 2577 4300 5996 7200 8435
1197 2706 4358 6006 7261 8507
1219 2912 4367 6049 7316 8535

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:113 DrawDate on:07/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 926824
2nd Prize Rs.7.000/- 19925
3rd Prize Rs.3.500/-
09198 13995 16987 25764 33153
45891 75737 90421 95483 99338
4th Prize Rs.200/-
3755 4008 5027 5170 6955 7067 8591
8670 8947 9279
5th Prize Rs.100/-
1514 1765 2826 2968 3046 6041 7990
8099 8527 8944
6th Prize Rs.50/-
0014 0841 3062 4135 5252 7246 8820
0120 1331 3078 4161 5339 7332 8822
0195 1510 3100 4218 5355 7354 8852
0267 1654 3149 4248 5569 7385 8962
0284 1709 3245 4307 5579 7591 8985
0308 1890 3373 4371 5746 7848 9410
0350 2040 3489 4441 5790 7893 9438
0360 2048 3634 4703 5890 8077 9800
0429 2127 3723 4772 6034 8229 9920
0510 2253 3752 4850 6204 8238 9944
0597 2662 3773 4964 6450 8585
0638 2674 3895 5019 6704 8629
0671 2931 3999 5022 6806 8640
0738 2960 4075 5213 6981 8760
0773 2984 4128 5214 7110 8786

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 641366
2nd Prize Rs.7.000/- 80435
3rd Prize Rs.3.500/-
01420 11851 15620 18382 24687
40432 41728 57748 81537 82923
4th Prize Rs.200/-
1005 1308 3128 4718 4844 5015 5855
7631 8074 9116
5th Prize Rs.100/-
0112 0619 0700 1081 2186 2748 3012
6223 6340 7767
6th Prize Rs.50/-
0032 1008 2972 4733 6260 7406 9085
0117 1049 3243 4809 6343 7526 9099
0229 1164 3517 4953 6478 7703 9205
0302 1446 3568 5186 6544 7753 9219
0449 1548 3573 5212 6567 7818 9334
0474 1658 3582 5303 6606 7875 9568
0497 1998 3690 5463 6658 7932 9569
0499 2010 3769 5535 6864 8179 9810
0558 2172 3951 5704 6944 8392 9895
0611 2283 3975 5974 7034 8783 9897
0716 2421 4063 6044 7238 8801
0739 2578 4134 6056 7266 8815
0872 2786 4242 6108 7303 8949
0959 2822 4351 6113 7339 9034
0996 2888 4418 6146 7387 9076

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:113 DrawDate on:07/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 296643
2nd Prize Rs.7.000/- 06437
3rd Prize Rs.3.500/-
25525 32276 44507 53636 67273
77060 87834 88411 95521 98178
4th Prize Rs.200/-
1549 1877 2747 3136 4250 4275 5681
6124 9469 9823
5th Prize Rs.100/-
0550 1976 4637 5346 5529 5688 6767
8078 9530 9842
6th Prize Rs.50/-
0049 2042 3460 4987 6513 7912 9124
0115 2046 3509 5171 6589 8132 9140
0258 2270 3565 5347 6685 8327 9275
0420 2273 3580 5404 6730 8519 9301
0448 2306 3628 5439 6748 8595 9318
0484 2462 3889 5476 6781 8608 9336
0485 2583 4034 5587 7019 8613 9691
0896 2586 4118 5623 7393 8621 9745
1157 2591 4143 5954 7397 8734 9802
1288 2746 4385 5986 7418 8752 9998
1321 3032 4410 6112 7448 8934
1447 3068 4442 6298 7558 9004
1519 3116 4609 6364 7587 9036
1544 3339 4788 6403 7599 9045
1583 3385 4824 6434 7901 9048

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 010494
2nd Prize Rs.7.000/- 36909
3rd Prize Rs.3.500/-
12306 25162 28663 34729 45488
54254 55519 65192 70552 78481
4th Prize Rs.200/-
0018 4215 4227 4423 6009 6352 6737
8272 9744 9747
5th Prize Rs.100/-
0317 1029 3816 5286 6810 6980 8626
8921 9451 9804
6th Prize Rs.50/-
0136 1619 3250 4645 5389 7240 8518
0228 1688 3274 4646 5471 7255 8617
0260 1848 3666 4688 5474 7408 8918
0459 1880 3736 4811 5482 7440 8930
0471 1951 3828 4851 5610 7488 9137
0525 2026 3932 4925 5889 7572 9177
0622 2061 3936 5038 5937 7620 9281
0726 2069 4059 5131 6031 7684 9516
0788 2246 4199 5132 6164 7747 9591
0863 2531 4245 5158 6291 8044 9786
0912 2771 4249 5220 6398 8054
0971 2836 4302 5230 6533 8306
1104 3026 4309 5301 7013 8328
1434 3187 4522 5302 7137 8412
1477 3224 4621 5333 7152 8512

దశాబ్దకాలంనుంచి దశమారని శ్రీశైలం

- ఏయేటికాయేడు తగ్గుతున్న ప్రవాహం - రెండేళ్లుగా మరీ దయనీయస్థితి

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: కృష్ణా బేసిన్ లోని శ్రీశైలం ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాలకు సాగు, తాగునీటితోపాటు విద్యుత్ ఉత్పత్తికరగాను చాలాప్రధానమైనది. అలాంటి శ్రీశైలం ప్రాజెక్టు పరిస్థితి గత దశాబ్దకాలంగా ఏ యేటి కాయేడు దయనీయంగా మారుతోంది. పదేళ్లక్రితం ఈ సమయానికి పూర్తిస్థాయి నీటి సామర్థ్యంకన్నా కొన్ని రెట్లు ఎక్కువ వరదనీరు చేరగా ఇది క్రమేపీ తగ్గుతూ గతేడాది ఈ సమయానికి జీరో ప్రవాహానికి చేరింది. ఈ ఏడాది కూడా ఇప్పటి వరకు దీనికి చుక్క ప్రవాహం లేదు. దీంతో దీనిపై ఆధారపడిన సాగు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఈ ఏడాది ఎగువన కర్ణాటకలో కృష్ణా బేసిన్లోసారి వరద పరిస్థితి కాస్తా బాగున్నా.. శ్రీశైలంకు మాత్రం నీటి చుక్క రాలేదు.. ఆగస్టులో ఎక్కువ వరద వస్తే తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాజెక్టుల్లోకి నీళ్లు వస్తాయి. శ్రీశైలంలోకి ప్రతి ఏటా జూన్, జులై, ఆగస్టు నెలల్లో వచ్చిన నీటి వివరాలను పరిశీలిస్తే ఈ ప్రాజెక్టు పరిస్థితి కాలం గడుస్తున్నా కొద్ది ఎంత దయనీయంగా మారుతుందో అర్థం చేసుకోవచ్చు. 2007-08 సంవత్సరం జూన్లో 81.15 టీఎంసీలు, జూలైలో 409.48టీఎంసీలు, ఆగస్టులో 503.69టీఎంసీల నీరు వచ్చి చేరింది. 2008-09 జూన్లో 1.33టీఎంసీలు, జులైలో 0.23 టీఎంసీలు, ఆగస్టులో 339.01టీఎంసీల నీరు వచ్చి చేరింది. 2009-10 సంవత్సరం జూన్లో 12.48టీఎంసీలు, జులైలో 81.20 టీఎంసీలు, ఆగస్టులో 100.80 టీఎంసీలు, 2010-11 సంవత్సరం జూన్లో 3.24 టిఎంసీలు, జులైలో 37.21 టిఎంసీలు, ఆగస్టులో 359.25టిఎంసీల నీరు వచ్చి చేరింది. 2011-12 సంవత్సరం జూన్ లో 5.90టిఎంసీలు, జులైలో 92.08టిఎంసీలు, ఆగస్టులో 183.67టిఎంసీలు, 2012-13 సంవత్సరం జూన్లో 0.10టిఎంసీలు, జులైలో 0.00 టిఎంసీలు, ఆగస్టులో 29.55టిఎంసీలు, 2013-14 సంవత్సరం జూన్లో 4.19టిఎంసీలు, జులైలో 219.04టిఎంసీలు, ఆగస్టులో 1.94టిఎంసీలు, 2014-15 సంవత్సరం జూన్లో 0.00 టిఎంసీలు, జులైలో 1.94టిఎంసీలు, ఆగస్టులో 307.60టిఎంసీలు,2015-16సంవత్సరం జూన్, జులై, ఆగస్టుల్లో అసలు నీళ్లేరాలేదు. 2016-17 సంవత్సరం జూన్లో 1.98టిఎంసీలు, జులైలో 19.90టిఎంసీలు, ఆగస్టులో 181.74టిఎంసీలు నీరుచేరగా ఈ ఏడాది జూన్లో కేవలం 1.48 టీ ఎంసీలు, జులైలో 1.61టిఎంసీలు రాగా ఆగస్టులో ఇప్పటి వరకు నీటిచుక్క రాలేదు. ఆగస్టులో కనీసం 300టిఎంసీలు నిరుపస్తేకాని ఖరీఫ్ పంటలపై ఆశలు పెట్టుకోవద్దు. గత పదేళ్లలో శ్రీశైలంలో నీటి లభ్యతను పరిశీలిస్తే ఆయిదేళ్లు మాత్రం ఆగస్టులో 300టిఎంసీలకు మించి నీరు వచ్చింది. రెండేళ్లు దాదాపు 200టిఎంసీలు, ఒక సంవత్సరం వందటిఎంసీలుగాను రెండేళ్లునామ మాత్రంగానే నీళ్లు వచ్చాయి. శ్రీశైలంకు తెలంగాణలోని మహబూబ్నగర్, నల్గొండ, ఏపిలోని రాయలసీమ జిల్లాలతోపాటు గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆయకట్టు ఉంది. 2015-16లో వరుసగా వర్షాకాలం మొదటి మూడునెలలు అసలే నీళ్లు రాలేదు. గతేడాదిమాత్రం ఆగస్టు నెలలో 187.74టిఎంసీల నీరు వచ్చింది. ఈ ఏడాది ఇంకా ఆగస్టు నెల మొదటి వారమే ముగిసింది.



ఇప్పటివరకు బేసిన్ ఎగు వ భాగంలో కురిసిన వర్షాలకు ఆల్మట్టి, నారా యణపూర్ ప్రాజెక్టులకు బాగానే నీళ్లు వచ్చాయి. ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 129.72 టిఎంసీలు కాగా ప్రస్తుతం 126.74 టి ఎంసీలకు చేరుకుంది. దిగువన ఉన్న నారాయణ పూర్ ప్రాజెక్టులోకి మరో టిఎంసీ నీరుచేరితే పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంటుంది. దీని పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 37.64టిఎంసీలు కాగా ప్రస్తుతం 36.35టిఎంసీలు ఉంది. ఆల్మట్టిలోకి తాజాగా 21వేల క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో ఉంది. ఈ నీటిని కర్ణాటక 6500క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తికి వదులుతున్నారు.

మిగిలిన నీటిని సాగుకోసం కాలువలద్వారా వదులుతున్నా రు. దిగువనున్న తెలుగురాష్ట్రాలకు వదలడంలేదు. బచావత్ ట్రిబ్యునల్-ఏ తీర్పు ప్రకారం వారికి కేటా యించిన కోటా నీటిని పూర్తిగా నింపుకున్న తర్వాతే దిగువకు వదలాలి. కాబట్టి నీటిని విడుదల చేయ మనే హక్కుమాత్రం తెలుగురాష్ట్రాలకులేదు. అంటే మిగిలిన ఈ నెలలో భారీ వర్షాలు, భారీ వరదలు వస్తే తప్ప శ్రీశైలం కింద ఆశలు చిగురించవు.

రైళ్లలో గంజాయిని తరలిస్తున్న ముఠాల అరెస్టు

220 కిలోల గంజాయి స్వాధీనం



సోమవారం సికింద్రాబాద్లో మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న ఇన్ఛార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్, -(ఇన్‌సెట్లో) నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి

సికింద్రాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: రైళ్లలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠాలను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ప్రధానంగా ఒడిషా రాష్ట్రంలోని పల్లెల్లో సాగుచేసే గంజాయిని లోకమాన్య తిలక్, కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ముంబాయికి తరలిస్తుంటారు. రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని రైల్వే పోలీసులు పట్టుకున్నారు. వీరిలో ఓ మహిళ కూడా ఉంది. నిందితుల నుంచి సుమారు 40 లక్షల రూపాయల విలువైన 220 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఇన్ఛార్జ్ ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన జితేంద్ర ప్రధాన్ (25), పప్పు సాహు (23), బాబులాల్ నెహక్(31), పంకజ్ జైన్ (46), జోగ్య బంటు తిమా(23)లు పరవర ప్రాంతాల్లోని మారుమూల గ్రామాల్లో గంజాయి సాగు చేసే వ్యక్తుల నుంచి తక్కువ ధరకు సేకరిస్తారు. రైళ్లలో ముంబాయి నగరానికి తరలిస్తారు. అక్కడ అధిక ధరకు గంజాయిని విక్రయిస్తుంటారు. ట్రాలీ లగేజీ బ్యాగుల్లో తరలిస్తుండగా రైల్వే పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా, గంజాయి రవాణ బయటపడింది. మొత్తం 32 ప్యాకెట్ల 150 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 23.25 లక్షల రూపాయల నుంచి 25 లక్షల వరకు ఉంటుందని అంచనావేశారు. అదే విధంగా ఒడిషా రాష్ట్రంలోని కుచేరి కేంద్రపార జిల్లాకు చెందిన జయంత్ కుమార్ సాహు(51), కొరాద జిల్లాకు చెందిన సావిత్రి సాహు (40)లు వీరిద్దరు పరవర గ్రామాల్లో సాగుచేస్తున్న గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. ఈ ముఠా సభ్యులు కూడా ఎక్కువ ధరకు ముంబాయిలో విక్రయిస్తుంటారు రెండు లగేజీ ట్రాలీల్లో తరలిస్తున్న 14 ప్యాకెట్ల నుంచి 70 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 11 నుంచి 13 లక్షల రూపాయల వరకు ఉంటుందని ఎస్పీ తెలిపారు.

జిఎస్టీ నిర్ణయాల్లో ఈటల, కెటిఆర్ భాగస్వాములే!

- సిఎం వ్యాఖ్యలు గర్హనీయం, సరికాదు - ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- రాష్ట్రంపై భారంపడితే తగ్గించేందుకు కేంద్రాన్ని ఒప్పిస్తాం: డా. కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్..పంచాయతీరాజ్, ఐటిశాఖ మంత్రి కేటిఆర్లు కూడా జీఎస్టీ నిర్ణయాల్లో భాగస్వాములేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్ గుర్తు చేశారు. జీఎస్టీపై తాజాగా ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇవి సరికావని.. కేసిఆర్ రాజకీయ దురుద్దేశంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ ఆయన విమర్శించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చేనేత సంఘాల సమావేశం అనంతరం మీడియాతో లక్ష్మణ్ మాట్లాడారు. అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతోనే జీఎస్టీ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. సిమెంట్, కంకర, స్టీల్ వంటి వస్తువులపై 10 శాతం పన్ను తగ్గించిందన్నారు. జీఎస్టీ వల్ల ప్రాజెక్టుల నిర్మాణంపై భారం పడిందని అనడం సరికాదన్నారు. రాష్ట్రాల వారీగా అదనపు భావించే అంశాలపై జీఎస్టీ కౌన్సిల్లో చర్చించేందుకు అవకాశం ఉన్నా..ముందే న్యాయ పోరాటం చేస్తామనడం విడ్డూరంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. కేసిఆర్ వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కేంద్రంపై పోరాటం చేస్తున్నామని ప్రజలకు చెప్పడానికి..బిజెపి మీద బురద చల్లాలని చూస్తున్నారనీ అందనంగా భారంపడితే లెక్కలు మందుపెట్టాలనీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అవసరమైతే సిఎం కేసిఆర్ అఖిలపక్ష సమావేశం ఏరా ్పటు చేసి జీఎస్టీ కౌన్సిల్‌ను ఒప్పించేందుకు ఢిల్లీకి వెళ్లాలని లక్ష ్మణ్ సూచించారు. నిజంగా రాష్ట్రంపై భారం పడితే లెక్కలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత తాము తీసుకుంటామని లక్ష్మణ్ స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతోనే జీఎస్టీ పై కేంద్రం తప్పేనంటూ ఆపాదించడం కేసిఆర్కు తగదని హితవు పలికారు తమ ప్రమేయంతోనే పన్ను భారం 28% నుంచి 12% తగ్గిందని స్వయంగా చెప్పిన సిఎం కేసిఆర్ ఇప్పుడిలా మాటమార ్చటమేమిటన్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చాకా వస్తువుల ధరల్లో మార్పులు వచ్చాయన్నారు. జీఎస్టీ దేశ భవిష్యత్తు అని, కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకుంటుందని అసెంబ్లీలో చెప్పిన సిఎం గొంతు ఇప్పుడు ఎందుకు మారిందో వెల్లడించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



సోమవారం హైదరాబాద్లో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

పంటలు ఎండుతుంటే ప్రభుత్వానికి పట్టదా?

అన్నపూర్ణను దుర్భిక్షాంధ్రప్రదేశ్‌గా మార్చిన చంద్రబాబు

రుణ మాఫీతో 40 లక్షల ఖాతాలు ఎన్‌పిఎలు

మాఫీతో దగాపడ్డ రైతన్నలు

వైస్సార్సీ వ్యవసాయ విభాగం ఎపి అధ్యక్షుడు నాగిరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 7. ప్రభాతవార్త: అన్నపూర్ణగా పిలిచే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత దుర్భిక్షాంధ్రప్రదేశ్‌గా మారిపోయిందని వైఎస్సార్సీ వ్యవసాయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ఎస్.నాగిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంటలు ఎండిపోతుంటే.. ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నదన్నారు. తెలంగాణాలో సాగు విస్తీర్ణం పెరిగితే ఏపిలో మాత్రం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. సోమవారం వైఎస్సార్సీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ అధికార సమయంలోనైనా వ్యవసాయ రంగానికి సంబంధించి ఐదు ఖరీఫ్ సీజన్‌లు, ఐదు రబీ సీజన్లు ఉంటాయన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వ పాలన సమయంలో మూడు ఖరీఫ్ సీజన్‌లు పూర్తిగా ఒక ఖరీఫ్ సీజన్ సగానికి పైగా పూర్తిఅయిందన్నారు. 26 మంది కేబినెట్ మంత్రుల ఉన్న రైతులనుబాగు చేయాలన్న ఆలోచన కలిగిన మంత్రి ఏ ఒక్కరు లేరని ఆయన మండిపడ్డారు. వీరంత వ్యవసాయాన్ని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నారన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ఏటూ చూసిన కరువు తాండం వచేస్తుందన్నారు. 2014-15 ఖరీఫ్ సీజన్‌లో 238 బండలాలు, 2015-16లో 359 మండలాలను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈస్థాయిలో కరువు మండలాలు ప్రకటించినా, వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధిరేటుగా 12శాతం ప్రకటించి ఆశ్చర్యం వ్యక్త ంచేశారు. 2016-17లో 301 కరువు భారిపడ్డారన్నారు. రాయలసీమలో 234 మండలాలో 2014-15లో 155, 2015-16లో 212, 2016-17లో 197 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. సరాసరిన 86శాతం మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వమే ప్రకటన చేసిందన్నారు. ఇప్పటి వరకు 152 మండలాలు కరువులో ఉన్నట్లు రికార్డుల్లో తేలిందన్నారు. ఇక రుణమాఫితో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన మహిళల బంగారిన్న ఇంటికి తెచ్చి ఇస్తామని చంద్రబాబు మోసం చేశారన్నారు. రుణమాఫి ఫలితంగా 40 లక్షల రైతుల ఖాతాలు ఎన్‌పిఎలో అయిపోయానన్నారు. సంస్థాగన రుణాలు దొరకడం లేదన్నారు. 50శాతం మందికి కూడా సంస్థాగత రుణాలు నేటికి అందలేదన్నారు. రూ.లక్షల వరకు రైతులకు రుణమాఫి చేస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం రూ.25వేల చొప్పున నాలుగు వాయిదాల్లో చెల్లించిందన్నారు. తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఇవ్వడం లేదన్నారు. రెయిన్‌గన్‌లతో కరువును జయించాం అని పదేపదే ప్రకటించిన ముఖ్యమంత్రి లక్షల హెక్టార్లలో పంటలు చనిపోతుంటే కరువును జయించిన రెయిన్ గన్‌లు అన్ని ప్రస్తుతం ఏమయ్యాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలువల్ల రైతులకు హుడా కమిటీ రిపోర్టు ప్రకారం ఎకరానికి రూ.10వేలు చెల్లించాలని 2011 అప్పుడు నిరాహార దీక్ష చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ కమిటీ ఊసు ఎత్తడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ తక్షణమే చెల్లించాలన్నారు రైతుల వలసలు అనేవి రైతు ఆత్మహత్య కంటే ప్రమాదకరమన్నారు. కుటుంబాలకు, కుటుంబాలు పక్క రాష్ట్రాలకు బెంగళూరు, చెన్నైకి వెళ్లడం అనేది మంచిదికాదన్నారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నందని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎపి భవన్‌లో జన్మభూమి-మా వూరు

హైదరాబాద్, అగస్టు 7, ప్రభాతవార్త: ఢిల్లీలో నివాసం ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారి సామాజిక, ఆర్థిక సమస్యలు, వారి స్వగ్రామాలోల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాశ్ 'జన్మభూమి-మా వూర్ను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ భవన్‌లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఢిల్లీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు విశేష స్పందన కనపరచారు. ఢిల్లీలో నివాసం ఉంటున్న కృష్ణా జిల్లా పెదనకు చెందిన బట్టు శ్యామలకుమారి నిరుద్యోగి అయిన తనకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. కడప జిల్లాలోని ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏపీకి చెందిన వివిధ జిల్లాలకు చెందినవారు పలు సమస్యలపై రెసిడెంట్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో నివాసం ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ఆర్థిక, సామాజిక తదితర వివిధ సమస్యలపై అర్జీలు, విజ్ఞాపనలు ఇచ్చారన్నారు. వాటి పరిష్కారం నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లో సంబంధిత శాఖాధిపతులద్వారా కృషిచేసే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తు న్నారని చెప్పారు. ప్రతీ సోమవారం ఏపీ భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ సమస్యలను గూర్చి నేరుగా కాని, ఫోన్ ద్వారా కాని తన దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 011-23382031/9871115754 నంబర్లలో సంప్రదించవచ్చని రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌ప్రకాశ్ తెలిపారు.



సోమవారం న్యూఢిల్లీలో జన్మభూమి-మా వూర్ను కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రవీణ్ ప్రకాశ్

ఆయనకు అందరి బాగోతం తెలుసు

మూడేళ్లలో తెలంగాణపై పట్టు

12న ఇన్‌ఛార్జిగా మొదటిసారి రానున్న రామచంద్ర కుంతియా

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీగా రామచంద్ర కుంతియా మూడు రోజుల పర్యటన నిమిత్తం 12న రాష్ట్రానికి వస్తున్నట్లు తెలుస్తోంది. గత మూడేళ్లుగా ఎఐసిసి కార్యదర్శి హోదాలో రాష్ట్ర పరిశీలకునిగా ఉన్న కుంతియాకు పార్టీ అధిష్టానం తెలంగాణ ఇంచార్జీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. తెలంగాణ ఆవిర్భావం నుంచి దిగ్విజయ్‌సింగ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా నియమితులుగా కాగా ఎఐసిసి కార్యదర్శి హోదాలో ఆయనకు సహాయ పరిశీలకునిగా ఆర్‌సి కుంతియా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ఒరిస్సాకు చెందిన కార్మికనేత ఆర్ సి కుంతియాకు కార్మిక వర్గాల మంచి పేరుంది. ఐఎన్‌టియుసిలో జాతీయ ఉపాధ్యక్షునిగా చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఎఐసిసి కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించి తెలంగాణకు పరిశీలకునిగా నియమించింది.గత మూడేళ్లలో కుంతియా తెలంగాణ రాజకీయాన్ని పూర్తి స్థాయిలో ఔపోసన పట్టారు. రాష్ట్రంలో ఏ నాయకుడుకి ఎంత పట్టుంది ఎవరి స్థాయి ఏంటనేది అవగాహన ఉంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కలివిడిగా ఉండే ఆయనకు నేతల పట్ల పూర్తి స్థాయి అవగాహన ఉండడంతో ఆయన వద్ద తమ పప్పులుకవని ఇప్పటికే కొందరు నేతలు ముఖం చాటేసే ప్రయత్నాల్లో ఉన్నారు. కుంతియాను సాధారణ పరిశీలకునిగానే గుర్తించి నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఆయన రాష్ట్ర ఇంచార్జీగా నియమితులు కావడంతో వారి నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్లయింది. ఇన్నాళ్లు ఆయన గాంధీభవన్‌కు వచ్చినా ఏ సమావేశానికి హాజరైనా కాంగ్రెస్ నేతలు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు.హైదరాబాద్ వచ్చి ఎక్కువ రోజులు గడిపే కుంతియా హోటల్ బిల్లులు కట్టడానికే టిపిసిసి యంత్రాంగం తంటాలు పడేది. అయితే ఆయన ఇంచార్జీగా నియామకంతో కొంత మంది నేతల్లో మాత్రం హర్షం వ్యక్తమవుతోంది. కుంతియాతో పలువురు నేతలకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో గత రెండేళ్లకుపైగా అనుబంధం ఉండగా, జానారెడ్డికి సైతం ఆయనతో సంబంధాలు ఉన్నాయి. గతంలో పిసిసి అధ్యక్షునిగా పని చేసిన పొన్నాల లక్ష్మయ్యకు కూడా కుంతియాతో మంచి సంబంధాలే ఉన్నాయి. అయితే ఈ విషయంలో ఎటొచ్చి కోమటిరెడ్డి బ్రదర్సే వెనకబడినట్లు తెలుస్తోంది. వీరికి మొదటి నుంచి దిగ్విజయ్‌సింగ్‌తో సంబంధాలు తప్ప, కుంతియాతో పెద్ద అనుబంధం లేదని తెలుస్తోంది. దీంతో తాజా నిర్ణయం కోమటిరెడ్డి వర్గానికి పెద్ద దెబ్బేనని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన నేత తీరా ఏకు మేకయి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ రావడంతో కొందరు నేతలకు కంటిమీద కునుకే కరువైంది. ఈ నేపథ్యంలో ఈనెల 12 నుంచి రాష్ట్రంలో మూడు రోజుల పాటు పర్యటించేందుకు కుంతియా మొదటి సారిగా ఇంచార్జీహోదాలో వస్తున్నట్లు సమాచారం. మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్షకు దిగిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కుంతియా త్వరలో తెలంగాణ పర్యటించనున్నట్లు వెల్లడించారు. దీంతో ఆయన రాకకోసం తెలంగాణ నేతలు ఎదురు చూస్తున్నారు.

మరింత ఆలస్యంగా డిఎస్సీ నోటిఫికేషన్

సమీపిస్తున్న సర్వోన్నత న్యాయస్థానం గడువు

అయినా జాప్యాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వం

విద్యార్హతలనే నిర్ణయించని పాఠశాల విద్యాశాఖ

స్థానిక, స్థానికేతర అంశంపైకూడా వివాదమే

ఆందోళనలో నిరుద్యోగులు, అభ్యర్థులు

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: తెలంగాణలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యం కానుంది. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం మాత్రం జాప్యాన్ని కొనసాగిస్తుంది. న్యాయస్థానం నిర్ధేశిం చిన గడువులో ఖాళీలను భర్తీ చేయని ప్రభుత్వం మరింత సమయాన్ని తీసుకుంది. ఈ సమయం సైతం మరో మూడు రోజుల్లో ముగియనుంది. కానీ ఇప్పటి వరకు డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ఎలాంటి కసరత్తు చేయలేదు. దీంతో మరోసారి కోర్టు ఆదేశాలను విస్మరించే పరిస్థితి దాపురించనుంది. ఇప్పటికే లక్షల సంఖ్యలో నిరుద్యోగులు డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు ఉపాధ్యాయ పోస్టులభర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందానే ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం దీనిపై నింపాదిగా వ్యవహరిస్తుంది. ఉపాధ్యాయ ప్రవేశ పరీక్ష (టెట్) ఫలితాలు వెలువడిన వెంటనే డీఎస్సీకి నిర్వహణకు తెలంగాణ ం ష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాల విద్యాశాఖ అధికారులు ఇటీవలనే ఫలితాలను కూడా విడుదల చేశారు. టెట్ ఫలితాలు వెలువడిన డీఎస్సీకి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి అలజడి కనిపించడం లేదు. కనీసం ఆ దిశగా చర్యలు కూడా తీసుకుంటున్న దాఖలాలు కూడా లేవు. దీంతో డీఎస్సీని ఇప్పటికిప్పుడు నిర్వహించే పరిస్థితి లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏళ్ల తరబడి ఉపాధ్యాయ ఖాళీలభర్తీకోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఆత్రుతగాఎదురుచూస్తుంటే ప్రభుత్వంమాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుంది. డీఎస్సీని ర్వహణ ఆలస్యమయితే నిరుద్యోగులు తీవ్రస్థాయిలో ఆందోళనలకు గురయ్యే అవకాశముందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

సమీపిస్తున్న సుప్రీం గడువు

ఉపాధ్యాయ ఖాళీల భర్తీ విషయంలో ప్రభుత్వం పలు రకాల సాకులతో కాలయాపన చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహించింది. అయినా విద్యాశాఖ ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవ దంలో తాత్సారాన్ని ప్రదర్శిస్తుంది. ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి ఇప్పటి వరకు విద్యార్హతలను ఖరారు చేయకపోవడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. రాష్ట్రంలో 8,792 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభు త్వం ప్రకటించింది. ఈ ఖాళీలను జూన్ 24వ తేదీలోపు భర్తీచేసి జూలై 24వ తేదీన నివేదికను అందించాలని మార్చి 23న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను నిర్వహించాల్సి ఉంటుందని జూలై 24వ తేదీన ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. టెట్ నిర్వహణను పూర్తి చేశామని.. త్వరలోనే ఫలితాలను విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఇందు కోసం సెప్టెంబర్ 11వ తేదీ వరకు సమయం కావాలని సర్కార్ కోర్టును అభ్యర్థించింది. ఈలోగా డి ఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించిన ప్రక్రి యను పూర్తి చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో టెట్ ఫలితాలు విడుదల కాగానే డీ ఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. టెట్‌ఫలితాలు విడుదలయ్యాయి. కపరిస్థితులుమాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. గడువులోగా టీచర్ పోస్టుల భర్తీ పూర్తి చేయలేని పరిస్థితులో ప్రభుత్వం ఉండడంతో దానిపై కసరత్తు చేసి మరింత సమయాన్ని తీసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సర్కార్ యోచిస్తోంది.

డిఎస్సీ నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలివి

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీని కూడా టీఎస్‌పీఎస్‌సీ చేపడుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ డిఎస్సీ విద్యార్హతలను నిర్ణయించి టీఎస్‌పీఎస్‌సీకి పంపించాలి. పాఠశాల విద్యాశాఖ మా త్రం ఆ పనిని పూర్తి చేయలేదు. పైగా ఇది తన పరిధిలోని విషయమని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇటీవల ప్రకటించారు. దీంతో డిఎస్సీ విద్యార్హతల నిర్ణయం సందిగ్ధంలో పడింది. డీఎస్సీ కోసం ప్రత్యేక విభాగముందని... దీన్ని పూర్తిగా ప్రభుత్వ వ్యవహారంలో నడుస్తుందనే అభిప్రాయాన్ని పాఠశాల విద్యాశాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు గడువు సమీపిస్తున్నా... ఇప్పటి వరకు విద్యార్హతలనే ఖరారు చేయని ప్రభుత్వం మరోవైపు కొ త్త జిల్లాల ప్రకారం ఖాళీల భర్తీ చేస్తామని ప్రభుత్వం చెప్పుంది. జిల్లాల వారీగా ఖాళీలను భర్తీ చేసేందుకు ఎలాంటి సన్నాహాలు చేయలేదు. ప్రధానంగా స్థానిక, స్థానికేతరులకు సంబంధించిన ఉత్తర్వులనే విడుదల చేయలేదు. దీంతో పాటు ఏ జిల్లాలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయనే దానిపై కూడా స్పష్టత లేదు. జిల్లాల వారీగా ఖాళీలతో పాటు ఇతర వివరాలను టీఎస్‌పీఎస్‌సీకి పంపించామని విద్యాశాఖ చెప్పున్నా... వీటిపై పలు రకాల సందేహాల ను వ్యక్తం చేస్తూ టీఎస్‌పీఎస్‌సీ ఈ ఫైలును తిరిగి విద్యాశాఖకు పంపించినట్లు సమాచారం. డీఎస్సీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటికిప్పుడే విడుదల చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. కోర్టుకెలాంటి సమాచారమందిస్తుంద నే దానిపై కొంత గందరగోళం నెలకొంది. డీఎస్సీపై జాప్యంపై మాత్రం అభ్యర్థులు ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తుండడం విశేషం.

వార్త

జీవితంలో మమతలు పెంచుకున్నవాడు అదే కాలంలో మృత్యుభయాన్ని పెచ్చించుకుంటాడు.

-లావోత్సే

మంత్రులు సు'సంపన్న'లే!

బిజెపి పాలితరాష్ట్రాలకంటే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని మంత్రులకే సిరిసంపదలు ఎక్కువ ఉన్నాయా?వీరంతా పుట్టుకతోనే సంపన్నులా లేక ఇతర మార్గాలలో ఆర్జించినవా? కష్టపడి చెమటోడ్చి సాధించిన వా? వారసత్వంగా వచ్చిన పారిశ్రామిక సామ్రాజ్యం నుంచి సంక్రమించిన ఆస్తులా? అన్నదే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా నలుగురినోటా నలుగుతున్న చర్చ. దేశంలోని 22 రాష్ట్రాల మంత్రులు ప్రకటించిన ఆస్తుల విలువలను పరిగణనలోకి తీసుకుంటే.. కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల్లోని కేబినెట్లే ఎక్కువ సంపన్నంగా ఉన్నట్లు అంచనా. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ గతంలోనే ఈ మంత్రులు ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులను సేకరించి ప్రకటించింది.ఇప్పుడు తాజాగా మరో కొత్తకోణం వెలుగులోనికి వచ్చింది. ఎన్‌డిఎ, కూటమిలోని పార్టీల ప్రభుత్వాలున్న 17 రాష్ట్రాల్లో మొత్తం 310 మంది మంత్రుల సిరిసంపదలు 3032 కోట్లుగా ఉన్నాయి. సగటున ఒక్కొక్కరి సంపద రూ.10కోట్లుగా ఉంది. అదే కాంగ్రెస్ పాలనలో ఉన్న ఐదు రాష్ట్రాల కేబినెట్ మంత్రులు 80 మందివరకూ ఉన్నారు. వీరందరి మొత్తం సంపద విలువ 1732కోట్లు. ఈ మొత్తం ఎన్‌డిఎ రాష్ట్ర కేబినెట్లలోని మొత్తంసంపదలో సగంకంటేఎక్కువగా ఉంది. అదికూడా ఆంధ్రప్రదేశ్‌ను మినహాయిస్తే.. ప్రతి కాంగ్రెస్ రాష్ట్ర కేబినెట్ సగటుసంపద విలువలు రూ.346 కోట్లుగా ఉన్నాయి. ఎన్‌డిఎ రాష్ట్రాల కేబినెట్ సగటు సంపద రూ.178కోట్లతో పోలిస్తే రెట్టింపుమొత్తం అని చెప్పుకోవాలి. అలాగే ప్రతి కాంగ్రెస్ మంత్రి ఈ ఐదు రాష్ట్రాల్లో సగటు సంపద రూ.22 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దేశంలోని హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మిజోరమ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు నడుస్తున్నాయి. 17 రాష్ట్రాల్లో బిజెపి, మిత్రపక్షాల పాలన సాగుతోంది. దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాల గణాంకాలు ఏమంత స్పష్టంగా కూడా లేవు. అరుణాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలను విశ్లేషణనుంచి తొలగించింది. ఎన్‌డిఏయేతర ప్రభుత్వాలు, కాంగ్రెస్సేతర ప్రభుత్వాలు తమిళనాడు, ఒడిషా, పశ్చిమబెంగాల్, కేరళ, తెలంగాణ, త్రిపుర,ఢిల్లీ వంటివి కూడా ఈ అధ్యయనం నుంచి పక్కనపెట్టింది. ఇక బీహార్ ఇటీవలే బిజెపితో చేతులు కలిపి ఎన్‌డిఎ కూటమిలోకి రావడంతో అధ్యయనంలోకి తీసుకున్నారు. కాంగ్రెస్ మంత్రుల మొత్తం సగటు సంపద కర్ణాటక పరంగా ఎక్కువ ఉన్నట్లు అంచనా.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇళ్లపై ఇటీవల జరిగిన దాడుల్లో బైటపడిన నగదు, విలువైన పత్రాలే ఇందుకు కీలకం. ఒకే ఒక్క మంత్రి కర్ణాటక కేబినెట్‌లో తన ఆదాయం కోటిరూపాయలకంటే తక్కువేనని ఎన్నికల సంఘం అఫిడవిట్‌లో పేర్కొన్నారు. మిగిలిన 31 మంది కాంగ్రెస్ మంత్రుల్లో ముగ్గురు తమ ఆస్తులు రూ.100 కోట్లకు పైబడి ఉంటాయన్నారు. మరో కాంగ్రెస్ మంత్రి ఇటీవల ఐటి దాడులకు గురైన డికె శివకుమార్‌మాత్రం తన సంపద రూ.250 కోట్లకు పైమాటేనని ప్రకటించారు కూడా. కర్ణాటక మంత్రుల సగటు సంపద విలువలు చూస్తే రూ.38 కోట్లుగా ఉన్నాయి. ఇక పంజాబ్ పరిస్థితి భిన్నంగా ఉంది. రాష్ట్ర కేబినెట్‌లో 12మంత్రులు పటిష్టమైనవారున్నారు. వీరి సంపద మొత్తం రూ.345 కోట్లు. రాణా గుర్జిత్‌సింగ్ అందరికంటే సంపన్నులు, బిజెపి నుంచి కాంగ్రెస్‌కు వచ్చిన నవ్‌జోత్‌సిద్దూ కూడా అమరీందర్‌సింగ్ కేబినెట్‌లో ఉన్నవారే. ఆయన సగటు ఆస్తి రూ.45కోట్లు.ప్రతి పంజాబ్‌మంత్రి సంపద సగటు విలువలు సుమారుగా రూ.28 కోట్లుగా ఉన్నాయి.


ఇక బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ మంత్రులు కూడా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కూడా వీటిలో ఉంది. చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో బిజెపికి చెందిన మంత్రులు ఇద్దరున్నారు. చంద్రబాబు పార్టీ ప్రభుత్వంలో ఆయన కుమారుడు ఆయనకు కలిపి మొత్తంగా రూ.500 కోట్ల సంపద ఉంది. నాయుడు కేబినెట్ విలువలు మొత్తం రూ. 1200కోట్లుగా అంచనా వేస్తే ప్రతి ఎన్‌డిఎ మంత్రికి రాష్ట్రంలో సగటున రూ.48 కోట్లు ఉన్నట్లు అంచనా. రాజస్థాన్ రాష్ట్రంలో 16 మంది మంత్రుల్లో మల్టీ మిలియనీర్లు ఉన్నట్లు వారేప్రకటించుకున్నారు. అందరికంటే ఎక్కువ సంపద ఉన్నట్లుగా మంత్రి రామ్‌ప్రతాప్ ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లో కూడా 29 మంది మంత్రుల ఆస్తులు కోటికి పైబడి ఉన్నాయి. మొత్తం ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో సంపద విలువలు రూ. 272 కోట్లు. అందరికంటే సంపన్నులు సంజయ్ పాఠక్ ఆయన ఆస్తులు రూ.142కోట్లుగా ఉన్నాయి. ఇక ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి మరింత వైవిధ్యంగా ఉంది. మిజోరమ్, మేఘాలయల్లో కాంగ్రెస్ పాలనలో ఉంది. ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల మంత్రులకంటే ఇక్కడి మంత్రులు కుబేరులే. నాగాలాండ్‌కు వీటి నుంచి మినహాయింపు ఉంది. మిజోరమ్, మేఘాలయల్లో సగటున మూడునుంచి ఐదుకోట్ల వరకూ సంపద ఉన్నట్లు అంచనా. ఇక అస్సామ్, మణిపూర్‌వంటి రాష్ట్రాల్లోని మంత్రులు తమ ఆస్తులు రూ.2కోట్లు, రూ.కోటికి పైబడి మాత్రమే ఉన్నట్లు ప్రకటించారు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మంత్రుల సగటు ఆస్తులు రూ. 55 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకూ ఉన్నాయి. ఇక ఎఐఎడిఎంకె మంత్రులు తమిళనాడులో సగటు ఆస్తులు రూ.4.5 కోట్లుగా ఉన్నట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. మరింత పారదర్శకంగాను, జవాబుదారీతనంగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధులు ఎక్కువగా వ్యక్తిగత సంపాదనకే తమ ప్రజా జీవితాన్ని కేటాయిస్తున్నారని ఈ తీరుతెన్నులు స్పష్టం చేస్తున్నాయి. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి లేనంతకాలం మాత్రమే పాలనలో పారదర్శకత ఉంటుందన్నది నిర్వివాదాంశం అని చెప్పగలం.

"వేలాది వ్యర్థమైన మాటల కన్నా విన్నంతనే శాంతిని కాంతిని ప్రసాదించే సార్థకమైన మాట ఒక్కటి చాలు."



■ గౌతమబుద్ధుడు

"ఆత్మ విశ్వాసం కలిగిన కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర."



■ స్వామి వివేకానంద

ప్రజావాక్కు



ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం

అన్ని సామాజికవర్గాలకు, పేదరికంలో మగ్గుతున్న వారికి ఆహారం నిరాటంకంగా లభించే విధంగా గత యుపిఏ ప్రభుత్వం 2013 సంవత్సరంలో ప్రవేశపెట్టిన ఆహార భద్రతా చట్టం ఆచరణలో దారుణంగా విఫలమైందన్న జాతీయ సామాజిక సర్వే2017 నివేదిక పాలకుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనంగా నిలిచింది. ఈ చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 35 కేజీల బియ్యం, గోధుమలు, జొన్నలు, రాగులు, పప్పులు,నూనె ఇతర వంటసరుకులు సబ్సిడీపై ఇవ్వాల్సి ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని బుట్టదాఖలు చేయగా, ఖచ్చితంగా అమలు చేయాలని సుప్రీం కోర్టు రెండుసార్లు ఆదేశాలు జారీ చేసినా ఫలితం లేదు. తెలుగురాష్ట్రాలు ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా సరుకులకు బదులుగా నగదును బదిలీ చేస్తామని ప్రకటించడం దారుణం.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

సర్కారు పాఠశాలలు బలోపేతం

విద్యావ్యవస్థ ను పటిష్టం చేస్తామని విద్యాశాఖ మంత్రివర్యులు కడియం శ్రీహరి ప్రకటించారు. దానికనుగుణంగా ముందుగా పాఠశాలల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలి. తాగునీరు, మరుగుదొడ్లు, వంట గదులు లాంటివి నిర్మించాలి. ఆంగ్ల మాధ్యమం బోధించడానికి ఉపాధ్యాయులను నియమించాలి. ప్రభుత్వం పాఠశాలల్లో కూడా ఎల్‌కెజి, యుకెజి వంటి తరగతులను నిర్వహించాలి. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేట్లు చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ పాఠశాలల్లో ఉండే అన్ని వసతులతోపాటు ఆడుకోవడానికి ఖాళీ స్థలాన్ని కూడా కేటాయించాలి. అలాగే అనేక ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలి. అప్పుడే తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తారు.

● జి.అశోక్, గోదూర్,జగిత్యాలజిల్లా

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి

పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మాయగాళ్లు విశృంఖలంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. డెబిట్‌కార్డులు, క్రెడిట్ కార్డుల డేటా చోరీ చేసి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయడం, ఎటియం డిన్ మార్పు, ఆన్‌లైన్ లాటరీలు, ఈ కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్, వెబ్‌సైట్ హేకింగ్ చేసి డేటా దొంగలించడం వంటి సైబర్ నేరాలకు రెండు తెలుగు రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాయి. 2015 సంవత్సరంలో కేవలం 260 నేరాలు నమోదు కాగా ఇప్పుడు ఆ సంఖ్య రెండువేలకు దాటింది. సైబర్ చట్టాలు ఎన్ని వచ్చినా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.ఆ న్‌లైన్ మోసాలను అరికట్టేందుకు నిపుణులను నియమించడం, పోలీస్ సిబ్బందికి ట్రైనింగ్ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించడం అత్యావశ్యకం.

● ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

అవినీతిని అరికట్టాలి

అవినీతిరహిత పాలన అందిస్తున్నామంటూ ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో భారతదేశంలో గత రెండు సంవత్సరాలలో అవినీతి 41 శాతం పెరిగిందన్న ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ తాజా నివేదిక క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రస్ఫుటం చేస్తోంది. అవినీతిలో ఆసియా, పసిఫిక్ దేశాలలో మనదేశం మొదటిస్థానం, ప్రపంచవ్యాప్తంగా 132 స్థానంలో నిలబడడం చూస్తుంటే దేశంలో అవినీతి అన్నిస్థాయిల్లో వ్యాపించి ఉందన్న విషయం అర్థమవుతోంది.శాంతిభద్రతలు, బిజినెస్ సంస్థలు, ప్రభుత్వాధికారులు, పన్ను అధికారులతోపాటు మతపెద్దలు సైతం అవినీతిలో ముందంజలో ఉన్నారన్న నివేదిక లంచం ఇస్తున్న వారి శాతం 65 నుండి 69 శాతానికి పెరగడం బాధాకరం. ఈ నివేదిక నేపథ్యంలో ప్రభుత్వాలు అవినీతిపై మాటలు ఆపి, చర్యలు తీసుకునేందుకు సన్నద్ధం కావాలి.

● సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఉపాధి హామీ పథకంలో లొసుగులు

తెలంగాణ రాష్ట్రంలో లెక్కలేనన్ని లొసుగులతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిత్యం అభాసుపాలవుతూనే ఉంది. చేయని పనులకు డబ్బులిస్తూ రాని కూలీల పేర్లను రాస్తూ, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు కుమ్మక్కై ఉపాధి హామీలో అవినీతిని దండిగానే పొంగిస్తున్నారు.ఈఅక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు నానాతంటాలు పడుతున్నారు. రెండు గంటలపాటు ఏవో పనులు చేసి ఒక్కరోజు ఉపాధిని జాబ్‌కార్డులో రాయించుకుంటున్నారు. కోట్ల రూపాయలతో ప్రారంభించిన పథకం నేతల పాలిట ఆహారంగా ఎలా మారిందో ప్రజలు నేరుగా చూస్తూనే ఉన్నారు. ఉపాధి హామీకి సంబంధించి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు కూసే కూతలను జనం ఇట్టే పట్టేస్తారన్న విషయాన్ని పెద్దలు గుర్తుంచుకుని వ్యవహరిస్తే మంచిది.

● కె.రామచంద్రరావు, నల్గొండ

నిధుల కేటాయింపులు తగ్గించాలి

మనదేశంలో దళితులు, గిరిజనులు సామాజికంగా ఆర్థికంగా పూర్తిగా వెనకబడే ఉన్నారు. కాబట్టి ఏ ప్రభుత్వమైనా అటువంటి వారి అభివృద్ధి కొరకు, వారి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంది. అందు నిమిత్తం అవసరమైన నిధుల్ని కేటాయించడం, పలురకాల ప్రోత్సాహకాలు అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఆ బాధ్యతల్ని నిర్వర్తించడంలో ప్రభుత్వాలు ఎటువంటి రాజకీయాలకు తావివ్వకుండా చిత్తశుద్ధితో సూటిగా ముందుకు సాగాల్సి ఉంది. అంతేకాని తమ రాజకీయ లబ్ధికోసం, తమ స్వార్థ ప్రయోజనాల కోసం, తమ పార్టీల మనుగడ కోసం, తమ అధికార స్థిరత్వం కోసం, సామాజికంగా బలపడ్డ ఇతర వర్గాలను మంచి చేసుకోవడం కోసం స్వార్థపూరితమైన ఆలోచనలతో ఆయా వర్గాలనుచేసుకొనే పరిషత్‌లకు, సొసైటీలకు, ఉదారంగా ధారాళంగా నిధులు కేటాయించడంలో అర్థం లేదనిపిస్తుంది.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అవసరాల ఆసరాగా అవకాశ రాజకీయం

పచ్చల రాజేష్

రాజకీయాలు ఎప్పుడు ఏ మలుపు తిరుగుతాయో ఎవరిని ఎప్పుడు గెలుపు గుర్రాలు ఎక్కిస్తాయో ఏ తీరాన్ని ఎప్పుడు తాకుతాయో ప్రేమకౌగిలి పేరుతో ఎవరిని నలిపేస్తాయో అంచనా వేయడం కష్టమే. ఇప్పుడు దేశంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రాజకీయ నాయకులకు ముందు చూపు అవసరం అన్నమాట ఇప్పుడు దేశ రాజకీయాలను శాసిస్తున్న మోడీ, షా ద్వయం బాగా ఆకళింపు చేసుకున్నారు.అందుకే 2019లో బిజెపి ఓటమి కోసం మహాకూటమి కట్టాలి అనుకున్న కాంగ్రెస్, మిత్రపక్షాలను చావుదెబ్బకొట్టారు. ఈ దెబ్బ నుండి కోలుకొని ముందుకు నడిచే సమయం కూడా ప్రతిపక్షాలకు బహుశా లేదనే చెప్పాలి. అసలు విషయమేమిటంటే బీహార్‌లో నడుస్తున్న నితీష్ లాలూ సంకీర్ణప్రభుత్వాన్ని చీల్చి బిజెపితో నితీష్ జట్టు కట్టేలా చేసారు మోడీ షా ద్వయం. దీని వెనుక తతంగం నితీష్‌కే తెలియాలి. అయితే ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే 2014లో మోడీ ప్రభంజనం, కాంగ్రెస్ దారుణపతనం చూసాక ఇక మోడీని ఎదుర్కోవడం ఎలా? అన్న రాజకీయ పక్షాల ప్రశ్నలకు బీహార్‌లోని నితీష్ లాలూ పెద్ద అండగా సోషలిస్టు కొండగా కనిపించారు. నిజానికి లాలూ నితీష్ సోషలిస్టు రాజకీయాల నుండినేతలుగా ఎదిగినవారు.వీరిపై రాంమనోహర్‌లోహియా, జయప్రకాశ్ నారాయణ వంటి వారి ప్రభావం ఎక్కువ. అంతేకాక 2014 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నితీష్ మోడీకి వ్యతిరేకంగా నిలిచారు. కానీ మోడీ ప్రభంజనంలో ఓడిపోయి పదవికి కూడా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే అదే నితీష్ ఇప్పుడు ఎన్డీయేకి దగ్గరయ్యారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఎవరూ ఉండరు అంటే ఇదేనేమో.బిజెపిని ఎదుర్కోవాలి అనుకున్న నేతల్లో అవినీతి ఆరోపణలు లేని క్లీన్ ఇమేజ్ ఉన్న నేత నితీష్ ఒక్కరే. ఇప్పుడు ఆయన కూడా 2019 కూటమికి వ్యతిరేకంగా వెళ్లిపోయారంటే ఇక ప్రత్యామ్నాయాలు వెతికినా కనబడని పరిస్థితి. ములాయం జీవిత చరమాంకంలో ఉన్నారు. అఖిలేష్ యాదవ్‌కి ఆయనకు పొసగడం లేదు. మాయావతి గడ్డుకాలం ఎదుర్కొంటున్నారు. పంజాబ్‌లో ఆప్ అధికారానికి వచ్చి ఉంటే ఖచ్చితంగా ఒక ప్రత్యామ్నాయంగా ఎదిగేవారు.కానీ సంప్రదాయంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేసరికి ఇంకో ప్రత్యామ్నాయాన్ని ఊహించలేని పరిస్థితి ఏర్పడింది. కేజ్రీ అసలుమాటలే రాని పిల్లాడిలా తయారయ్యారు. లాలూ మమత కేసుల్లో ఇబ్బంది పడుతున్నారు. మోడీని నిలువరించడానికి ప్రయత్నాలు చేస్తున్న మమతా లాలూ మిత్రులకు స్నేహహస్తం చాచుతున్నారు.

దళితులపై జరుగుతున్న దాడుల గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించనివ్వడం లేదని బిఎస్పీ చీఫ్ మాయావతి రాజీనామా చేసారు. ఆమెను తమ రాష్ట్రం నుండి రాజ్యసభకి పంపిస్తామన్నారు లాలూ. ఇటీవల రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన మీరాకుమార్‌నుతమ రాష్ట్రం నుండి రాజ్యసభకి పంపుతామని మమతా ఆఫర్ఇచ్చి మిత్రులకు స్నేహ హస్తం అందించారు. జాతీయస్థాయిలో మిత్రులు సహకారం లేకుండా మనలేం అన్నవిషయం వీరిరువురికి బాగా తెలుసు. ఇక వామపక్షాలు ఉనికి కోసం పాటుపడుతున్నారు. అయితే బిజెపి లాంటి సాంప్రదాయ వాదుల్ని ధిక్కరించే జాబితాలో వామపక్షాలు ఎప్పుడూ ముందుంటాయి. ఆ విషయంలో ఎవరూ వారి దరిదాపుల్లోకి కూడా రారు. ఇక్కడ ఎవరి పాట్లు వారు పడుతుంటే ఇంకోపక్క సోనియారాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్‌ను రాజ్యసభకు పంపాలన్న కాంగ్రెస్ ఆలోచనను అడ్డుకోవాలని ఎలాగైనా గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో చీలిక తేవాలని బిజెపి ప్రయత్నిస్తున్నది అని వార్తా కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల తెలంగాణ బిజెపి సమావేశాల్లో మాట్లాడిన ఆపార్టీ జాతీయనేత ఒకరు 'రాజకీయాలు క్రూరంగా ఉండాలి' అని వ్యాఖ్యానించినట్లు ప్రముఖ దినపత్రికల్లో ప్రచురితమయ్యాయి. బహుశా వీరి ఆలోచన చూసాక ఈ వ్యాఖ్యలు పెద్దగాఆశ్చర్యం అనిపించకపోవచ్చు.ఉత్తరభారత దేశాన్ని ఇప్పుడు బిజెపి పూర్తిగా ఆక్రమించినట్లు ఇట్టే అర్థమవుతుంది.

ఇప్పుడు తెలుగురాష్ట్రాల గురించి మాట్లాడితే చంద్రులిద్దరికి బిజెపి అగ్రనాయకత్వం రాజకీయ ప్రయోజనాల విషయంలో చెక్ పెట్టినట్టే కనిపిస్తుంది. తెలుగురాష్ట్రాల్లో బలపడాలని ఉవ్విళ్లూరుతున్న బిజెపి మార్గంకోసం ఇంకా ఆలోచిస్తున్నట్టే కనిపిస్తుంది. ఇటీవల తెలుగురాష్ట్రాలకు పెద్దదిక్కుగా సిఎంలు భావిస్తున్న వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవికి పోటీకి దింపి ఇక ఆయనను క్రియాశీలక రాజకీయాల నుండి దాదాపు తప్పించినంత పనిచేసింది. ఈయన లేని లోటు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కే ప్రత్యేకించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే అనేది విశ్లేషకుల అంచనా. తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో ఫిరాయింపులు ప్రోత్సహించిన పార్టీలకు నేడు సీట్ల పెంపు కుదరదన్న విషయం మింగుపడడంలేదు. కేంద్రం ఫిరాయింపులు జరుగుతున్నప్పుడు తెలివిగా మౌనం వహించి ఇక వీరికి సీట్లు సర్దుబాటు చేయకుంటే పార్టీలకు నష్టం అన్న భావన కలిగేదాకా ఉండి నేడు చావుకబురు చల్లగా చెప్పినట్టు సీట్ల పెంపు కుదరదని సంకేతాలు పంపింది. దీనిపైనే ఆశ పెట్టుకొని ఫిరాయించిన వారి రాజకీయ భవితవ్యంకు హామీ లేకుండా చేసి ఆయా పార్టీల్లో అంతర్గత అలజడి రేపింది. ఇప్పుడది నివురుగప్పిన నిప్పు.ఎప్పుడు ఏ పార్టీలో చిచ్చు పెడుతుందోచూడాలి. ఇటీవల ఇరురాష్ట్రాల సీఎంలు తనయులిద్దరూ కలిసి పనిచేద్దాం అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టులకు కొందరు కేంద్రం మీద యుద్ధానికి సిద్ధం అవుతున్నారు అని విశ్లేషణ చేసారు. అంతదాకా వెళ్తారా అంటే లేదనే చెప్పాలి. ఎందుకంటే మోడీకి ఎదురుతిరిగే నేతలెవ్వరూ నిలబడలేకపోతున్నారు. కారణం ఎదురుతిరిగిన ప్రతి నేతపై గతంలో ఉన్న ఆరోపణలపై కేసులే. గత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించింది కూడా ఈ విధానమే. ఇదంతా ఒక ఎత్తు అయితే తెలుగు రాష్ట్రాల్లో బిజెపి బలపడాలి అనుకున్నప్పుడు దానికి వారుచేస్తున్న కసరత్తు ఏమిటో కూడా బహిర్గతం కావడం లేదు. ఎదుటివారిని ఇబ్బంది పెట్టడం ద్వారానే మనం బలపడడం ఖాయం అనుకోవడం అమాయకత్వం. ముందుగా తెలంగాణను టార్గెట్ చేసుకున్న బిజెపి మూడేళ్లలో అక్కడ సాధించిన ఓటుబ్యాంకు ఏదీలేదు. కనీసం నియోజక వర్గాలన్నిటికి కూడా బాధ్యులు లేరు. అలాంటిది వారు అక్కడ ఎటువంటి పంథా ఎంచుకోబోతున్నారు అనేది ఎవరికీ అంతుబట్టని విషయం. ప్రాంతీయ రాజకీయాల్లో వ్యక్తి పూజ ఎక్కువ. అలాంటిది కేసీఆర్‌ను ఎదుర్కొని నిలబడే నేత ఎవ్వరూ బిజెపికి కనిపించడం లేదు. ఈ విషయంలో బిజెపి పూర్తిగా ఫెయిల్. దళిత ముఖ్యమంత్రి అంశం ఒక్కటే ఇప్పుడు అక్కడ కేసీఆర్ ను డిఫెన్స్‌లోకి నెట్టేసే అంశం. సాధారణంగా అధికారానికి అలవాటుపడ్డ ఇతర పార్టీల్లోని అగ్రవర్ణ నేతలు కూడా ఆ అంశాన్ని ఇప్పుడు తెరమీదకు వస్తే తమకు నష్టం అని ఆ విషయమే మరిచారు. కాంగ్రెస్ లేదా బిజెపి దళిత ముఖ్యమంత్రి ప్రకటన చేస్తే తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కడం ఖాయం. మొన్నామధ్య తెలంగాణ అసెంబ్లీలో ఎస్టీలకు ముస్లింల రిజర్వేషన్ పెంపు తీర్మానం చేసినప్పుడు బిసిలకు ఎందుకు పెంచలేదు అని వాదించి హిందుత్వ కార్డు ప్రయోగించి తమ వైపు తిప్పుకోవాలని చూసినా ఫలితం దక్కలేదు. ఇక దళితుల్లో అత్యధిక జనాభాగా ఉన్న మాదిగలను వర్గీకరణతో తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నా వర్గీకరణ బిల్లు ఇంకా పార్లమెంటులో ఆమోదం పొందకపోవడంతో ఆ ఆశలుకూడా ఫలించడం లేదు. మరి ఏ ప్రయత్నం చేయకుండా అధికార కలలు కనడం అమాయకత్వమే. లేక ఉత్తరాదిని ఆక్రమించారు కాబట్టి దక్షిణాదిలో ఇది కేడర్‌లో ఉత్సాహం నింపే పత్రికా ప్రకటనలు మాత్రమే అయితే అసలు ఈ చర్చేవృథా.అయితే తీవ్రమైన కాంక్షతో రగిలిపోయే రాజకీయ పార్టీలు ముఖ్యంగా బిజెపి ఈ అవకాశాన్ని అంత తేలికగా వదులుకుంటుంది అనుకోవడం కూడా పొరపాటే.

ఇక ఆంధ్రా విషయానికి వస్తే బిజెపి వైసీపీ దగ్గరవుతున్నట్టు కనిపిస్తుంది. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రాలోఉండే కులాల సంగ్రామాన్ని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలమయ్యా రు. గత ఎన్నికల్లో కాపులు మాదిగలు తెలుగుదేశానికి వెన్నుదన్ను గా నిలిచారు. కానీ నేడు వారు అడుగుతున్న రిజర్వేషన్ డిమాండ్, మాదిగలు అడుగుతున్న వర్గీకరణ డిమాండ్‌ను అణచివేయాలని చూస్తూ సామాజికవర్గాలతో డీల్ చేసేటప్పుడు చూపాల్సిన సున్నిత మనస్తత్వాన్ని మరిచిపోయారు.కాపుల రిజర్వేషన్ అంశంతో తెలుగుదేశానికి అండగా ఉన్న బిసిలు సందిగ్ధంలో పడ్డారు. ఇప్పుడు కాపులు మాదిగలు ఆంధ్రాలో రగిలిపోతున్నారు. చివరికి సభలు పెట్టుకునే అవకాశం కూడా లేకుండా చేస్తున్న తీరు ఈ రెండు సామాజిక వర్గాలలో ఆ పార్టీపట్ల తీవ్రవ్యతిరేకతకు దారి తీస్తుంది. సహజంగా అధికారపార్టీకి ఉండే ప్రభుత్వ వ్యతిరేకతకన్నా అసాధారణ సామాజిక వ్యతిరేకత ఆ ప్రభుత్వం ఎదుర్కొంటుంది. ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసినా ఓట్లు సామాజిక వర్గాల వారీగా మాత్రమే పడతాయనేది అందరికీ తెలిసిన విషయమే.ఇందులో బిజెపికి కూడా మినహాయింపు లేదు. బలపడాలి అనుకు్ను వారు ఆంధ్రాలో వారి ఓటు బ్యాంకు ఎవరో చెప్పమంటే ఒక్క సామాజికవర్గం పేరు కూడా చెప్పలేని పరిస్థితి. వీరు ఏ సామాజికవర్గాలను తమ ఓటు బ్యాంకుగా మలుచుకోబోతున్నారో కాలమే చెప్పాలి.అయితే ఇప్పుడు బిజెపి పగ్గాలు కాపు సామాజిక వర్గం చేతుల్లోకి వెళ్తాయి అన్న వార్తలు షికారు చేస్తున్నాయి.ఒకప్పుడు తెలంగాణలో బలమైన ఓటు బ్యాంకు ఉన్న తెలుగుదేశం ఇప్పుడుబలహీనమైంది.ఆ ఓటుబ్యాంకు మొత్తం ఇప్పుడు బిజెపి చేజిక్కించుకోవాలని చూస్తుంది. తెలంగాణ సంగతి ఇదయితే ప్రత్యేకించి ఆంధ్రాలో బలపడాలి అనే ఆలోచన కూడా ఇప్పుడున్న రెండు ప్రధాన పార్టీల్లో ఒకరుపూర్తిగా నిర్మూలం అవ్వాలి అనేది బిజెపి ఆలోచన. ఎవరో ఒకరిని బలహీనపరచడం కోసం ప్రణాళిక వేసుకుంటుంది. ప్రాంతీయ రాజకీయాల్లో ఉండే ప్రధాన సామాజికవర్గాల నాయకులవ్యక్తి పూజగమనించిన బిజెపి ఆంధ్రాలోని రెండు ప్రధాన సామాజిక వర్గాల్లోని ఒకరిని బలహీనపరిచే ప్రక్రియ రాజకీయ పునాదిగా ఎంచుకొంది. ఈ మిషన్‌ని సక్సెస్ చేసుకోవడానికి తెలుగురాష్ట్రాలకు బిజెపికొత్త ఇంచార్జ్‌ను ప్రకటించింది. బిజెపి జాతీయనేత రాంమాధవ్‌ను ఇక్కడ వ్యవహారాలు చక్కబెట్టడం కోసం ఎంచుకోబోతున్నట్లు తెలుస్తుంది. సోషల్ మీడియాలో తెలుగు దేశం అభిమానులు ఆయన బిజెపి,టిడిపి పొత్తును వ్యతిరేకిస్తున్నట్టు టిడిపి బిజెపి పొత్తుతో లాభాలు,బిజెపి వైసీపీ పొత్తుతో నష్టాలుతెలియచేస్తూ రాంమాధవ్ వైఖరి తప్పుపడుతూ పోస్టులు చేస్తున్నట్టు ఒక ఆంగ్లపత్రికలో ప్రచురితమైంది. ఈవ్యాఖ్యలు చూసినవారికి ముప్పు ముందే పసిగట్టి నష్ట నివారణచర్యలకు దిగినట్టు కనిపిస్తుంది. ఇలా ఆరోపణలు ఎత్తులు పై ఎత్తులతో నడుస్తున్నవి జాతీయ రాష్ట్ర రాజకీయాలు. మొత్తానికి జరగబోయేదేమిటో కొన్ని సంకేతాలు అందుతున్నాయి కానీ నిర్ధారించాల్సింది నాయకత్వాలే. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఎవరూ ఉండరు అన్నట్టే రాజకీయాల్లో ఏదీశాశ్వతం కాదు.రాజకీయ అవసరం తప్ప అని రాసుకోవాలి రానున్నకాలంలో. ఏదేమైనా ఇంత జరుగుతుంది అని తెలియక తొందరపడి కూసి పార్టీలు ఫిరాయించిన కోయిలలు ఇప్పుడు ఏరాగం తీస్తున్నాయో ఆ దేవుడికే తెలియాలి.బిజెపి కూడా ఈ రాజకీయ నిర్ణయాలే కాకుండా ఇంకాజరగాల్సిన సామాజిక మార్పు లను చేపట్టకుండా ఎంతోకాలం మనలేరని గమనించాలి. ❐

జలకాలుష్య నివారణలో సమష్టి బాధ్యత


కె.అమర్

ప్రపంచవ్యాప్తంగా క్షీణించి పోతున్న భూగర్భ సహజ సంపదకు నాలుగోవంతుకు పైగా నష్టం భారత దేశం లోనే సంభవిస్తోంది. భూగర్భజలాల్ని విచ్చల విడిగా తోడేస్తుండటం వల్ల లభ్యతే కాదు, వాటి నాణ్యతా అడుగంటుతోంది. 122 దేశాల్లో తాగునీటి నాణ్యతను పరిశీలించిన ఐక్యరాజ్య సమితి బృందాలు భారత్‌ది నూట ఇరవయ్యో స్థానమని నిర్ధారించాయి. దేశంలోని 600 జిల్లాల్లోని భూగర్భజలాల్లో మూడోవంతు తాగడానికి ఏమాత్రం పనికిరానివే. తమిళనాడు లోని మెట్టుపాళ్యంలోని భవానీ నది నుంచి లక్షన్నర మందికి తాగడానికి పనికిరాని నీటిని ఎందుకు సరఫరా చేశారని తమిళనాడు ప్రభుత్వాన్ని జాతీయ మానవ హక్కుల సంఘం ఇటీవలే ప్రశ్నించడం గమనార్హం. ఢిల్లీ విశ్వవిద్యాలయ నివేదిక ప్రకారం దేశ రాజధాని లోని భూగర్భజలాలను వినియోగించడం వల్ల మూత్రపిండాలు, జీర్ణకోశం, నాడీ వ్యవస్థ దెబ్బతినే ముప్పుంది. జలమట్టాలు తరిగిపోయి లోతుకు వెళ్లేకొద్దీ ఫ్లోరైడ్, స్ట్రాన్షియం లాంటివి బయటపడి కాలుష్యభూతం జడలు విరబోసుకుంటోంది. అలా లక్షా ఇరవై వేలకు పైగా జనావాసాల్లో భూగర్భజలాలు విషతుల్యమైనట్లు అధ్యయనాలు చాటుతున్నా యి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు బిహార్, యూపీ, తమిళ నాడు, పశ్చిమబెంగాల్ తదితరాల్లోనూ ఫ్లోరైడ్ మహమ్మారి పట్టి పీడిస్తోంది. మరోవైపు ఎరువులు, చమురు పదార్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు మిళితమైన జలాలు చేపలు, పశువుల్ని పొట్టన పెట్టుకుం టున్న ఉదంతాలు ఇటీవల బయటపడుతున్నాయి..

దశాబ్దాల క్రితమే కాలుష్య నియంత్రణ వ్యవస్థ ఏర్పాటైనప్పటికీ దేశంలో నష్టనివారణ, జలాలపునశ్శుద్ధి తగినంతగా విస్తరించలేదని కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ నివేదిక గతంలోనే ఆక్షేపించింది. నదులు, సరస్సులు కాలుష్యం బారిన పడకుండా నివారించాల్సిన యంత్రాంగం పనితీరు లోపభూయిష్టంగా ఉందనీ అది వేలెత్తి చూపింది. నదుల్ని, చెరువుల్ని కాలుష్య కాసారాలుగా దిగ జార్చే జాతిద్రోహ చర్యల్లో రాష్ట్రాల వారీగా కాలుష్య నియంత్రణ మండళ్ల (పీసీబీ) నిర్వాకం ఆశ్చర్యం కలిగిస్తోంది. భూగర్భజలాల్లో పురుగు మందుల అవశేషాలు పేరుకుపోయిన కారణంగా చాలా చోట్ల గంగా జలాలు తాగడానికే కాదు స్నానానికీ పనికిరావని ప్రపంచ జలసంఘం గతంలో వెల్లడించింది. కర్మాగా రాలు వదిలే వ్యర్థజలాలను నేరుగా నదుల్లోకి పంపించడంలో సాగుతున్న అక్రమాలు వాటిని నిరోధించడంలో విఫలమవుతున్న పీసీబీల అవినీతి పోకడలను తక్షణం ప్రక్షాళించాల్సిన అవసరం ఉంది. జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు, గ్రామ పంచాయి తీలే తాగునీటి సరఫరాల బాధ్యత చేపట్టాలని గతంలో జారీ అయిన ఉత్తర్వుల సదాశయ స్ఫూర్తి మున్నాళ్లకే ఇగిరిపోయింది. ❐

బుద్ధిని రుజుమార్గంలో నడిపించేదే యోగం

శ్రీశ్రీ రవిశంకర్



మానవ సంబంధాలను గూర్చి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మానవ సంబంధాలు దేనివలన ఏర్పడతాయి?దేనివలన దెబ్బతింటాయి? ఏదైనా విషయంలో అభిప్రాయ భేదాలు మొదలైనప్పుడు సంబంధాలు దెబ్బతింటాయి. ఒక్కసారి మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. మీ మీ అభిప్రాయాలతో మీరు ఎల్లప్పుడూ ఏకీభవిస్తూనే ఉన్నారా? నిన్న మీ మదిలో ఏదో ఒక ఆలోచన ఉండింది. ఈవేళ మరో ఆలోచనేదో ఉంది.ఓ ఐదేళ్ల క్రితం మీలో ఏవో ఆలోచనలు, దృక్పథాలు ఉండేవి. అవి ఈనాటి మీ ఆలోచనలతో, దృక్పథంతో ఏకీభవించాల్సిన అవసరంలేదు. కాబట్టి మీతో మీ ఆలోచనలతో మీరే ఏకీభవించలేనప్పుడు వేరే ఎవరికో ఆ పరిస్థితి ఎందుకు రాదు?మీ ఆలోచనలతో ఏకీభవించని ఆ వేరే వ్యక్తి ఎవరోకాదు. ఆవ్యక్తి మీ పూర్వపు లేదా కొత్త అస్తిత్వానికి కాపీ అయి ఉంటారు. కాబట్టి మీ ఆలోచనా విధానాలను, మీ అనుభూతులను ఒకసారి పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. జాగ్రత్తగా గమనిస్తే వాటిలో ఒక క్రమం కనిపిస్తుంది. వ్యక్తిగత స్పృహలోనూ ఒక క్రమం ఉన్నది. మనలోని ఈ అనేక క్రమాలకు మధ్య సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. అదే ఆధ్యాత్మికత. ఆధ్యాత్మికత అనేది ఒక అభూతకల్పన కాదు. అది నీ ఉనికిని నీవు గమనించటమే. మన శరీరం గురించి మనకు పూర్తిగా తెలుసునా?

మన బుద్ధి,మన శరీరం రెండూ వేర్వే రూ సూత్రాలపై ఆధారపడి పనిచేస్తాయి. బుద్ధివిషయంలో విశ్రాంతి గా, శ్రమలేకుండా ఉండటమే ముఖ్యం. మనమేదైనా గుర్తుపెట్టుకోవాలని బోల్డంత శ్రమపడితే అది గుర్తుండదు. కాస్త విశ్రాంతి తీసుకోగానే ఆ జ్ఞాపకం దానంటతదే బయటకొస్తుంది. సృజనాత్మకత, తెలివితేటలు, జ్ఞాపకశక్తి ఇవన్నీ మనం శ్రమపడకుండానే జరిగిపోతుంటాయి. అదే నీవుకండలు పెంచాలంటే మాత్రం శ్రమపడాలి. వినటం అనేది ఎలా జరుగుతుంది? అనేక ధ్వనులు వచ్చి నీ చెవుల లోని కర్ణభేరిని తాకుతుంటాయి. కాని నీ మనసెక్కడో ఉంటే నీవు వినటం జరుగుతుందా? నీలో ఉన్న బుద్ధి అనే శక్తి వలన నీవు వినటం జరుగుతోంది. నీవు వింటున్నంతసేపూ వినబడుతున్న విషయంతో నీవు అంగీకరించడం, అంగీకరించకపోవడం జరుగుతూ ఉంటుంది. వినబడుతున్న విష యానికి నీవు ఒప్పుకుంటున్నావా లేదా అనేది గమనించు.నీవు దేని తోనైతే ఇలా అవును. కాదు అని అంటున్నావో అదేనీ చేతన. మన స్సు, బుద్ధి,చిత్తము, అహంకారం అనే నాలుగు విధాలుగానూ ప్రవర్తించేది ఈ చైతన్యమే. ప్రాచీనులు వీటిని అంతఃకరణ చతుష్టయమని పేర్కొన్నారు. ఇదే విధంగా జ్ఞాపకశక్తిని పరిశీలిస్తే అది ఎప్పుడూ వ్యతిరేక భావాలనే అంటిపెట్టుకుని ఉంటుందని గమనిస్తావు. పది పొగడ్తలైనా మరచిపోతుంది గాని ఒక్క అవమానాన్ని పట్టుకు వేలాడుతుంది మనజ్ఞాపకం. ఈ పరిస్థితిని మార్చాలి. బుద్ధి ఇలా వ్యతిరేక భావాలను పట్టుకు వేలాడటం నుండి తప్పించిసరైన భావాలవైపు మళ్లింపచేసే విధానానికి యోగం అని పేరు. యోగం నిన్ను మరలా పసిపిల్లవానిగా మార్చివేస్తుంది. అది నీ సహజమైన స్థితిని మరలా సృజించటమే కాక, నీ మనస్సును, బుద్ధిని మరింత యవ్వనంతో ఉత్సాహంతో నింపుతుంది. నీ దృక్పథాన్ని, నీవు గమనించే విధానాన్ని, నీ ప్రవర్తనను మెరుగుపరుస్తుంది. భావావేశాలు స్థిరంగా ఉండకపోవడం అనేది నేటి ప్రపంచంలోని అతిపెద్ద ఇబ్బందులలో ఒకటి. మనం సహజమైన, అరమరికలు లేని సుహృద్భావ వాతావరణాన్ని మన చుట్టూ సృష్టించగలిగితే మన చుట్టూ ఉన్న ఘర్షణల్ని అది నివారిస్తుంది. అప్పుడు మన పరిసరాలపై మనకు అదుపు ఉంటుంది. మన చుట్టూ జరిగే కార్య కలాపాలలో మనం నిస్సహాయులమై ఉండటం జరుగదు. జీవితం చాలా విచిత్రమైనది. క్లిష్టమైనది. ఈవిధంగా వెళ్లాలి అని సిద్ధాంతా లు దానికి లేదు. నీవు చాలా నిజాయితీ పరుడవని, ముక్కుసూటిగా పోతావని భావించావనుకో, నీకు తెలియకుండానే లోలోపల కాస్త కఠినంగా తయారవుతావు. అది నీకు తెలియకుండానే జరిగిపోతుం ది. ఇతరులలోని లోపాలను ఎత్తి చూపుతావు. అది ఇతరులకు కోపకారణమ వుతుంది. నీలోని లోపాలను నీవు గుర్తించగలిగితే నీవు ఇతరుల లోని లోపాలను అర్థంచేసుకొని సర్దుకోగలుగుతావు. అందుకే 'నీవు చేసిన మేలును మరిచిపో' అని చెప్పడం జరిగింది. నీకు హాని చేసేవి నీలోని అవలక్షణాలు మాత్రమేకాదు. నీలోని మంచి గుణాలు కూడా నిన్నుకఠినంగా, కోపపూరితంగా చేస్తాయి. అందుకే నీ దుర్గుణాలనూ, సుగుణాలనూ రెంటినీ త్యాగం చేయాలి. హాయిగా ఉండు. గుణాలను వెళ్లిపోనియ్యి.సమగ్రత అనేది మూడురకాలుగా ఉంటుంది. చేసే పనిలో సమగ్రత, పలికే పలుకులో సమగ్రత, మదిలోని భావనలో సమగ్రత, పనిలోనూ మాట్లాడే మాటలలోనూ సమగ్రంగా ఉండే చాలా మందికి తమలోపలి భావనలో సమగ్రత లోపిస్తుంది. కొందరి భావనలూ, వాక్కు, సమగ్రంగా ఉంటాయి కాని వారి చేతనలో సమగ్రత లోపిస్తుంది. మనం వేటి ని బుర్రలో ఉంచుకోం.మనం సరిగ్గానే మాట్లాడుతాం. పని మాత్రం సమయానికి చేయం. విదేశీయులకు మనలో కనిపించే పెద్ద సమస్య ఇదే. భారతీయులు మంచివారేగానీ సరిగ్గా పనిచేయరని వారంటారు. మరి విదేశీయులు పని విషయంలో కచ్చితంగా ఉంటారు. అయితే వాళ్ల బుర్రలలో అనేక విషయాలు ఉంటాయి.కోపం, అలసట వారి మెదడులో నిండి ఉంటాయి.మనస్సు, వాక్కు, కాయము ఈ మూడింటిలోనూ సమగ్రంగా ఉండగలగడాన్ని త్రికరణశుద్ధి అంటారు. నీ అంతఃకరణలో ఆశావహ దృక్పథం ఉన్నప్పుడు నీలో సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. నీవు కష్టించి పనిచేసి, నీవు చేపట్టిన ఏ పనిలోనైనా విజయం సాధిస్తావు. ఆశావాదం గురించి పాశ్చాత్య దేశాలలో కొన్ని పుస్తకాలు వచ్చాయి. ఉదాహరణకు 'హవ్ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్‌ఫ్లూయన్స్ పీపుల్' (స్నేహితుల్ని పొందటం, ఇతరులను ప్రభావితం చేయడం ఎలా? ఈ పుస్తకాన్ని రచించిన మనిషి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాశ్చాత్యులు సరిగ్గా, సవ్యంగా ఉండటం గురించి మాట్లాడుతుంటారు. ఉదాహరణకు నీవు ఉద యం లేవగానే మంచంపైనే కూర్చొని 'నేను ఈనాటి నుండి సరిగ్గా ఉంటాను, నన్ను నేను అభిమానిస్తాను' అని ఈ విధంగా నీకు నీవే చెప్పుకుంటావన్నమాట. ఇది ఎంతమాత్రమూ ఆరోగ్యకరం కాదు. నీ నిరాశాపూరిత ఆలోచనలను దాటిపోవడానికి ధ్యానం ఒక్కటే మార్గం. అప్పుడు ఆశాపూరితమైన ఆలోచనలు వాటంతట అవే సహజంగా వస్తాయి. ఉదాహరణకు నీవు రెండు రోజులు నిద్రపో లేదనుకో, చిన్న విషయాలకు కూడా చిరాకు పడటం మొదలవు తుంది. కొందరు వ్యక్తులు తమ ఎరుకలో జరిగిన ప్రతీ తప్పిదానికి తమను తామే నిందించుకుంటూ ఉంటారు. ఈ ప్రతీదీ, ఎల్లప్పు దూ లాంటి మాటలను వదిలేయాలి. జీవితంలో వచ్చింది వచ్చి నట్టు స్వీకరించు. ఒక్కోసారి నీవు భిన్నుడవు కావచ్చు. నీకు కోపం గా ఉండవచ్చు. అలాగే కానియ్యి. కలతగా, కోపంగా ఉండటం కూడా సరైనదే. ప్రపంచం కదలిపోతూనే ఉంటుంది. ఆ ప్రవాహం తో నీవు అలా సాగిపో. ❐

(రచయిత: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు)

రాజ్యాంగ పరిధికి లోబడి తెలుగు రాష్ట్రాలకు సాయం

- విభజనతో నష్టపోయిన ఆంధ్రాకు సాయమందించా
- తల్లిలాంటి పార్టీని వీడడం బాధ కలిగించింది
- నెల్లూరు జిల్లాతో ఎనలేని అనుబంధం: వెంకయ్యనాయుడు



నెల్లూరులో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త: భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తాను రాజ్యాంగపరిధికి లోబడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి సాయమందిస్తానని ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన నెల్లూరు జిల్లా వాసి వెంకయ్యనాయుడుకు సోమవారం నెల్లూరులో ఆత్మీయ సన్మానకార్యక్రమంఏర్పాటుచేశారు. వీఆర్‌సీ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తాను రాజ్యాంగ పరిధికి లోబడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి చేయూతనిచ్చి సాయం చేస్తానన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 69 సంవత్సరాలు పూర్తయినా నేటికీ ఆశించినస్థాయిలో దేశం అభివృద్ధి సాధించలేదని పేర్కొన్నారు. ఆయన రక పాలకులు జక్కిడి తెలివితేటలను, ఖనిజసంపదను సక్రమంగా వాడుకోకపోవడమే ఇందుకు కారణమన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ప్రపంచంలో ఎక్కువగా ఉన్న భారతదేశ తలసరి ఆదాయం తర్వాత చైనా కన్నా తక్కువకు చేరుకుందని. స్వాతంత్ర్యానికి పూర్వమే తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాలు ఉన్న భారత దేశం స్వాతంత్ర్యానంతరం ఆశించినంత అభివృద్ధి సాధించలేదన్నారు. దేశంలో ఇప్పటికీ 25 శాతం పేదరికం, 25 శాతం నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు ఉండడం, మహిళలపై అత్యాచారాలు జరుగుతుండడం సిగ్గుచేటన్నారు. నరేంద్రమోడీ ప్రధాని పదవి చేపట్టిన తర్వాత పరిస్థితి మారుతోందని పేర్కొన్న వెంకయ్య నాయుడు మోడీ ఇంటింటికి బిజెపి తీసుకెళ్లిపోతు దడంతోపాటు భారతదేశాన్ని ప్రగతిపథంవైపు తీసుకెళ్తున్నాడన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన ఆయన ప్రతిపక్షాలు ఇందులో ప్రధానపాత్ర పోషించాల్సివుందన్నారు. విభిన్న రాజకీయపార్టీలు ఒకదానికొకటి ప్రత్యర్థులేకాని శత్రువులు కావన్నారు. ఎన్నికలప్పుడే పార్టీలని, ఎన్నికల తర్వాత పార్టీలకతీతంగా దేశాభివృద్ధే ఏకైక అజెండాగా భావించాలన్నారు. కేంద్రం రాష్ట్రాలు కలిసి పనిచేయాలని, రాష్ట్రాలు జిల్లాలు మునిసిపాలిటీలు కలిసి పనిచేయాలని వెంకయ్యనాయుడు సూచించారు. పార్లమెంట్, శాసనసభ తదితరాలన్నీ సక్రమంగా పనిచేయాలని, ఆయా చట్టసభలలో నిర్మాణాత్మకమైన, ఆరోగ్యకరమైన చర్చలు జరగాలన్నారు. అంతేకాని మైకులు విరగొట్టడం, కాగితాలు చించేయడం, సభను జరక్కుండా అడ్డుకోవడం సాంప్రదాయం కాదన్నారు. ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గా తనవంతు బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్న వెంకయ్య నాయుడు నెల్లూరుబిడ్డగా రాజ్యసభ ప్రతిష్ఠ ఇనుమడింపజేస్తానన్నారు. రాష్ట్రపతితో కలిసి పనిచేస్తానని, ఆయనకు దేశాభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు అందజేస్తానన్నారు.

ఎపికి అన్ని విధాలుగా సాయం

విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సాయమందించానని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి పదవికోసం కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసే ముందు కూడా రాష్ట్రానికి పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా అర్బన్‌హౌసింగ్‌కు సంబంధించి 2.25 లక్షల పక్కాగృహాలు మంజూరు చేశానని పేర్కొన్న ఆయన అంతకుముందు 2 లక్షల గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంత తక్కువ సమయంలో దేశంలోని ఏ రాష్ట్రానికి 4.25 లక్షల పక్కాగృహాలు మంజూరు చేసిన దాఖలాలు ఎప్పుడూ లేవన్నారు.

పార్టీని వీడడం బాధ కల్గించింది

కన్నతల్లి వంటి భారతీయ జనతాపార్టీని వీడడం ఎంతో బాధ కలిగించిందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కన్నీటి పర్యంతమైన ఆయన బిజెపి సుదీర్ఘకాలం తనను అక్కున చేర్చుకుందని క్రిందిస్థాయి పదవి నుండి పార్టీ జాతీయ అధ్యక్షపదవి వరకు అన్నింటినీ తనకు కట్టబెట్టిందన్నారు. చిన్న వయస్సులోనే బ్రెపొడిచి తనతల్లి మరణించిందనిపేర్కొన్న వెంకయ్య నాయుడు తర్వాత భారతీయ జనతాపార్టీనే తనను తల్లిగా ఆదరించిందన్నారు. వాజ్‌పేయి, అద్వానీలు తనను ఎందో ఆదరించారని తనకు గురుతరమైన బాధ్యతలు అప ్రజెప్పారన్నారు. ఏ రాష్ట్రంలో సంక్షోభం వచ్చినా పరిష్కరించి రమ్మని తనను పంపేవారని పేర్కొన్న వెంకయ్యనాయుడు కన్నతల్లివంటి పార్టీని వీడాల్సి వచ్చినప్పుడు మరోమారు తల్లికి దూరమైనట్లు భావించానన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తనకు వ్యక్తిత్వాన్నిస్తే భారతీయ జనతాపార్టీ తనకు నాయకత్వ లక్షణాలు నేర్పిందని పేర్కొన్న వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత పార్టీని వీడాల్సి వచ్చినప్పుడు తీవ్ర ఉద్వేగానికి లోనయ్యానన్నారు.

నెల్లూరు జిల్లాతో ఎనలేని అనుభంధం

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు నెల్లూరుజిల్లాతో తనకున్న అనుబంధాలను నెమరువేసుకున్నారు. రాజ్యాంగ పరిధిలోవుండే ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తాను ఇక ఎక్కడా స్వేచ్ఛగా మాట్లాడలేనని పేర్కొన్న ఆయన సొంతగడ్డ కావడంతో మీతో మనసు విప్పి మాట్లాడుతున్నానంటూ తన బాల్యస్మృతుల గురించి, విద్యాభ్యాసం గురించి, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలలో తన పాత్ర గురించి వరుసగా వివరించారు. తనకు స్ఫూర్తినిచ్చిన నెల్లూరుజిల్లాకు చెందిన గురువులు, రాజకీయనేతలు, వ్యాపారవేత్తలను, తన ఎదుగుదలకు కారణమైన వారిని పేరుపేరునా తలుచుకున్నారు. గోడలు, స్తంభాలు ఎక్కి పార్టీకి సంబంధించిన నినాదాలు రాశానని, రిక్షాలో తిరుగుతూ ప్రచారం చేశానని పేర్కొన్న ఆయన 1966లో ఇదే వీఆర్‌సీలో ఒక విద్యార్థిపై అధికార్ల సినిమా దర్శకుడు చేసిన దాడి తన ఉద్యమానికి ఊపిరిపోసిందన్నారు. విద్యార్థికి మద్దతుగా విద్యార్థులను కూడగట్టుకొని ఉద్యమించానని, నెలరోజులు సమ్మెచేశామన్నారు. జై ఆంధ్రా ఉద్యమంలో పాల్గొన్నానని, ఉదయగిరి తనకు రాజకీయభిక్ష పెట్టిందన్నారు. తాను అసెంబ్లీలో అడుగుపెట్టి నిష్క్రమించిన ఇందిరాగాంధీ ఉదయగిరిలో ప్రచారం నిర్వహించినా ఉదయగిరి ఓటర్లు తనను గెలిపించారని, మరోమారు ఎన్‌టిఆర్ వచ్చి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేసినా తననే ఆదరించారన్నారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని సామాన్య కుటుంబం నుండి వచ్చిన తాను ఉప రాష్ట్రపతి అయ్యేందుకు గల కారణాలను వివరిస్తూ వెంకయ్యనాయుడు తాను ముఖ్యకారణమన్నారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడును నెల్లూరీయులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, పొంగూరు నారాయణ, కామినేని శ్రీనివాస్, ప్రముఖ గాయకులు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, నెల్లూరుజిల్లాపరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నెల్లూరు నగర మేయర్ అబ్దుల్‌అజీజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పలువురు పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు 'రక్షా'కవచంలా ఉంటాం: సిఎం చంద్రబాబు

- మహిళలను వేధించేవారిపై కఠినచర్యలు
- ఆపదలో ఉన్న ఆడబిడ్డకోసం అభయహస్తం యాప్‌ను ప్రారంభించాం



సిఎం చంద్రబాబుకు రాఖీకడుతున్న మాజీ మంత్రి పీతల సుజాత , మంత్రి పరిటాల సునీత తదితరులు

విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లోని తెలుగువారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో రాఖీ కట్టిన మహిళలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్ర మంత్రి పరిటాల సునీత, మాజీమంత్రి పీతల సుజాత, తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు శోభా హైమావతి, కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, ఆచంట సునీత, బ్రహ్మకుమారీలు, తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు సీతక్క, దూలం రాధిక, విజయవాడ అర్బన్ పార్టీ ఉపాధ్యక్షురాలు నిర్మలాదేవి, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు పి. వెంకటలక్ష్మి, వి. రాణి, హేమలత, పద్మావతి, ఐ అరుణ, మంజులతలు సిఎం చంద్రబాబుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమి ఎంతో విశిష్టమైనదన్నారు. వ్రతాలు, పూజలతో ఆంధ్రప్రదేశ్‌లో సందడి నెలకొన్నదని, తమకు మేలు జరగాలని మంచికోసం స్త్రీలు ప్రార్థనలు చేస్తారని అంటూ, శ్రావణమాసంలో వ్రతాలు చేస్తున్న మహిళలకు చంద్రబాబు అభినందించారు. సమృద్ధిగా వర్షాలతో కొత్త ఆందాలు పులుముకుంటుందని, రైతాంగానికి శ్రావణ పౌర్ణమి ఒక శుభ సమయమని చంద్రబాబు అన్నారు. పంటలు మంచిగా పండాలని, సిరులు కురిసి చాలని నేలతల్లికి పూజచేసి నాట్లు వేసే సమయం కూడా ఇదేనని చంద్రబాబు అన్నారు. మమతానురాగాలకు, ప్రేమానుబంధాలకు నిదర్శనం రాఖీ పండుగ అని సిఎం చంద్రబాబు అభివర్ణించారు. ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం రక్షాకవచంలా ఉంటుందని చంద్రబాబు అభయమిచ్చారు. ఆపదలో ఉన్న మహిళల కోసం అభయహస్తం యాప్‌ను రూపొందించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈవ్ టీజింగ్ చేసేవారిపై, మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై గౌరవం పెరిగేలాగా అమ్మకి వందనం కార్యక్రమం చేపట్టమన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల ఆరోగ్య రక్షకు కూడా తమ ప్రభుత్వం అనేక పథకాలు చేపటిష్టందని ఈ సందర్భంగా సిఎం గుర్తు చేశారు.

విద్యార్థులూ మీ భవిష్యత్ మీ చేతుల్లోనే

- వైద్య వృత్తి పవిత్రమైనది - రోగులకు ఉచితంగా సేవలందించాలి
- మానవ సేవే మాధవ సేవ అనే సూక్తిని మరవరాదు
- స్విమ్స్‌లో ఉప రాష్ట్రపతి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



సోమవారం స్విమ్స్ ప్రాంగణంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల విద్యార్థినులకోసం నిర్మించిన వసతి గృహాలను ప్రాంభిస్తున్న ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, మంత్రి కామినేని

తిరుపతి రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త: వైద్య విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి తమ సేవలు అందించాలని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ విద్యార్థుల చేతులలోనే ఉంటుందని, అనుకున్నది సాధించేవరకు నిరంతరం కృషిచేయాలన్నారు. కన్నవారి కలలు సాకారం చేసి, సమాజానికి సేవలు అందించాలన్నారు. సోమవారం తిరుపతిలోని స్విమ్స్, స్విమ్స్ మెడికల్ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. స్విమ్స్ ప్రాంగణంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల విద్యార్థినుల కొరకు రూ.18 కోట్లతో నిర్మించిన వసతి గృహాలను ప్రాంభించారు. అలాగే కళాశాలలోని 7వ భవన నిర్మాణానికి రూ.74కోట్ల 76 లక్షల పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ స్విమ్స్ హాస్పిటల్‌కు దేశంలోనే ప్రత్యేక స్థానం కలదని తెలిపారు. ఇక్కడ వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు గ్రామాల్లో సేవలు అందించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలన్నారు. మానవ సేవే మాధవసేవ అనే సూక్తిని మరవకుండా సమాజానికి తమవంతు సేవలు అందించాలన్నారు. అప్పుడే మన దేశం, మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తాయని తెలిపారు. శ్రీ పద్మావతి వైద్య కళాశాలలో రూ.30.7 కోట్లతో నిర్మించిన గర్భిణీలు, ప్రసూతి వైద్య కాన్పుల ఆసుపత్రిని ఉప రాష్ట్రపతి ప్రారంభించారు. అనంతరం ఎస్వీ మెడికల్ కళాశాలలో కృష్ణమాచారి ఆడిటోరియం నందు ప్రథమ సంవత్సరం ఎంబిబిఎస్ చదివే విద్యార్థులకు ట్యాబ్‌లను ఉప రాష్ట్రపతి అందించారు. వైద్య విద్యవృత్తి పవిత్రమైనదని, దేవుని తర్వాత వైద్యునికి అంత ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు ఉపయోగించుకొనే రోజులు రావాలన్నారు. డాక్టర్ల కొరత తీరాలని, మహిళలకు ప్రత్యేకంగా ప్రసూతి సెలవులను పెంచడం జరిగిందని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత వైద్యసేవలు అందిస్తుందని, పూర్తిస్థాయిలో ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాలు, అంతర్జాతీయ ప్రమాణ స్థాయిలో ఆసుపత్రి నిర్మాణ పనులు జరుపుటకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలు క్రమశిక్షణతో కూడిన జీవనశైలితో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నేటి యువత దేశానికి దిక్సూచి అని, మేకింగ్ అప్ డెవలప్‌మెంట్ ఇండియా కార్యక్రమాలలో యువత పాల్గొనాలని, వైద్యవిద్యార్థులు ప్రతి నిరుపేద రోగిని విఐపిగా పరిగణించి సేవాభాగంతో సకాలంలో సరైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీనివాసరావు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కీళ్ళుమార్పిడి శస్త్ర చికిత్స చేయించుకొని ఆదర్శంగా నిలిచారని తెలిపారు. రక్షాబంధన్ పండుగ మనదేశ సంస్కృతికి ప్రతీక అని, అన్నా చెల్లెళ్లకు ఒకరికొరకు రక్ష అని ఉప రాష్ట్రపతి వెంకయ్య తెలిపారు. అనంతరం ఉప రాష్ట్రపతికి విదేశ మహిళతో పాటు, ఎమ్మెల్యే సుగుణమ్మ రాఖీ కట్టారు. మంత్రి కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 2లక్షల 20 వేల ఇళ్లకు అప్పుడు మంత్రిగా వెంకయ్యనాయుడు మంజూరు చేసారని తెలిపారు. నీతికి న్యాయానికి వెంకయ్యనాయుడు మారుపేరని కొనియాడారు. కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుప త్రులలో సేవలు అందించుచున్నామని, ఒపి శాతం కూడా పెరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, బేబీకిడ్స్, ప్రభుత్వ ఆసుపత్రులలో శానిటేషన్ కూడా మంచి ఫలితాఉల సాధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే సుగుణమ్మ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, ఎమ్మెల్సీ శ్రీనివాసులు, తుడా ఛైర్మెన్ నరసింహాయాదవ్, జెసి గిరీషా, గ్లోబల్ ఛైర్మెన్ రవీంద్ర, మెడికల్ డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు రాఖీకట్టిన మహిళలు

విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త: వెలగపూడి సచివాలయంలో రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పరిటాల సునీత, మాజీ మంత్రి పీతల సుజాత, టీడీపీ మహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి తదితర మహిళలు రాష్ట్ర ఐటి నారా లోకేష్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు కట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక భద్రత కల్పించేందుకు టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అపదలో ఉన్న మహిళలకోసం అభయహస్తంయాప్‌ను రూపొందించిడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మహిళలందరు సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు.

వినూత్నంగా ఎపి కాంగ్రెస్ రాఖీ వేడుక

- టిడిపి హాయంలో మహిళల కంట కన్నీరు: రఘువీరా



రఘువీరారెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు

విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త: మహిళలకు రక్షా కవచంగా కాంగ్రెస్ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి అన్నారు. రక్షా బంధన్ సందర్భంగా విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా కాం గ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ రఘువీరాకు రాఖీ కట్టారు. రాకీ కట్టినందుకు బదులుగా పెరిగిన కూరగాయల ధరలు, గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేతకు నిరసనగా టమాటో, ఉల్లిపాయలను ఆయన బహుమతిగా అందజేశారు. అనంతరం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, వెనకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి ట్విటర్ ద్వారా రాఖీ పంపే 'రాఖీ పోటెస్ట్' కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలోని మహిళలంతా ప్రత్యేక హోదా కోసం ప్రధాని మోదీకి సామాజిక మాధ్యమాల ద్వారా నిరసన తెలిపేందుకు ఈ రాఖీ ప్రొటెస్ట్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టిడిపి హాయంలో నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటినాయి అన్నారు. ధరల స్థిరీకరణ నిధుల కోసం రూ.2వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని టిడిపి, బిజెపి ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు. నేడు టమాటా, ఉల్లిపాయలు ధర ఆపిల్ ధర కన్నా అధికంగా ఉందన్నారు. మహిళల పరిస్థితి ఎంత బాధాకరంగా ఉందో నిరసన రాఖీ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం మహిళా కాంగ్రెస్ చేపట్టిందన్నారు. గ్యాస్ ధర రూ.350లు ఉన్నప్పుడు చంద్రబాబు, జైట్లీ, సుష్మలు గ్యాస్ బండ నెత్తిన పెట్టుకున్నారని నేడు రూ.750లు అయ్యిందని మీరు ఈ గ్యాస్‌ను నెత్తిన పెట్టుకోగలుగుతారా, వాటిని తగ్గించాల్సిన అవసరం మీ ప్రభుత్వాలకు లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏపిసిసి ప్రధాన కార్యదర్శులు మీసాల రాజేశ్వరరావు, రాజీవ్ రతన్, నరహరశెట్టి నరసింహరావు, అధికార ప్రతినిధి కె. శివాజీ, వి. గురునాథం, కార్యదర్శులు, నగర కాంగ్రెస్ అధ్యక్షలు ఆకుల శ్రీనివాస్ తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళనాయకులు పాల్గొన్నారు.

3 నెలల్లో 25 నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి సన్నాహం

518 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల నియామకం



సోమవారం పోలవరం ప్రాజెక్టు వద్ద ఇంజినీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

పోలవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు: రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు వద్ద 518 మంది ఇంజినీర్‌లకు ఒకే వేదికపై జెఇలుగా నియామకపత్రాలు అందించి రికార్డు సృష్టించారు. బాబొస్తే జాబొస్తాది అనే నినాదానికి ధీటుగా ఎ.పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నియామకమైన 518 మందికి ఆయన ఉద్యోగ నియామక పత్రాలను ప్రాజెక్టు స్థలంలో అందించారు. రాష్ట్రంలో నీటి భద్రత కల్పించేందుకు యువ ఇంజినీర్‌లు కృషి చేయాలన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు పరిశీలన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి కర్నూలు వరకువున్న 25 నీటి పారుదల ప్రాజెక్టులను మూడు నెలల్లో పూర్తిచేస్తామన్నారు. 518 మంది ఇంజినీర్‌లను నియమించడంలో ఉద్దేశ్యమదేనన్నారు. వీరిలో 190 మంది యువతులున్నారు.యువ ఇంజినీర్‌లు పోలవరం ప్రాజెక్టు స్థలంలోనే ఉండడాన్ని ఆయన అభినందించారు. ఒక నెల రోజులపాటు ఇంజినీర్‌లకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తారన్నారు. ఎక్కడా ఒక్క రూపాయి అవినీతి లేకుండా 518 మందిని సర్వీసు కమీషన్ నియమించడం జరిగిందన్నారు. ప్రపంచంలో నేడు ఎక్కడికక్కడ నీటికోసం యుద్ధాలు విభేధాలు పొడసూపుతున్నాయని దేశంలో కావేరి జలాల విషయంలో కూడా చెన్నైం బెంగుళూరు నగరాల్లో తీవ్ర ఆందోళన జరిగిందన్నారు. ఇటువంటి దుస్థితి రాష్ట్రానికి రాకుండా నీటి భద్రత కోసం యువ ఇంజినీర్‌లు కష్టపడి పనిచేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రసాగునీటి ముఖచిత్రాన్ని మార్చనున్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఇంతటి గొప్ప ప్రాజెక్టు భవిష్యత్‌లో మరెక్కడా నిర్మించబడదని కూడా చెప్పారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం రూ.32 వేల కోట్ల రూపాయలు భూసేకరణకు వినియోగించామని ప్రాజెక్టు పూర్తిచేసేందుకు రూ.50 వేల కోట్ల రూపాయల వరకు ఖర్చుకాగలదన్నారు. ఇంతవరకు రూ.12 వేల కోట్ల రూపాయలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఖర్చుచేసామన్నారు. ప్రాజెక్టు పనులు చూసేందుకు ఇప్పటికే తాను 18 సార్లు వచ్చామని 34 సార్లు వీడియో చిత్రీకరణను చూడడం జరిగిందన్నారు. 2018 నాటికి గ్రావిటీ ద్వారా నీరు అందిస్తామని 2019 నాటికి ప్రాజెక్టు పూర్తిచేయాలనే సంకల్పంతోవున్నామన్నారు. వర్షపునీరును భూగర్భ జలాలుగా పెంపొందించాలని వివిధ కార్యక్రమాల ద్వారా నాలుగు లక్షల ఫామ్‌ఫాండ్‌లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ ఏడాది లక్ష ఫాంఫాండ్స్ నిర్మించామన్నారు. 11 వేల చెక్‌డామ్స్ మంజూరు చేసామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 190 టిఎంసి ల నీరు స్టోరేజ్ చేసుకునే అవకాశముంటుందన్నారు. మరో 350 టిఎంసిల నీటిని వినియోగించుకోవచ్చునన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని వివరిస్తూ 14 లక్షల ఎకరాల్లో సాగుచేసుకునేలా 29 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణానది పరివాహన ఆయకట్టుకు అందించడం జరిగిందన్నారు.

వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ (ఎం) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు

విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త: వంశధార ప్రాజెక్టు నిర్వాసితులపై ఉక్కుపాదం మోపేందుకు ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో పోలీసు అధికారులను మోహరించడాన్ని ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు అన్నారు. విజయవాడలోని రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన 20 మంది డిఎస్పీలను, 70 మంది సిఐలను, 150 మంది ఎస్సైలతో సహా 2వేల మంది పోలీసులను మొహరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధకాండకు నిలువుటద్దంగా మారిందన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం ఎప్పటికప్పుడు పెంచి చెల్లిస్తున్న ప్రభుత్వం, ప్రాజెక్టు కోసం సర్వస ్వం కోల్పోతున్న నిర్వాసితులకు పదేళ్ళక్రితం నిర్ణయించిన పరిహారాన్ని చెల్లిస్తామనడం అన్యాయమని దుయ్యబట్టారు. ప్రాజెక్టుకు నిర్వాసితులెవరూ వ్యతిరేకం కాదని, పరిహారం ఇవ్వకుండా కడప జిల్లా గండికోట మాదిరిగా తమనూ ముంచేస్తారని వారు భయపడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విజ్ఞతగా వ్యవహరించి పోలీసు బలగాలను పూర్తిగా ఉపసంహరించుకొని నిర్వాసితులతో చర్చించి సమస్య పరిష్కరించాలని, పోలీసులను ఉపయోగిస్తే రైతు, వ్యవసాయ, కార్మిక, కౌలురైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు నిర్వాసితులకు అండగా నిలుస్తారన్నారు.

ఆహార కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పరాజ్



సోమవారం విజయవాడలో ఆహార కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న పుష్పరాజ్

విజయవాడ, ఆగస్టు7 ప్రభాతవార్త: ఏపీ ఆహార కమిషన్ ఛైర్మన్‌గా జేఆర్ పుష్పరాజ్ సోమవారం ఉదయం సచివాలయం 4వ బ్లాక్‌లో బాధ్యతులు స్వీకరించారు. ఆయనతోపాటు నీలయం పాలెం విజయ్‌కుమార్(చిత్తూరు), జి. కృష్ణమ్మ(కర్నూలు), డాక్టర్ స్వర్ణ గీత(ప్రకాశం), ఎల్ వెంకట్రావ్(విశాఖ), ఎన్ శ్రీనివాసరావు(తూర్పుగోదావరి జిల్లా) ఆహార కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పరిటాల సునీత, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ బి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుది మహిళా వ్యతిరేక ప్రభుత్వం: ఎమ్మెల్యే రోజా

విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబుది మహిళా వ్యతిరేక ప్రభుత్వమని, బ్రిటీష్ పాలనలో కూడా ఇంత అరాచకాలు లేవని ఎమ్మెల్యే ఆర్‌కె రోజా అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాఖీరోజున చంద్రబాబు పాలనకు వ్యతిరేకంగా కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు మంత్రివర్గంలో మంత్రులంతా మహిళలపట్ల కాలకేయుల్లా వ్యవహరిస్తున్నారని రోజా విమర్శించారు. అచ్చెన్నాయుడు కంత్రీమంత్రి అని, ఐఎఎస్ అధికారిని అచ్చెన్నాయుడు వేధిస్తున్నారని రోజా ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని ప్రతిజ్ఞ చేయాలని, మైనార్టీ మహిళలకు కూడా టీడీపీలో విలువలేదన్నారు. టీడీపీ నేతలక రాఖీ శుభాకాంక్షలు చెప్పే అర్హత కూడా లేదని రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాటన్‌రాయుడు మాట్లాడటేంటి? ఎన్నిక సమయంలో ఎన్నో హామిలిచ్చి చంద్రబాబు అధికారంలోకి రాగానే గజినిలా మరిచిపోయారన్నారు. ఎంతమందికి రుణమాఫీ చేశారు, ఇళ్లు కట్టించారు. ఏ జిల్లాలో చేనేత పార్కులు ఏర్పాటు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి 18మందిని తీసుకువచ్చి వాళ్ల భోజనానికి రూ.18లక్షలు ఖర్చు చేసిన చంద్రబాబు ఇక్కడ చేనేతలు పడుతున్న కష్టం కనపడలేదన్నారు. కాటమరాయుడు సినిమా రిలీజ్ సందర్భంలో తాను కాటన్‌రాయుడునని పవన్ పబ్లిసిటీ చేసుకున్నారని అన్నారు. వైఎస్ జగన్ మాటిస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాటిచ్చినట్లేనని మాట తప్పరు..మడం తిప్పరు వైఎస్‌ఆర్‌సీపీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇటీవల చుడీదార్ వదిలేసి చీరకట్టుకోవాలని, ఫస్ట్ డ్రస్ సెన్స్ నేర్చుకోవాలని ఆమె అఖిలప్రియకు సూచించారు.

ఎపిలో ఇపాస్ నిర్వహణ ఛార్జీల పెంపు

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: సిజిజి నిర్వహణలోని స్కాలర్ షిప్స్, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన ఇపాస్ యూజర్ చార్జీలను పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ అన్ని విభాగాల సంక్షేమ కార్యక్రమాలను ఈ పాస్ ద్వారా అమలు చేస్తున్న విషయం తెలిసింది. ఈ పాస్ విధానాన్ని అభివృద్ధి పరిచి నిర్వహిస్తున్న సిజిజికు ఇందుకు గాను యూజర్ చార్జీలు చెల్లించడం జరుగుతుంది. ఇప్పటివరకు ఒక్కో అప్లికేషన్‌కు రూ. 5 చొప్పున చెల్లించేవారు. దీనిని రూ.8కు పెంచారు. ఇందుకు గాను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు ప్రభుత్వం రూ. 3,22,57,512లను ప్రభుత్వం విడుదల చేసింది.


కేంద్ర మంత్రి దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు రాఖీలు కడుతున్న మహిళలు


గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ ఉత్తమ్‌కు రాఖీలు కడుతున్న మహిళలు


సోమవారం కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ రామచంద్రను కలుసుకున్న మాజీ మంత్రి పొన్నాల

సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శం

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న గిరిజనాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతా ల్లో ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు కల్పిం చడం, రెసిడెన్షియల్ విద్యావిధానాన్ని అవలంభి స్తుండడం, కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేయడం, విదేశాల్లో విద్యనభ్యసిం చాలనుకునే వారికి ఆర్థిక సహాయాన్ని అందించడం వంటి పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరించే ప్రయత్నం చేస్తున్నాయని మంత్రి తెలిపారు. గిరిజనుల ఆర్థిక, విద్య, జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు ఆయా వర్గాలకు భద్రత, సామాజిక హోదా కల్పించేందు గిరిజనాభివృద్ధి నిధిని పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. సోమవారం మంత్రి తన నివాసం నుంచి

గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు చర్యలు
అధికారులతో మంత్రి చందూలాల్ టెలికాన్ఫరెన్స్

గిరిజనాభివృద్ధి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లోని గిరి జన తండాలు, గూడాలకు రోడ్ల నిర్మాణపు పను లను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని రోడ్లకు రూ.247 కోట్లు, మైదాన ప్రాంతాల్లోని రోడ్లకు రూ.200 కోట్లను మంజూరు చేశామని, ఈ నిధులను త్వరితగతిన ఖర్చు చేస్తే మరిన్ని నిధులను మంజూరు చేస్తా మని తెలిపారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తాండాలకు తారు రోడ్లు వేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగు పడుతాయని మంత్రి పేర్కొన్నారు. గిరిజనతాండాలు, గూడాల రూపు రేఖలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని, గిరిజన కుటుంబాలు నివసించే గ్రామపంచాయితీలు, నివాస ప్రాంతా ల్లో రహదారులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన గిరిజన భవనాలు, యూత్ ట్రేనింగ్ సెంటర్లు, గురుకుల పాఠశాల భవనాలు, పోస్ట్ మెట్రిక్ పాఠశాలల భవనాల నిర్మాణాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. గిరిజన తాండాలు, గూడాల్లో వైద్యసేవలను విస్తృత పం ˘చాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో విషజ్వరాలు వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సూచించారు. గిరిజన విద్యాసంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వ హించాలని ఆదేశించారు. ప్రాథమికంగా అవస రమైన మందులను విద్యా సంస్థల్లో అందు బాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఇంజనీరింగ్, గిరిజనాభివృద్ధి శాఖలకు చెందిని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దూకుడు పెంచిన జానా

అధికార పార్టీపై స్వరం పెంచిన సిఎల్పీనేత
పిసిసి పీఠంపై భరోసాయే కారణమా?

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, శాసన సభాపక్షనేత కుందూరు జానారెడ్డి దూకుడు పెంచారు. ఇన్నాళ్లు కొంత స్థబ్ధతగా ఉన్న జానా తాజాగా జూలు విదిల్చారు. కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంలోనూ కొంత చురుగ్గా వ్యవహారిసు న్నారు. టిఆర్ఎస్ పార్టీపై, ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఆయన వ్యాఖ్యల్లో స్వరం పెంచారు. పిశాచి కాంగ్రెస్ అంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై జానా ఒకింత గరం అయ్యారు. తమ సహనానికి ఒక హద్దుంటుందంటూ కెసిఆర్‌పై కౌంటర్ ఎటాక్ షురూ చేశారు. తాము తెలంగాణ బిడ్డలమేనని సిఎం కెసిఆర్ మాట్లాడిన దానికంటే మూడురెట్లు ఎక్కువ మాట్లాడగలమంటూ ప్రత్య క్షంగా టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు. అధికారం తలకెక్కి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం చేసిన చరిత్ర వామపక్షాలదని, అలాంటి కమ్యూనిస్టు పార్టీలను నా కొడుకులని కెసిఆర్ మాట్లాడడం దారుణమంటూ తీవ్ర స్థాయిలో ఖండించారు. జానా ఇలా తన వ్యవహా



రశైలికి భిన్నంగా నేరుగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేసి పార్టీ నేతలనే ఆశ్చర్యానికి గురి చేశారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లో పొన్నం ప్రభాకర్ తలపెట్టిన దీక్షకు మద్దతు తెలిపిన జానారెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ఇస్తుందని హామీ ఇచ్చి నేతలకు భరోసా కల్పించారు. ఇన్నాళ్లు శాసనసభా పక్షానికే పరిమితమై పార్టీ కార్యక్రమాల్లోనూ పరి మితంగా వ్యవహారించే ఆయనతీరులో కొంత మార్పు కనిపిస్తోందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. జానారెడ్డి పిసిసిపీఠంపై దృష్టి సారించిన నేప థ్యంలోనే ఇన్నాళ్లు కొనసాగిస్తూ వచ్చిన ఆయన వ్యవ హారశైలిని ఒక్కసారిగా మార్చుకుని, ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారనే అభిప్రాయం ఆపార్టీ శ్రేణుల్లో వ్యక్త మవుతోంది. పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న జానారెడ్డి వచ్చే అక్టోబర్ నాటికి పార్టీపగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరు తున్నారు. ఈ నేప థ్యంలో పార్టీపై ఆధిపత్యానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిలో భాగంగా సీనియర్ నేతలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు తెరవెనుక మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణలో మిడ్‌వైఫరీ నర్సింగ్‌లో శిక్షణ

హైదరాబాద్, ఆగస్టు 07, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సహజ కాన్పుల సంఖ్యను పెంచేందుకు మిడ్‌వైఫరీ వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా మిడ్‌వైఫరీ నర్సి ంగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనుంది. ఇందులో భాగంగా తొలి విడతగా 30 మందికి 3 నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సెప్టెం బర్ 1 నుంచి కరీంనగర్‌లో కోర్సు ప్రారం భించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

నేడు బ్యుటీషియన్ ఆధునిక యంత్రాల ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర నాయిబ్రహ్మణ సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆధునిక హేర్‌స్టైల్, బ్యూటిషియన్ యంత్రాల ప్రదర్శన, డెమో మంగళవారం బేగంపేట ప్యాలెస్‌లోనిర్వహిస్తున్నారు. నాయిబ్రహ్మణ సోదర, సోదరీమణల కొరకు హేర్ స్టైల్స్, బ్యూటిషియన్ పై అధునాతన యంత్రాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఇందులో సుశిక్షితులైన టెక్నీషియన్స్‌తో సెమినార్‌ను ఏర్పాటు చేసినట్లు ఫెడరేషన్ అధికారులు తెలిపారు. ఈ ప్రదర్శనను బిసిసంక్షేమ మంత్రి జోగు రామన్న, పశు సంవర్థక మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రంలోని ఒక్కో జిల్లా నుండి వృత్తి నైపుణ్యత గల 20 మందిని (పురు షులు 15 మంది, స్త్రీలు 5 గురు), హైదరాబాద్ జిల్లా నుండి 100 మందిని పంపవలసిందిగా బిసి అభివృద్ధి అధికారులను కోరినట్లు వెల్లడించారు.

నాణ్యమైన విత్తనాల ఎగుమతికి సిద్ధం

బంగ్లాదేశ్ బృందంతో వ్యవసాయ కార్యదర్శి పార్థసారథి


సోమవారం హైదరాబాద్‌లోని హాకా భవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధికారులతో భేటీ అయిన బంగ్లాదేశ్ బృందం

హైదరాబాద్, అగస్టు 7, ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌కు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారథి చెప్పారు. భారతదేశ విత్తన భాండాగారంగా గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం నుండి బంగ్లాదేశ్ అవసరాలమేరకు కావాల్సిన వరి, జనుము, కూరగాయలకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర సీడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన విత్తన ఎగుమతులను చేయగలమన్నారు. బంగ్లాదేశ్ వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుండి ఖాజీ జహంగీర్‌కబీర్ నేతృత్వంలోని విత్తన ధృవీకరణ సంస్థ అధికారుల బృందం భారత్‌లో మూడు రోజులపాటు విత్తన ధృవీకరణ విధానాలను అధ్యయనం చేయడంలో భాగంగా హైదరాబాద్ వచ్చింది. ఇందులోభాగంగా హైదరాబాద్‌లోని హాకా భవన్‌లోని తెలంగాణ రాష్ట్ర విత్తన మరియు సేంద్రీయ ధృవీకరణ అథారిటీ సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర అధికారులతో బంగ్లాదేశ్ బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుగూ ఈజిప్ట్, సూడాన్, ఫిలిపైన్స్ దేశాలకు ఓఇసిడి విత్తన ధృవీకరణ విత్తనాలు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 17 వేల క్వింటాళ్లనుగాను 4 వేల క్వింటాళ్లకు పైగా ఎగుమతి అయినట్లు తెలిపారు. బంగ్లాదేశ్ మంత్రిత్వశాఖ అధికారి ఖాజీ జహంగీర్‌కబీర్ మాట్లాడుతూ తమ దేశంలో కూడా కొత్త విత్తనచట్టం రానుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ విత్తన ధృవీకరణ క్రమం, అంతర్జాతీయ ఓఇసిడి విత్తన ధృవీకరణ, సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణలపై సంస్థ చేస్తున్న కార్యకలాపాలు అభినందనీయంగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ లంటి మోడల్ విత్తన గ్రామాలు, విత్తన ధృవీకరణ, అంతర్జాతీయ స్థాయి విత్తన పరీక్షా విధానాలు, క్వాలిటీ కంట్రోల్ తదితర విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారాలు మంచిగా ఉన్నాయని తెలిపారు. తమ దేశంలో సిబ్బంది నైపుణ్యతను పెంచుకునేండుదకు తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలు అందివాలని ఆయన కోరారు. ఐఎస్‌టిఎ, ఒఇసిడిలో తమ దేశానికి సభ్యత్వాన్ని కోరనున్నట్లు చెప్పారు.బంగ్లాదేశ్‌లో నోటిపై చేసిన పంటల రకాలన్నీ ధృవీకరణ చేయాల్సి ఒదేనన్నారు. నోటిపై చేయని పంటల రకాల విత్తనాలను టిఎల్, ఎల్ఎస్‌గా అమ్ముకునే వీలుందని ఆయన తెలిపారు. అంతకుముందు విత్తన ధృవీకరణ సంస్థ డైరక్టర్ డాక్టర్ కే కేశవులు ఒఇసిడి విత్తన ధృవీకరణ, సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణలపై సంస్థ చేస్తున్న కార్యకలాపాలను గూర్చి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బంగ్లాదేశ్ బృందానికి వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, సంస్థ సీనియర్ అధికారులు జి సుదర్శన్, భాస్కర్‌సింగ్, నర్సింహాదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల వైఖరిపై హైకోర్టు సీరియస్

హైదరాబాద్, ఆగస్టు 07, ప్రభాతవార్త : ప్రైవేటు ఆసుపత్రుల వైఖరిపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆసుపత్రుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి పక్షాన దాఖలైన పిటిషన్‌కు సంబంధించి ఆధారాలతో కోర్టుకు హాజరు కాకపోవడంపై మండిపడింది. కేర్ నాంపల్లి ఆసుపత్రి నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోగొట్టుకున్న సునీతతో పాటు గ్లోబల్ ఆసుపత్రిలో ఎత్తు పెంచుతామంటూ ఆపరేషన్ నిర్వహించిన ఘటనలో కాళ్లు పోగొట్టుకున్న నిఖిల్ రెడ్డి తరఫున నరేందర్ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. కేర్ ఆసుపత్రిలో మృతి చెందిన తౌటం సునిత క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించకుండా 3 ఏళ్ల పాటు వైద్యులు నాసిరకం వైద్య చికిత్సలు చేశారు. గైనకాలజిస్ట్ అనీల్ కౌర్ చికిత్సతో సునీతకు క్యాన్సర్‌ను గుర్తించడంలో విఫలమై చనిపోయేందుకు కారణమైందని కోర్టుకు విన్నవించారు. ఈ విచారణకు ఏపీ సర్కార్ తరఫున కూడా ప్రభుత్వ న్యాయవాది రావాల్సి ఉన్నప్పటికీ ఆయన హాజరు కాకపోగా, తెలంగాణ నుంచి న్యాయవాది హాజరయ్యారు. ఈ సంఘటనలో కోర్టుకు హాజరైన వారి తరఫు లాయర్లు ఇప్పటికే పలు సార్లు సమయం ఇచ్చినప్పటికీ ఆధారాలతో కోర్టుకు హాజరు కాకపోవడం, కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం జస్టిస్ రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ రజనిలతో కూడిన ధర్మాసనం కేర్, గ్లోబల్ హాస్పిటల్స్ వారంలో కౌంటర్ దాఖలు చేయాలని బెంచ్ చెప్పింది. ఇక ప్రభుత్వానికి 2 వారాలు కోర్టు గడువు ఇస్తూ కేసును వాయిదా వేసింది. బాధితుల తరఫు న్యాయవాది అర్జున్ పిటిషనర్ మాట్లాడుతూ తమకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు.

వ్యవసాయ వర్సిటీకి నాలుగు అవార్డులు


సోమవారం జయశంకర్ వ్యవసాయ వర్సిటీ కార్యక్రమంలో పాల్గొన్న అవార్డు గ్రహీతలు

హైదరాబాద్, అగస్టు 7, ప్రభాతవార్త: పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్‌లో వివిధ క్యాటగిరీలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయానికి నాలుగు జాతీయ అవార్డులు లభిం చాయి. సొసైటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ఛాప్టర్ నిర్వహించిన 2వ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డులను యూనివర్సిటీ సాధించుకుంది.

హైదరాబాద్‌లో జరిగిన కార్యక్ర మంలో నగర మేయర్ రామ్మోహన్, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ రమణాచారి చేతుల మీదుగా ఈ అవార్డులను విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు అందుకున్నారు. పత్తి పంటను ఆశించే గులాబి రంగు పురుగు నివారణపై రైతులను చైతన్య పరిచేందుకు విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ వింగ్ రూపొందించిన వీడియో రెండో ఉత్తమ వీడియో ఫిల్మ్‌గా అవార్డు దక్కించుకుంది. రాష్ట్రంలో సుమారు 17 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్న రైతులను జాగృతం చేసేందుకు ఈ వీడియో వాటప్స్ గ్రూపులు, వ్యవసాయ శాఖ అధికారులు, విశ్వవిద్యా లయ శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సూచనలు అందిం చినందుకు ఈ అవార్డు వచ్చింది.

ఎలక్ట్రానిక్‌వింగ్ కో ఆర్డినేటర్ ఆర్ సుధాకర్‌రెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ కె ఆనంద్‌సింద్ ఈ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా వ్యవ సాయంలో మహిళా రైతుల భాగ స్వామ్యం, శ్రమ నుండి సౌకర్యం వైపు అనే థీమ్‌తో రూపొం దించిన వీడియో ఫీచర్‌కు ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించింది. డీన్ హోంసైన్స్ డాక్టర్ మృణా ళిని ఈ అవార్డును అందుకున్నారు. విశ్వవిద్యాలయం రూపొందించిన యూనివర్సిటీ క్యాలెండర్ రెండో ఉత్తమ క్యాలెండర్ అవార్డును అందుకుంది. ప్రధాన వ్యవ సాయ సమాచార అధికారి డాక్టర్ సిహెచ్ వేణుగోపా ల్‌రెడ్డి, విస్తరణ సంచాలకులు ఆనంద్‌సింగ్ అవార్డును అందుకున్నారు. ప్రధానమంత్రి ఆలోచనల మేరకు డిజిటల్ ఇండియాలో ఆన్‌లైన్‌లో లైబ్రరీ సేవలను అందించేందుకు చేసిన కృషికి ఈ-జైన్ కేటగిరీలో వ్యవసాయ వర్సిటీకి ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించింది. విశ్వవిద్యాలయం లైబ్రేరియన్ డాక్టర్ కెవీరాంజనేయులు ఈ అవార్డును అందుకున్నారు.

అవార్డు గ్రహీతలకు వైస్ ఛాన్సలర్ అభినందన

వివిధ క్యాటగిరీలలో ఉత్తమ సేవలకు గాను జాతీయ ప్రజా సంబంధాల అవార్డులను పొందిన శాస్త్రవేత్తలు, అధికారులను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ప్రవీణ్‌రావు అభినందించారు. విశ్వవిద్యాలయం అందిస్తున్న సేవలను గుర్తించి ప్రతిష్టత్మకమైన సంస్థలు అందించే అవార్డులతో శాస్త్రవేత్తలు రైతు సేవలో మరింత పునరంకితమై పనిచేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్ సుధీర్‌కుమార్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ విష్ణువర్థన్‌రెడ్డి, యూనివర్సిటీ ప్రజా సంబంధాల అధికారి వి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

దేశంలోనే ప్రముఖ ఉపాధి శిక్షణ కేంద్రంగా రామానందతీర్థ సంస్థను తీర్చిదిద్దుతాం

చేనేతకు చేయూత నందిస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు


హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త: చేనత రంగానికి అన్ని విధాల ప్రోత్సాహం ఇస్తూ నేతన్నలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పంచాయితీరాజ్, గ్రామీణా భివృద్ధి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లిలో సోమవారం జరిగిన చేనేత ర్యాలీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, జగదీశ్వర్‌రెడ్డి, ఎంపి బూర నర్సయ్య గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పనిముట్లు, నూలు, రంగులను రాయితీలపై నేతన్నలకు అందిస్తు న్నామని తెలిపారు. అంతేకాకుండా నేతన్నలు నేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ప్రోత్ సహిస్తుందని తెలిపారు. వారంలో ఒక రోజు ప్రతి ఒక్కరూ చేనేతను ధరించి, వారికి ప్రోత్సాహమిచ్చేలా తమ ప్రభుత్వం పిలుపు నిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల్లోనూ చేనేతను ప్రోత్సహించాలన్న ఆలో చన రావడం అభినందనీయమన్నారు. చేనేత కార్మికులను పింఛన్ కూడా అందచేస్తున్నామని, బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ.1283కోట్లు కేటాయించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. చేనేత కార్మికులు నేసిన చీరలను కొనుగోలు చేసి, బతుకమ్మ పండగకు మహిళలకు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భూదాన్ పోచంపల్లిలో మొక్కలు నాటి హరితహారాన్ని మంత్రులు నిర్వహించారు. రాష్ట్రంలో 33శాతం పచ్చదనాన్ని పెంచే లక్ష్యంతో చేపట్టిన హరితహారంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని మంత్రులు పిలుపునిచ్చారు. నేడు నాటుతున్న మొక్కలే రేపటి పర్యవరణ సమతుల్యానికి మెట్లుగా మారుతాయన్నారు. చిన్నప్పటి నుంచి విద్యార్థుల్లో మొక్కలు నాటాలనే ఆలోచనకు హరితహారం దోహదపడుతుందన్నారు.

జీఎస్టీపై కేసు బూటకం..సిబిఐ కేసులు తప్పించుకోవడానికే కేసీఆర్ నాటకం!

జీఎస్టీ మీటింగ్‌కు ఆర్థిక మంత్రి ఈటలను పిలవకపోవడం అన్యాయం
జయశంకర్‌కు నివాళలర్పించేందుకు సిఎంకు టైమ్ లేదా?
సిఎం కెసిఆర్‌పై నిప్పులు చెరిగిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 7 ప్రభాతవార్త: మీరే భాగస్వా ములుగా ఉండి మీరే ఆమోదించిన జీఎస్టీపై మళ్లీమీరే కోర్టుకువెళ్లి రాష్ట్రానికి న్యాయం చేస్తానని ఎవరిని మభ్యపెట్టడానికి నాటకాలు ఆడుతున్నా రనీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌ను టిటిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి నిల దీశారు. తన మెడపై కత్తిలా వేలాడుతున్న సిబిఐ కేసుల నుంచి బయటపడటానికి, జైలుకు వెళ్లకుండా ఉండటానికి కేంద్రంముందు మోకరిల్లు తున్న కేసిఆర్ జీఎస్టీపై కోర్టుకు వెళుతున్నట్లు కొత్త నాటకానికి తెరతీశారని ఆయన దుయ్యబట్టారు. అసెంబ్లీ మీడియా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి కేసిఆర్‌పై నిప్పులు చెరిగారు. టిడిపి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ అధికారప్రతినిధి వేం నరేందర్‌రెడ్డి, తదిత రులతో ఈమీడియా సమావేశాన్ని నిర్వహించారు. సిఎం కేసిఆర్ జీఎస్టీపై తాజాగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జీఎస్టీ కారణంగా రాష్ట్రంలో జీఎస్టీ కారణంగా రాష్ట్రంపై రూ.30 వేల కోట్లదాకా అదనపు భారం పడుతుందని అందుకే ఈవిధానాన్ని మార్చాలని కేంద్రాన్ని కోరతామని, కేంద్రం సానుకూలంగా స్పందించని పక్షంలో సుప్రీంకోర్టుకు వెళతామని చెప్పారని ఈసంద ర్భంగా ప్రస్తావించారు. దేశంలో బిజెపి పాలితరాష్ట్రాల కంటే ముందుగా జీఎస్టీకి మద్దతు తెలిపిన కేసిఆర్..చేయాల్సినదంతా చేసి ఇప్పుడు న్యాయస్థానానికి వెళ్లి మేలు చేస్తామనడం హాస్యా స్పదంగా ఉందన్నారు. వాస్తవానికి కేంద్రానికి కేసిఆర్ ఎప్పుడో లొంగిపోయారని ఆరోపించారు.

గతంలో కేసిఆర్ కార్మికశాఖ మంత్రిగా ఉన్న ప్పుడు ఈఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి సంబం ధించిన వెలుగుబంటి సత్యనారాయణ కుంభకో ణంలో భాగస్వామిగా ఉన్నారని దీనిపై 2011లో



సిబిఐ కేసును నమోదు చేసిందని రేవంత్ పేర్కొన్నారు. ఈకేసులో అప్పట్లో కేసిఆర్‌కు ఓఎస్టీగా వ్యవహరించిన అధికారితో పాటు మరికొందరు ఉన్నతాధికారులు కూడా అప్రూవర్ లుగా మారిపోయారని కేసిఆర్ సత్యనారా యణకు మద్దతుగా ఇచ్చిన లిఖితపూర్వక ఆదేశాల కారణం గానే అతనికి సహకరించామని ఇప్పటికే వారు సిబిఐకి చెప్పారన్నారు. ఈకేసులో విచా రించడానికి 2015 అక్టోబర్‌లో సిబిఐ అధికా రులు హైదరాబాద్‌కు వచ్చారని 3సార్లు కేసిఆర్‌ను విచారిం చారనీ, ఈవార్తలు స్థానిక మీడియాలో పెద్దగా రాకపోయినా జాతీయ మీడియాలో భారీస్థాఇలో రావడం జరిగిందని ఆపేపర్ల క్లిప్పిం గ్‌లను రేవంత్ వెల్లడించారు. ఈకేసులోనేకాక లక్షా25 వేల మంది ఉద్యోగులున్నా సహారా ఇండియాలో ఉదో య్యగుల పిఎఫ్ మొత్తాన్ని, దానికి సహారా సంస్థ జమచేయాల్సిన మొత్తాన్ని కలిపి ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేయడానికి బదులు ఈరెండు మొత్తా లను సహారా వద్దనే పెట్టుకోవచ్చని కేసిఆర్ అను మతిచ్చారని దీనిలో సుమారు రూ.7 వేల కోట్లకు పైబడిన కుంభకోణం జరిగి ఇప్పుడు ఈసంస్థ ఎండి జైలులో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

సిబిఐ దర్యాప్తు చేస్తున్న ఈకేసులో తాను జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడి కేంద్రానికి అనుకూలంగా ఉంటే సిబిఐ కేసులు నుంచి బయటపడవచ్చనే ఉద్దేశంతో ప్రధాని మోడీ ముందు మోకరిల్లుతున్నారనీ రేవంత్ ధ్వజమె త్తారు. నిజంగానే కేసిఆర్ జీఎస్టీపై సుప్రీం కోర్టు కెళ్లినా టిఆర్ఎస్‌కు చెందిన ఎంపీలే జీఎస్టీ ఆమోదంలో భాగస్వాములుగా ఉన్నారనీ, కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ అసెంబ్లీ ఈ బిల్లును అమోదించిందని కేంద్రం కోర్టుకు నివేదిస్తే ఈకేసు కోర్టులో కూడా నిలబడే అవకాశం ఉండదన్నారు. కేసిఆర్ తననుతాను కాపాడుకోవడానికి తెలంగా ణను జీఎస్టీకి బలిచ్చి ఇప్పుడు కేంద్రంపై ఆగ్రహ మంటూ నాటకాలాడుతున్నారనీ విమర్శించారు. వాస్తవానికి జీఎస్టీ భారాన్ని తగ్గించాలంటే కోర్టుకు వెళ్లడంకాక రాజకీయ సంకల్పంతో కేంద్రంపై రాజకీయపరమైన ఒత్తిడిని తీసుకరావాలని, ఇదే సమస్యను ఎదుర్కొంటున్న ఇతర రాష్ట్రాలను కూడా కలుపుకుని కేంద్రంపై ఒత్తిడితెస్తే ఫలిత ముంటుందని రేవంత్‌రెడ్డి సూచించారు. గతంలో ఆర్థికమంత్రి ఈటల లేకుండా జీఎస్టీ సమీక్ష నిర్వహించిన సిఎం కేసిఆర్..ఇప్పుడు హైదరా బాద్‌లో జరిగిన సమీక్షకు కూడా రాజేందర్‌ను రానివ్వలేదని, ఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి కూడా ఆయన్ను వెళ్లనివ్వకుండా కేటిఆర్‌ను పంపారని రేవంత్ గుర్తు చేశారు. రాష్ట్రంలో జరిగే ఏప్రధాన పరిణామమైన తన కుటుంబానికే పరిమితమై ఉండాలని కేసిఆర్ ఈవిధంగా ప్రవర్తిస్తున్నారనీ ఆయన దుయ్య బట్టారు.

ఊబకాయాన్ని సులభంగా వదిలించుకుందాం

పరిమితికి మించి బరువుగా ఉండడాన్ని స్థూలకాయం లేదా ఊబకాయం అంటారు. అవసరమైన దానికంటే అతిగా ఆహారం తీసుకోవడం వల్ల ఎక్కువ శక్తిని ఇచ్చే ఆహారపదార్థాలు తీసుకోవడం వల్ల స్థూలకాయత్వం అనే వ్యాధి కలుగుతుంది. స్థూలకాయుల శరీరం లావుగా ఉంటుంది. శరీరం బరువు స్త్రీ, పురుషులలోనూ, వ్యక్తి వయసు, పొడవును బట్టి ఉండవలసిన బరువు కంటే ఎక్కువగా ఉంటుంది. శరీరం మొత్తం బరువులో 20శాతం కంటే ఎక్కువ బరువు, కొవ్వుల వలన అయితే అటువంటి వారిని స్థూలకాయులనవచ్చు. సాధారణంగా ఒక వ్యక్తి స్థూలకాయుడా, కాదా అని నిర్ధారణ చేయడానికి బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎమ్.ఐ) అనే ప్రమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. దీనిని సులభంగా కొలవవచ్చు. ఒక వ్యక్తి బరువును కిలోగ్రాములలో తీసుకోవాలి. ఆ విలువను అతడి ఎత్తు స్క్వేర్‌తో భాగించాలి. ఎత్తు విలువను మీటర్లలో తీసుకోవాలి. ఉదాహరణకు ఒక వ్యక్తి బరువు 130 కిలోలు అతడి ఎత్తు 1.8 మీటర్లు అనుకుందాం. అప్పుడు అతడి బి.ఎం.ఐ విలువ 130/1.8 1.8= 40.12 గ్రామీ. ఇప్పుడు ఈ విలువను బి.ఎం.ఐ పట్టికలోని విలువలతో సరిపోల్చుకొని స్థూలకాయస్థాయిలో ఉన్నారో లేదో నిర్ణయించుకోవచ్చు. ఇలా ఎవరికి వారు చూసుకొని తెలుసుకోవచ్చు. అతిగా తినడం వల్ల అదనపు శక్తి కొవ్వుగా మార్పుబడుతుంది. ఇది చర్మం కింద ఉండే ఎడిపోస్ కణాలలో నిల్వ చేయబడుతుంది. దీనివలన ఎడిపోస్ కణాల పరిమాణం సంఖ్య ఎక్కువ అయి, శరీరం బరువు, సైజు, ముఖ్యంగా పొట్టసైజు ఎక్కువ అవుతాయి. స్థూలకాయం పిల్లల్లోనూ,పెద్దల్లోనూ కనబడుతుంది. స్థూలకాయం జన్యువులపాల వలన, వారసత్వంగా సంక్రమించే అవకాశాలు ఉన్నాయని కొన్ని పరిశోధనలు తెలుపుతున్నాయి. శారీరక శ్రమ తక్కువగా ఉండడం కూడా స్థూలకాయత్వానికి ఒక కారణంగా చెప్పవచ్చు. దీనికి కారణం నేటి ఆధునిక జీవనశైలి, తీసుకుంటున్న ఆహారం కూడా. ఒకనాడు మనం తప్పనిసరిగా శారీరక శ్రమ చేసే పరిస్థితి ఉండేవి. కానీ నేడు స్థూలకాయ సమస్యను తెచ్చిపెట్టేటువంటి వాతావరణంలో జీవిస్తున్నాం. మన జీవితాన్ని సుఖమయం చేసుకోవడం కోసం సాంకేతిక విజ్ఞానాన్ని వివిధగా ఉపయోగిస్తున్నాం. మనం తీసుకుంటున్న ఆహారంలో అధికశాతం కొవ్వులుండడం, అధిక కేలరీలు ఉండడం, రోజులో ఎక్కువసేపు టి.వి. చూస్తూ గడపడం మొదలైన కారణాలు స్థూలకాయానికి ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. శరీరంలో ఉత్పత్తి అయ్యే శక్తి శరీరం ఖర్చు చేసే శక్తి రెండవ సమానస్థాయిలో లేకపోవటం వల్ల అదనపు శక్తి కొవ్వురూపంలో నిల్వ చేయబడుతుంది. సాధారణంగా చిన్నపిల్లలు ఏడుస్తున్నప్పుడు తల్లులు వారికి ఏదో ఒక ఆహారం ఇస్తారు. క్రమంగా అది అతిగా తినే అలవాటుకు దారితీస్తుంది. అదనంగా కొవ్వు శరీరంలో నిల్వ అవుతున్నపుడు పిల్లలు స్థూలకాయులుగా తయారై, స్నేహితులు, ఇతరుల చేత ఎగతాళికి గురవుతుంటారు. వీరు ఇతరులతో కలవడం, ఆట్లాడుకోవడం తగ్గించి, ఇంట్లోనే గడిపేందుకు ఇష్టపడతారు. స్థూలకాయత్వం అనారోగ్యకరం. ఇది అనేక వ్యాధులకు దారితీస్తుంది. లావు అనేది కేవలం అందానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది ఆరోగ్యానికి సంబంధించిన అంశం. బి.ఎమ్.ఐ లేదా అంతకంటే ఎక్కువగా వుంటే స్థూలకాయం వల్ల 65 రకాలకు పైగా వ్యాధులు వస్తాయి. అందులో డయాబెటిస్, బి.పి. గుండెపోటు, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం, కీళ్లనొప్పులు, డిప్రెషన్, గురక, హెర్నియా మొదలైనవి ముఖ్యమైనవి. స్థూలకాయం కొన్ని రకాల కేన్సర్లకు కూడా దారితీస్తుంది. మహిళల్లో ప్రసవం కష్టమవడం, అబార్షన్లు ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయి. 5 నుండి 20 సంవత్సరాలు ఆయుఃప్రమాణం తగ్గడం, 50 నుండి 100 శాతం వరకు లైఫ్‌రిస్క్ ఏర్పడడం జరుగుతాయి. ఇన్ని రకాల వ్యాధులకు కారణమవుతున్నందు వల్ల అమెరికన్ మెడికల్ అసోసియేషన్ వారు 2013లో దీనిని ఒక వ్యాధిగా గుర్తించారు. శక్తిని ఖర్చు చేయడం పెంచి, శక్తిని ఇచ్చే ఆహార పదార్థాలను తగ్గించి తీసుకోవడం వల్ల స్థూలకాయం తగ్గించవచ్చు. శక్తి వినియోగాన్ని పెంచేందుకు నియమానుసారంగా వ్యాయామం చేయాలి. దీనిని మంచి శిక్షకుల పర్యవేక్షణలో చేయడం మంచిది. బరువుని క్రమంగా తగ్గించుకోవాలి. ఒక్కసారిగా తగ్గించుకోకూడదు. రోజుకు 30 నిమిషాల చొప్పున వారంలో కనీసం 150 నిమిషాలు వ్యాయామం చేయాలి. లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లకు బదులు మెట్లు వాడాలి. తక్కువ దూరాలకు వాహనాలు వాడరాదు. టెన్నిస్, కబడ్డీ, బ్యాడ్మింటన్ వంటి ఆటలు ఆడాలి. బట్టలు ఉతకడం, ఇల్లు తేడవడం, మొక్కల పెంపకం చేపట్టాలి. జిమ్, స్విమ్మింగ్ వెళ్లాలి లేదా ఇంట్లోనే వ్యాయామం చేయాలి.





సంతులిత ఆహారం, పీచు తంతువులు ఎక్కువగా ఉంటే ఆహారాన్ని తీసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే ఉపయోగించాలి. పొట్టు తీయకుండా ఉంటే హోల్‌గ్రెయిన్స్, బ్రౌన్‌రైస్, బ్రౌన్ బ్రెడ్ వాడాలి. హోల్‌మల్టీగ్రెయిన్‌తో తయారైన పిండితో చపాతీలు తీసుకోవాలి. మీగడ గల పాలకు బదులు వెన్న తీసిన పాలు, వెన్న తక్కువగా ఉండే పాలు వాడాలి. మాంసాహారులు మటన్‌కు బదులు చేపలు, సముద్ర ఆహారాన్ని తీసుకోవాలి. చికెన్‌ను చర్మం తొలగించి తినడం మంచిది. గుడ్డులో తెల్లసొన మాత్రం తీసుకోవాలి. మొలకెత్తే విత్తనాలు, నట్స్, పండ్లరసాలు తీసుకోవాలి. చిరుతిండ్లకు బదులు పండ్లు, తక్కువ మోతాదులో పల్లీలు, జీడిపప్పు, బాదం, పిస్తా వంటి నట్స్ తినాలి. నూనె తగ్గించాలి. ప్రతిరోజూ కూరగాయలు పండ్లు తినాలి. కూల్‌డ్రింక్స్ వాడకూడదు. తినేముందు, దాని అవసరం ఎంత ఉందో ఆలోచించి అంత మేరకే తినాలి. ఆహారం తినేముందు ఒకటి లేక రెండు గ్లాసులు మంచినీళ్లు తాగాలి. తక్కువ తినాలి. నెమ్మదిగా, బాగా నమిలి తినాలి. కడుపు పూర్తిగా నిండేదాక తినకూడదు. భోజనానికి చిన్న ప్లేటు వాడాలి. వీలైనంతవరకు ఇంట్లో చేసిన ఆహారాన్ని తినాలి. హోటల్ ఫుడ్స్‌లో నెలు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. మార్కెట్‌లో ఆహారపదార్థాలు కొనేటప్పుడు వాటిపైన ఉండే లేబుల్స్‌ను గమనించాలి. అందులోని క్యాలరీలు, ఆహార సమాచారాన్ని తెలుసుకోవాలి. స్నేహితులకు, బంధువులకు స్వీట్లు బదులు పండ్లు, నట్స్‌ను బహుకరించాలి. బి.ఎమ్.ఐ ఆధారంగా నిర్ధారణ చేసే స్థూలకాయ వర్గాలు విదేశీయులతో పోల్చి చూస్తే భారతీయులలో కాస్త తక్కువగానే ఉంటాయి. మన శరీరంలో కొవ్వు శాతం ఎక్కువ కండరాల పరిమాణం తక్కువ. అందుకే మన బి.ఎమ్.ఐ తక్కువగా ఉన్నప్పటికీ వైద్యపరమైన సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువ. స్థూలకాయులు శరీర బరువు తగ్గుతుంటే ఎడిపోస్ కణాలలోని కొవ్వు పరిమాణం తగ్గి ఆ కణాల సైజు కూడా తగ్గుతుంది. కానీ ఆ కణాల సంఖ్య మాత్రం తగ్గదనే విషయం గుర్తుంచుకోవాలి. స్థూలకాయంలో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా ద్వితీయ స్థానంలో, మన దేశం మూడవస్థానంలో ఉన్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఆరోగ్యం సుఖపెడితే, స్థూలకాయం వలన కలిగే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని పరిమితంగా ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది.

- టి.శాంతాభాస్కర్

అనాస కట్‌లెట్

కావలసిన పదార్థాలు

బొంబాయి రవ్వ-కప్పు
అనాసముక్కలు-కప్పు
పంచదార-రెండు కప్పులు
జీడిపప్పు, బాదంపప్పు-రెండు కలిపి అరకప్పు
నెయ్యి-మూడు టేబుల్‌స్పూన్లు

తయారుచేసే విధానం

ముందుగా మందపాటి పాత్రలో నెయ్యి వేడిచేసి బొంబాయిరవ్వను వేయించాలి. గుప్పెడు జీడిపప్పు, బాదంపప్పు వేయించి తీసిపెట్టుకోవాలి. ఇదేపాత్రలో రెండు కప్పుల నీళ్లు వేసి పంచదార పాకం పెట్టాలి.
ఇప్పుడు అనాస ముక్కలను గుజ్జుగా చేసి పంచదార పాకంలో వేసి ఉడకనివ్వాలి. ఐదు నిమిషాలకు కాస్త దగ్గరపడుతుంది. ఇప్పుడు బొంబాయిరవ్వ మరికొంచెం నెయ్యి జీడిపప్పు, బాదం పలుకులు, యాల కులపొడి చేర్చాలి. మంట తగ్గించి దగ్గరగా వచ్చేంత వరకు ఉడికించాలి. మిశ్రమం గట్టిపడ్డాక నెయ్యి రాసిన వెడల్పాటి ప్లేటులోకి మార్చి డైమండ్ ఆకృతిలో కోయాలి. అయితే ఇదొక కట్‌లెట్‌గా తయారవుతుంది. బాదం ముక్కలను పైన అద్దుకుంటున్నారు. ❐



పరిమళాలతో ప్రమాదమే?

సువాసనలు వెదజల్లే పెర్‌ఫ్యూమ్‌లను చాలా మంది ఇష్టపడుతుంటారు. అయితే ఘాటైన పెర్‌ఫ్యూమ్‌లను ఎక్కువ మోతాదుల్లో వాడే వారిలో డిప్రెషన్ లక్షణాలు కనిపించినట్టు పరిశోధనల్లో తేలింది.

వీరిలో డిప్రెషన్ లక్షణాలు నిదానంగా పెరగడమే కాకుండా తరువాత కాలంలో వీరికి వాసన తెలుసుకునే జ్ఞానం మొద్దుబారిపోయే ప్రమాదం కూడా ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, డిప్రెషన్‌కి వాసన తెలుసుకునే సామర్థ్యానికి మరొకరకంగా కూడా సంబంధం ఉంది.

ఎక్కువకాలం పాటు డిప్రెషన్‌లో ఉంటే మహిళల్లో వాసన తెలుసుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. ఈ పరిస్థితి కారణంగా వారు మరింత ఎక్కువ మోతాదుల్లో పెర్‌ఫ్యూమ్‌లను వినియోగించడం అవి మళ్లీ డిప్రెషన్‌కి కారణం కావటం-దీనిని ఒక వలయంగా వర్ణిస్తున్నారు పరిశోధకులు. ❐



మీ జీవనశైలే మీకు రక్ష

పెద్దలు డబ్బులివ్వకపోయినా జబ్బులిచ్చిపోతారన్న సామెత ఒకటుంది. వంశపారంపర్యంగా సంక్రమించే జబ్బులు చాలా ఉన్నాయి. ఆయా వ్యాధులకు వంశపారంపర్యంగా వచ్చే లక్షణం ఉంటే ముందు నుండే ఆ వ్యాధి విషయంలో అతిజాగ్రత్తగా ఉండండి.

◆ పొల్యూషన్ లేని ప్రాంతంలో నివసించటానికి ప్రయత్నించండి. త్రాగునీటి విషయంలో అమిత జాగ్రత్తగా ఉండాలి. కాలుష్యనీరు,కాలుష్య వాతావరణం మన ఆయుష్షుని బాగా కృంగదీస్తుంది. రకరకాల వ్యాధుల్ని మనకు అంటకడతాయి.

◆ మీ ఆలోచనలు సమస్యలపై కేంద్రీకృతం కాకూడదు. ఆ సమస్యలకు పరిష్కారం ఏమిటన్నదే మీరు ఎప్పుడూ ఆలోచించాలి. పాజిటివ్ ఆలో చించేవారు ఆయుష్షు మరో పదేళ్ళు పెరుగుతుందని పరిశోధనలో వెల్లడించారు. జీవితంలో జయాపజయాలను స్పోర్టివ్‌గా తీసుకోవాలి. ఎదురుదెబ్బల్ని అనుభవాలుగా మలచుకోవాలి. భవిష్యత్ గురించి చింతించినా ఒరిగేది జరిగేది శూన్యం.

◆ తక్కువ మోతాదులో ఆహారం తీసుకోవాలి. ఈ ఆహారం మనకు చక్కని పోషకవిలువల్ని అందించాలి. పండ్లు, కూరగాయలు నిత్యం తినేవార్ని ఎన్నో రకాల డీజనరేటివ్ వ్యాధుల నుండి కాపాడుతాయని వైద్యపరిశోధనలు వెల్లడించాయి. నిత్యం మీరు తినే ఆహారంతో పాటుగా పెరుగు, ఉసిరి, మొలకెత్తిన విత్తనాలు, యాపిల్, తేనె, బాదంపప్పు, సోయాబీన్స్, నిమ్మకాయ, వెల్లుల్లి, నీరుల్లి, టమాట, విధిగా ఉండేలా జాగ్రత్తపడండి.

◆ లిఫ్ట్ ఉన్నా లేకున్నా మెట్లు ఎక్కే అవకాశం వస్తే కష్టం అనిపించినా కాస్తంత ఆయాసం వచ్చినా మెట్టెక్కెందుకే ప్రయత్నించండి. ఒక గంట మీరు నడిస్తే ఎన్ని కేలరీలు ఖర్చవుతాయో 15నిమిషాలు మెట్లెక్కి దిగితే అన్ని కేలరీలు ఖర్చవుతాయి. ఈ వ్యాయామం మీ హార్టకు ఎంతో ఆరోగ్యదాయకం.

◆ మీరు ఎంత బిజీగున్నా మీ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయకండి. కుటుంబంతో సాన్నిహిత్యంగా ఉండండి. మీ కుటుంబ సభ్యులతో నిత్యం ఎంతో కొంత సమయం గడపండి. గడిపినంత సేపూ వారికి ఆనందాన్ని పంచి ఇవ్వండి. మిమ్మల్ని అభిమానించే వారితో, మిత్రులతో ప్రతిరోజూ ఎంతో కొంత సమయం గడపండి.

◆ బ్రేక్‌ఫాస్ట్‌ను అశ్రద్ధ చేయకండి. రెగ్యులర్‌గా బ్రేక్‌ఫాస్ట్ చేసేవారిలో 44% ఒబేసిటీ, ఓవర్‌వెయిట్ లేకపోవడం, 41% మందిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ డెవలప్ కాకపోడాన్ని పరిశోధకులు వెల్లడించారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరిగిందంటే ఆ వ్యక్తి మధుమేహంతో బాధపడక తప్పదు.

◆ ప్రతిరోజూ ప్రశాంతంగా మీకు నచ్చిన మీరు మెచ్చిన సాహిత్యంతో కూడిన ఓ పుస్తకం ఓ అరగంట చదవండి అది మీ హార్ట్‌రేట్‌ను తగ్గిస్తుంది. తత్ఫలితంగా గుండెకు మంచి ప్రశాంతత లభిస్తుంది. అది ఆయుష్ వర్ధకంగా పనిచేస్తుంది. మనసుకు నచ్చే రీడింగ్ స్ట్రెస్ నుండి దూరం చేస్తుంది.

◆ రోజుకు 3లీటర్ల నీరు మీరు దప్పిక అయినా కాకున్నా, మీ నోరుమండినా మండకున్నా విధిగా త్రాగండి. ఈ ఒక్క అలవాటు మీకు హార్ట్ డిసీజెస్ సంభవించే అవకాశాన్ని 60% తగ్గిస్తుందని తెలియవచ్చింది. వారానికి రెండు రోజులయినా ఫిష్ తినాలి. ఒకవేళ మీరు స్ట్రిక్ట్ వెజిటేరియన్ అయితే మీ డాక్టర్ సూచన మేరఫిష్ ఆయిల్స్ వారానికి రెండుసార్లయినా ఉపయోగించండి. వైద్యుని సలహా లేకుండా మీ ఇష్టాను సారం మందులుకొని వాడకండి. మీ

మోర్నింగ్ వాక్ అయిపోయాక 90 నిముషాలలోపు విధిగా బ్రేక్‌ఫాస్ట్ చేయండి.

◆ ఇంటిని, వంటింటిని, సింక్స్, టాయ్‌లెట్స్, బాత్‌రూమ్స్ వీటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే అంత మంచిది. యాంటీ బ్యాక్టీరియల్ క్లీనింగ్ లిక్విడ్స్ ఉపయోగించి ఇంటిని పరిశుభ్రం చేయండి. డస్ట్‌లేకుండా చూడండి. వాక్యూమ్ క్లీనర్ ఉపయోగించండి. ఆస్మా, ఎలర్జీ, బ్రాంకైటిస్ వంటి వ్యాధులకు ఇంట్లో పేరుకున్న దుమ్మూధూళే కారణం.

◆ భగవంతుని పట్ల విశ్వాసంతో ఉన్నవాళ్ళు, ప్రార్థనలు, పూజలు, భోజనలు, ఆరాధనలు చేసేవారు, మతపరమైన విశ్వాసాలు గలవారు ఇవి లేనివారికన్నా ఎక్కువకాలం ఆరోగ్యవంతంగా జీవించినట్లు తెలుస్తుంది. ప్రార్థన మనిషి జీవితానికి ఆరోగ్యవంతమైన మానసిక వ్యాయామం.

◆ మీకోపం మీ ఆరోగ్యానికి మాత్రం కావాలసినంత హాని చేస్తుంది. మీ ఆయుష్షును హరిస్తుంది. కోపంగా చెప్పాలనుకున్నదేదో ప్రశాంతంగానే చెప్పండి అంటారు సైంటిస్ట్‌లు. డీప్ బ్రీతింగ్ చేయండి. ప్రాణాయామం చేయండి. నవ్వు మన రోగనిరోధకశక్తిని బలోపేతం చేస్తుంది.

◆ పెద్ద వయసువారు శరీరానికి అవసరం అయిన కెలరీలను సాలిడ్ డైట్‌రూపంలో లేదా లిక్విడ్ డైట్ రూపంలో అంటే జ్యూస్‌లు, జావలు ఇలాంటివి అధికంగా తీసుకుంటే అవి త్వరగా జీర్ణం అవుతాయి. వయసు పెరిగే కొద్దీ సాలిడ్ ఫుడ్ తగ్గించి లిక్విడ్ ఫుడ్‌ను పెంచుకోండి.



◆ మీ వయసు 45దాటాక వైద్యుని సలహా మేర విటమిన్‌డి సప్లిమెంట్స్ తీసుకోవడం ఉత్తమం. కాల్షియం బాటలో అబ్జార్బ్ అయ్యి ఆస్టియోపోరోసిస్ అన్న ఎముకలకు సంబంధించిన వ్యాధి రాకుండా ఉండాలంటే విటమిన్‌డి అత్యవసరం. ఆహారాలలో ఏ ఆహారం అయినా మీకు అలర్జీ ఉంటే...ఎట్టి పరిస్థితులలో ఆ ఆహారం తీసుకోకండి. జీర్ణపరంగా ఇబ్బందులుంటే ప్రతిసారీ భోజనానంతరం ఒక గ్లాస్ వేడినీరు తాగడం అలవరుచుకోండి. ❐

పరోపకారం

ఆధ్యాత్మికం

పరోపకారమే పరమాత్మకు అత్యంత ఇష్టమైన కార్యం. అన్ని జీవరాశుల్లో ఆత్మరూపంలో ఉన్నది పరమాత్మే. కనుక పరులకు ఉపకారం చెయ్యటం పరమాత్మకు ఉపకారం చెయ్యటమే. సర్వభూత దయ కలిగినవారు పరమాత్మకు ప్రీతిపాత్రులు కాగలరు. అందుకే "పరోపకారాయార్థం మిదం శరీరమ్" అన్నారు శాస్త్రకారులు. పరులకు ఉపయోగపడటానికే ఈ శరీరం భగవంతుడు మనకు ఇచ్చాడు. అపకారం చెయ్యటానికి కాదు. అపకారం చెయ్యటం మాయకు ఇష్టం. చెడు తలంపు గలవారు మాయా వర్గానికి చెందినవారు. వారికి మోక్షం ఉండదు. నిరంతరం జన్మలు ఎత్తుతూ ఏడుస్తూ కర్మను అనుభవించవలసిందే. శరీర మాధ్యమం ఖలు ధర్మ సాధనమ్ శరీరమనే ఈ పరికరం ధర్మం చెయ్యటానికే పుట్టింది కాని ఇతరులకు రుణపడటానికి కాదు. రుణగ్రస్తులు మళ్లీ ఈ జగతికి రావలసిందే. కనుక ఎవరి ఆస్తిని, అంతస్థులను అపహరించరాదు.

ఒకరికి ఏది ఇచ్చినా అది పదింతలుగా మనకు వస్తుంది. ఆ సిద్ధాంతం సృష్టిలోనే ఉంది. ఉదాహరణకు బస్తా ధాన్యం దున్ని పొలంలో వేస్తే బస్తాల కొద్దీ ధాన్యం పట్టుకుపోవచ్చు. బస్తా ధాన్యం ఎందుకు పొలంలో వెయ్యాలి అనుకునే వారికి పిడికెడు ధాన్యం కూడా పుట్టవు. కొద్దినీరు ఆవిరిగా మారితేనే కుంభవృష్టిగా వర్షం కురుస్తుంది.

కనుక పిసినారితనం పనికి రాదు. పిసినారి తాను సుఖపడడు. ప్రపంచానికి ఉపయోగ పడడు. గడ్డివాము వద్ద కుక్క పద్ధతి. కనుక లోభగుణం అత్యంత వినాశకరమైనది అన్నారు శ్రీకృష్ణ భగవానుడు. నదులు, ఫల వృక్షాలు మొదలైనవి పరులకోసమే జీవించి తమ జీవితాలను ధన్యం చేసుకొంటున్నవి. కాని అవి తమ సేవకు ఫలితాన్ని ఆశించటం లేదు. మనిషి ఫలితం లేకుండా ఏ పని చెయ్యడు. మనిషి తన జీవితం హాయిగా సాగిపోవటానికి గల ఆస్తి చాలు మిగతాది ప్రాణాంతకం. ఆస్తి కొరకు తనవారే హత్యలు చేస్తున్న సంఘటనలు మనము ఎన్నో లోకంలో నిత్యమూ చూస్తూనే ఉన్నాం. అధికమైన ఉప్పు నీరు ఎంత ఉన్నా ప్రాణాంతకం. ప్రాణాన్ని నిలిపే మంచినీరు గుక్కెడు చాలు.

పురాణాలను పరిశీలించినట్లు అయితే కర్ణుడు లేని భారతమా? అన్నారు. కృష్ణునికి కూడా రాని పేరు కర్ణునికి వచ్చింది అంటే అతని దానగుణమే! తన కుమారుడు అర్జునుడు కర్ణుని చేతిలో చనిపోతాడని తెలుసుకొన్న ఇంద్రుడు కపట బ్రాహ్మణ వేషములో కర్ణుని కవచ కుండలాలను దొంగిలించటానికి వస్తున్నాడని తెలుసుకున్న సూర్యుడు తన కుమారుడు కర్ణుడికి ఈ విషయం తెలుపగా "నాన్నా ఈ శరీరాలు శాశ్వతం కాదు. దానగుణమే శాశ్వతమైనది.

స్వర్గానికి అధిపతి ఇంద్రుని చెయ్యి కింద ఉండగా నా చెయ్యి పైన ఉండడం నీకు గౌరవం కాదా" అని తండ్రిని అనునయించి చురకత్తితో రక్తం ఒడుతుండగా తన కవచ కుండలాలను కోసి ఇంద్రుని చేతిలో ఉంచిన కర్ణుని దానగుణం, పరోపకార గుణం ఏ యుగంలో అయినా స్ఫూర్తిదాయకమే. ఇలాంటి వారు చరిత్రలో ఎంతోమంది ఉన్నారు. శిబి, బలి లాంటి రాక్షసులు కూడా తమ పరోపకార గుణంతో శాశ్వతకీర్తిని పొంది అమరులైనారు. ఈ శరీరాలు అశాశ్వతాలు. మనం చనిపోయాక మన వెంట వచ్చునది మనం చేసే ధర్మం, పరోపకారమే. లోకం మెప్పు గురించి చేసే దాంభిక దానాల వలన ఫలితం ఏమీ ఉండదు. ఎవరికీ మనం రుణపడి ఉండకూడదు. అలా రుణపడి ఉంటే వచ్చే జన్మలో నైనా తీర్చవలసి వస్తుంది. అందరం పరమాత్మ బిడ్డలమే. దాతృత్వానికి కులం, మతం మొదలైనవి అడ్డు రావు. దానికి కావలసింది విశ్వప్రేమ. పుణ్యం అంటే ఏమిటంటే పరోపకారాయ పుణ్యాయ, పాపాయ పరపీడనమ్. పరులు ఉపకారం చెయ్యటమే పుణం, అపకారం చెయ్యటమే పాపం. పుణ్యం జన్మను సార్థకం చేసి మరలా పుట్టకుండా పరమాత్మలో చేరుస్తుంది. పాపం అనేక జన్మలు ఎత్తించి కర్మఫలాన్ని అనుభవింప చేస్తుంది.

- రాగోలు శంకరరావు

ఒత్తయిన కేశాలకు...



నల్లటి ఒత్తయిన జుట్టు అంటే ఇష్టపడని ఆడవాళ్లుంటారా? కానీ నేటి మహిళలు ఇంటా, బయటపని ఒత్తిడి, ఉరుకులు పరుగులతో కేశాల పట్ల శ్రద్ధ తీసుకోవడానికి తీరిక లేకుండా పోతోంది. దీంతో జుట్టు పలచనవడం, విపరీతంగా రాలిపోవడం ఇంకా చిన్న వయసులో నెరవడం లాంటి సమస్య లను ఎదుర్కొంటున్నారు. మిగతా ఆడవాళ్లతో పోలిస్తే ఉద్యోగినులే ఎక్కువగా ఈ సమస్యల బారిన పడుతున్నారు. వృత్తిలో పోటీ, కుటుంబ భారం, లేదా ప్రిమన్స్ట్రువల్ సిండ్రోమ్ ఇలా ఎన్నో కారణాలు. ముఖ్యంగా ప్రి మెన్స్ట్రువల్ సిండ్రోమ్‌తో బాధపడే వారిలో ఈ సమస్యలు చాలా ఎక్కువగా కనిపిస్తాయి. వెంట్రుకలు జిడ్డుగా మారడం ఇంకా చుండ్రులాంటి సమస్యల కారణంగా వెంట్రుకలు రాలిపోతుంటాయి.

పని ఒత్తిడి ఇంకా తీరికలేకపోవడంతో ఆహారంపై శ్రద్ధచూపరు. జంక్‌ఫుడ్‌లతో బరువు పెరుగుతారే కానీ కావలసిన పోషకతత్వాలు లభించవు. దీనితో రక్తహీనతకు గురవుతుంటారు. ఫలితంగా జుట్టు రాలిపోవడం, నెరవడం లాంటివి జరుగుతాయి.

◆ వీలైనంత మటుకు ప్రతిరోజు తలస్నానం చేయాలి. అలాగే రాత్రిపూట నూనె పట్టించి కుదుళ్ల నుంచి మసాజ్ చేయాలి. హెయిర్ డ్రయ్యర్‌ను వాడకుండా అలానే గాలికి ఆరనివ్వాలి. ఇవేకాక ఇంకా కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

◆ ముఖ్యంగా జంక్‌ఫుడ్ మానేయాలి. పుష్టికరమైన ఆహారంతో ఆరోగ్యవంతమైన జుట్టు మీ స్వంతమవుతుంది. ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారంలో తీసుకోవాలి.

హడావుడిగా ఎపుడూ భోంచేయకూడదు. బ్రేక్‌ఫాస్ట్‌కు 15 నిమిషాలు, లంచ్‌కు కనీసం అరగంట కేటాయించాలి.

ఏం తింటామనేదే కాదు ఎలా తింటామనేది కూడా ముఖ్యమే! తినేటపుడు ఆఫీసు విషయాలను గురించి మాట్లాడకుండా ప్రశాంతంగా తినండి. లేదా హాయిగా ఏ మాగ్యజైన్ చదువుతూనో, ఫ్రెండ్స్‌తో కబుర్లుచెపుతూనో తినండి.

◆ మీరు తీసుకునే ఆహారంలో అన్ని పోషకతత్వాలున్నాయో లేదో చూసుకోండి. అలాగే రోజుకు కనీసం 7గంటలకైనా నిద్రపోవాలి.

◆ ఇవేకాక మనసు ప్రశాంతంగా ఉంచుకోండి.

అపుడపుడు మీ మొబైల్ స్విచ్ ఆఫ్‌చేసి కాసేపు హాయిగా రిలాక్స్ అవ్వండి. అలాగే ఒత్తిడిని నివారించు కోవడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ❐

వార్తాఫలం

మేషం: వృత్తివ్యాపారాల్లో ధన లాభాలను పొందుతారు. ఉద్యోగమునందు ప్రమోషన్స్‌కు అవకాశం. ప్రయాణాలు చేస్తారు. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు. రాజకీయ నాయకులతో మిత్రత్వం ఏర్పడుతుంది.

వృషభం: దూరప్రాంత గమనం, శత్రువుపై విజయాన్ని పొందుతారు. వృత్తియందు ధనవ్యయం చేస్తారు. వ్యయాలలో సమతుల్యతను సాధించడానికి కసరత్తును ప్రారంభిస్తారు. కాకతాళీయ పరిచయాలు లాభిస్తాయి. ఉద్యోగ వ్యాపారోన్నతి సూచన.

మిథునం: వృత్తివ్యాపారాల్లో ధనలాభాలు, సామాన్య ఫలాలను అనుభవిస్తారు. గౌరవమర్యాదలను పొందగలరు. కార్యక్రమాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. గృహ అవసరాలపైన దృష్టిని సారిస్తారు. అదృష్టానికి మించిందిలేదని దృఢంగా నిశ్చయించుకుంటారు.

కర్కాటకం: ధనవ్యయం చేస్తారు. అనుకున్నది సాధించలేకపోవుట మిమ్మల్ని బాధిస్తుంది. దుస్సంఘటనలకు అవకాశం. వృత్తి వ్యాపారాలపరంగా మరింతగా అభివృద్ధిని సాధించడానికి నిపుణులతో చర్చలు సాగిస్తారు. శుభవార్తలను వింటారు.

సింహం: పుణ్యకార్య విలాసములు, సుఖ సౌఖ్యములు. శారీరక, మానసిక శ్రమలకు గురవుతారు. శత్రువర్గానికి సంబంధించిన కీలకమైన రహస్యాలు తెలిసివస్తాయి. క్రయవిక్రయాలలో మధ్యవర్తిత్వానికి తావివ్వకండి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

కన్య: బంధుమిత్ర సుఖ జీవనం, శుభకార్యములు. భూములకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. పార్ట్‌టైం జాబ్ వర్క్‌లను సంపాదించుకోగలుగుతారు. దేశరాజకీయాలు, సామాజిక అంశాలు ఆలోచింపచేస్తాయి.

తుల: సామాన్య వ్యాపారం, శత్రువులచే సమస్యలకు అవకాశం. దూర ప్రాంత గమనం, శత్రువులపై విజయాన్ని పొందుతారు. కార్యాలయాలలో మరింత అనుకూలతను సాధించుకోగలుగతారు. తగినంత నిద్ర, సమయానికి ఆహారం తీసుకుంటారు.

వృశ్చికం: కార్యసాధన, సామాన్య ధనలాభాలను పొందుతారు. సుఖం. అధికార సందర్శనాలు చేస్తారు. సందర్భాన్ని బట్టి అభిప్రాయాలు మార్చుకుంటూ పనులను చక్కదిద్దుకోగలుగుతారు. అన్నింటా మీ ఆధిక్యతను ప్రదర్శించాలని ఉవ్విళ్లూరుతారు.

ధనుస్సు: ఉద్యోగులకు సుఖం, వ్యవహార జయం. కోర్టు వ్యవహారాలు చికాకు పరుస్తాయి. సమస్యలకు అవకాశం. సంగీత వాయిద్యాలను కొనుగోలు చేసే సూచనలు. జీవిత భాగస్వామి సలహాలను, సంప్రదింపులను పాటిస్తారు.

మకరం: శుభకార్య ప్రాప్తి, ధనప్రాప్తి, గౌరవ మర్యాదలు. శారీరక బాధలకు అవకాశం. అవివాహితులకు వివాహయోగ సూచన. ఆరోగ్యపరంగా స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. నూతన కార్యక్రమాలను వాయిదా వేస్తారు.

కుంభం: గౌరవ మర్యాదలు, పుణ్యక్షేత్ర ప్రయాణాలు. అనుకోని ప్రమాదాలకు అవకాశం. హోదాలు, పదవులలో కలిగిన వారితో చెలిమి ఏర్పడుతుంది. ఆర్థికస్థితిగతులు అనుకూలంగా ఉంటాయి. యోగా వంటివి అమితంగా ఆకర్షిస్తాయి.

మీనం: నిందారోపణలు అనుభవిస్తారు. మనోచింతన. అచంచలమైన కృషి పట్టుదల వలన కార్య సాఫల్యత ఏర్పడుతుంది. ప్రశాంతంగా ఉంటారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



పరిశ్రమకు తలవంపులు తెచ్చేలా లేఖ ఏంటి?



రామ్‌గోపాల్ వర్మ.. మరోసారి తనదైనశైలిలో స్పందించారు.. టాలీవుడ్‌ని కుదిపేస్తునన డ్రగ్స్ కేసు విషయంలో ఆయన తాజాగా స్పందించారు..ఈ కేసు విషయమై ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పిన ఫిలిం ఛాంబర్‌కుఘాటుగా లేఖ రాశారు.. సినీ పరిశ్రమ సిగ్గు పడాల్సిన విషయం డ్రగ్స్‌స్కాండల్ కాదని,, ఈ వ్యవహారానికి సింబంధించిన ఫిలిం ఛాంబర్ తెలుగు పరిశ్రమకు తలవంపులు తెచ్చేలా బహిరంగ లేఖ ద్వారా అవసరం లేని క్షమాపణ చెప్పేలా ఉన్న విధానమే సిగ్గు పడాల్సిన విషయం అని అన్నారు. అధికారుల నుంచి నోటీసులు అందుకుని విచారణకు హాజరైన వారిలో ఎవరూకూడ తాము తప్పు చేశామని బహిరంగంగా చెప్పలేదని, అలాగే అధికారులు కూడ వాళ్ల తప్పు నిరూపించబడినట్టు చెప్పలేదని, ఈ రెండూ జరగనపుడు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు ఎందుకు క్షమాపణ చెప్పారంటూ ప్రశ్నించారు.. కొంతమంది చేసిన పొరబాట్లకు పరిశ్రమ తలదించుకోవాల్సి రావటం బాధాకరం అంటూ ఫిలిం ఛాంబర్ వ్యాఖ్యానించటం ఏంటని , ఇక్కడ పొరబాట్లుచేసినట్టు మీకుఎవరు చెప్పారని వర్మ ప్రశ్నించారు.. అసలుపరిశ్రమకు చెందిన వ్యక్తులుచేసిన నేరమేంటో ..దానికి ఆధారాలేంటో చూపించకుండా ఏదో మహానేరం చేసినట్టు కలరింగ్ ఇచ్చిన అధికారులపై ఆగ్రహించాల్సింది పోయి ..ఇప్పటికే నేరం రుజువైనట్టుగా క్షమాపణ లేఖ రాయటంలో అర్థమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇదిలా ఉండగా, నోటీసులందుకుని విచారణకు హాజరైన వాళ్లందరూ తమ ఆవేదనను వెళ్లగక్కుతూతన లాగే బహిరంగ లేఖలు రాయాలని ఆయన పిలుపునివ్వటం విశేషం.



భారీ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్

'బాహుబలి' తర్వాత తెలుగు పరిశ్రమలో సినిమాలో తీసే విధానం , ప్రేక్షకులు సినిమాను చూసే విధానం రెండూమారిపోయాయి.. నిర్మాతలు తీస్తే విజువల్ ఎఫెక్ట్స్‌తో భారీ సినిమాలను తీయాలని అనుకుంటూ ఉండగా,, ఆడియన్స్ చూస్తే బాహుబలి లాంటి సినిమాలను చూడాలను కుంటున్నారు.. ప్రస్తుతం ఈ బాటలోనే విక్టరీ వెంకటేష్ సినిమాకు బాటలుపడుతున్నాయి.. నూతన దర్శకుడు ఒకరు చెప్పిన కథ నచ్చటంతో ప్రస్తుతం సురేష్ ప్రొడక్షన్స్ ఆ సినిమాపై వర్క్ చేస్తోంది. థ్రిల్లర్ జానర్లో ఉండనున్న ఈసినిమా యానిమల్ బేస్డ్ మూవీగా ఉంటుం దని, అందులో భారీ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని సురేష్‌బాబు ఒక ప్రెస్‌మీట్‌లో తెలిపారు.. గత నాలుగైదు నెలలుగా ఆ ప్రాజెక్టు మీద పనిచేస్తున్నామని, కానీ సినిమాను ఎలా తీయాలనే పూర్తిక్లారిటీ రాలేదని, అందుకు కారణం తనకు విజువల్ ఎఫెక్ట్స్ మీద పూర్తి అవగాహన లెకపోవటమేనని , ఒకసారి ఐడియా వచ్చాక చేస్తానని, అలాగే వెంకటేష్ , రానాలతో కలిసి భారీ సినిమాలే చేస్తానని ఆయన అన్నారు.

'లవ' పూర్తి భిన్నంగా

'జై లవకుశ' చిత్రంలోని యంగ్ టైగర్ ఎన్టీఆర్ చేస్తున్న మూడు పాత్రల్లో రెండవది అయిన 'లవ' కు సంబంధించిన ఫస్ట్‌లుక్ సోమవారంసాయంత్రం విడుదలైంది... మొదట నెగెటివ్ షేడ్స్ ఉన్న 'జై' లుక్‌ను చూసి ఎంతగానో ఇంప్రెస్ అయిన అభిమానులు ఈ 'లవ' లుక్‌నుచూసి కూడ అంతే ఎగ్జైట్ అవుతున్నారు.. అలాగే జై, లవ పాత్రల లుక్ విషయంలోనే ఇంత భిన్నత్వం చూపించిన ఎన్టీఆర్ సినిమాలోని నటనలో ఇంకెంత వేరియేషన్ చూపిస్తారో అని ఇప్పటి నుంచే అంచనాలు పెంచేసుకుంటున్నారు. ఈ పాత్ర తాలూకు టీజర్ కూడ త్వరలోనే రిలీజ్‌కానుంది.. ఆ తర్వాత మూడవ పాత్ర 'కుశ' లుక్ కూడ రిలీజ్ కానుంది.. దర్శకుడు బాబీ డైరెక్టుచేస్తున్న ఈచిత్రాన్ని సెప్టెంబర్ 21న రిలీజ్ చేయనున్నారు.. దేవిశ్రీ సంగీతం అందిస్తున్న ఈసినిమాలో నివేతా థామస్, రాశిఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.



నాకు మాత్రం ఆయనే స్ఫూర్తి

దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత హీరో నితిన్ 'లై' చిత్రంతో ఈ శుక్రవారం మన ముందుకు రాబోతున్నారు.. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు..

అ. ఆ తర్వాత ఇంత గ్యాప్ ఎందుకొచ్చింది?

అ..ఆ హిట్ తర్వాత నేను 2 నెలలు ఏం ఆలోచించలేకపోయాను.. ఆ తర్వాత ఎలాంటి సినిమా చేయాలో అర్థంకాలేదు.. దీంతో నా గురువు త్రివిక్రమ్‌ను సలహా అడిగాను. ఆయన నా ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసి , మార్కెట్ స్థాయిని అలాగే నిలబెట్టే సినిమా చేయమన్నాను.. అపుడే హను 'లై' స్క్రిప్టుతో వచ్చాడు.. ఆ తర్వాత అన్నీవాటంతట అవే జరిగిపోయాయి.

అసలు ఈ 'లై' దేని గురించి?

ఈ ఈ థీమ్ చాలా ఆసక్తికంగా ఉంటుంది.. దాన్నిచెప్పటం కూడ స్టైలిష్‌గా చెప్పారు.. అర్జున్‌కి, నాకు మధ్య గొడవ బాగుంటుంది.. ఇందులోనూ యుఎస్‌లో సెటిలవ్వాలని ప్రయత్నించే కుర్రాడి లా కన్పిస్తాను. నేను యుఎస్ వెళ్లాక ఎలాంటి సమస్యల్లో ఇరుక్కున్నాను. అనేదే సినిమా.

ఎందుకు యుఎస్ బ్యాక్‌డ్రాప్‌ను ఎంచుకుని ఎక్కువ ఖర్చుపెట్టారు?

ఇప్పటికే నా రెండు సినిమాలను యూరప్‌లో చేశాను.. అందుకే ఈసారి యుఎస్‌ను ఎంచుకున్నాం... ఈసినిమా కోసం ఇంతలా ఖర్చుపెట్టిన 14 రీల్స్ నిర్మాతలకి థ్యాంక్స్ చెప్పాలి.. యుఎస్‌లోని బెస్ట్ లొకేషన్ స్‌లో చిత్రీకరించాం.. లాస్ వేగాస్‌లో ఉన్న ఒక కెసినోలో 3 గంటలకు 25 లక్షలు పేచేసి షూట్‌చేశాం.. పెట్టిన ప్రతి పైసా స్క్రీన్ పై కనబడుతుంది.

అర్జున్‌తో పనిచేయటం ఎలా ఉంది?

ఆయనతో శ్రీ ఆంజనేయం, చేశాను.. ఆయన అప్పుడెలా ఉన్నారో ఇపుడూ అలాగేఉన్నారు.. ఇంకా బలంగా తయారయ్యారు.. క్లైమాక్స్‌లో మా ఇద్దరి మధ్య ఫైట్ హైలెట్‌గా ఉంటుంది.. అది ఫ్లై మీద జరుగుతుంది. నాకిప్పటికీ గుర్తు ఆ కఠినమైన పరిస్థితుల్లో వాతావరణంలో , చలిగాలిఓ షూట్ చేయటానికి టీం అంతా కష్టపడ్డాం.

కొత్త హీరోయిన్‌ను ఎందుకు తీసుకున్నారు?

ఈ సినిమాను రెండు నెలలు యుఎస్‌లో షూట్ చేయాలి.. అందుకే ఎక్కువ డేట్స్ కోసం కొత్త అమ్మాయి అయితే ఈజీ అవుతుందని మేఘా ఆకాష్‌ను తీసుకున్నాం.. నా తదుపరి చిత్రంలో కూడ ఆమె హీరోయిన్.

మీ కొత్త లుక్ గురించి?

ఈ సినిమాను స్టార్ట్ చేయటానికి ముందు నేను, హను చాలా రీసెర్చ్ చేశాం. యుఎస్ వెళ్లి మరీ అన్న చూసుకున్నాం.. నా లుక్‌ను కూడ ముందే డిసైడ్ చేసుకున్నాం.. అందరూ చాలా బాగుందని అంటున్నారు.. ఇందులో రెండు భిన్నమైన గెటప్స్‌లో కన్పిస్తాను.

మీ జీవితంపై త్రివిక్రమ్ ప్రభావం ఎంత ఉంది?

ప్రస్తుతం ఆయనే నాకు అన్నీ.. ఆయన అన్నీ తెలిసిన జ్ఞానిలా ఉంటారు.. నా వ్యక్తిగత, సినిమాకు సంబంధించి అన్ని సమస్యల పరిష్కారం కోసం ఆయన దగ్గరకు వెళ్తాను.. కొన్ని రోజు క్రితం కూడ ఒక పర్సనల్ ప్రాబ్లమ్ కోసం ఆయన్ని కలిస్తే మంచి సొల్యూషన్ ఇచ్చారు.

చూస్తుంటే ఈ సినిమాలో కూడ పవన్ రెఫరెన్స్‌ను వాడినట్టున్నారు?

ఆయన సినిమా పట్ల నా ఇష్టాన్ని చూసి అందరూ ఆయన స్టార్‌డమ్ నునేను ఉపయోగించుకుంటున్నాను అన్నారు.. నా వరకు నేను ప్రస్తుతం మంచి పొజిషన్‌లోనేఉన్నాను.. ఆయన పేరు వాడుకోవాల్సిన అవసరం లేదనే అనుకుంటున్నాను.. ఆయన పట్ల అసలు ప్రేమ తగ్గదు.. ఇకపై నా ప్రతి సినిమాలో ఆయన రిఫరెన్స్ ఉంటుంది.. ఆయన నా గురించి ఏమను కుంటారో తెలీదుగానీ నాకు మాత్రం ఆయనే స్ఫూర్తి.

మరో ఫారిన్ బ్యాక్ డ్రాప్‌లో



మెగాహీరో వరుణ్‌తేజ్‌కు పారిన్ బ్యాక్ డ్రాప్ బాగా కలిసొచ్చింది.. యుఎస్ నేపథ్యంలో తెరకెక్కిన ఆయన తాజా చిత్రం 'ఫిదా' అటు ఓవర్సీస్ లోనూ, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒక ఊపు ఊపేస్తోంది.. యుఎస్‌లో 2 మిలియన్ డాలర్లకు చేరువైన ఈచిత్రం వరుణ్‌తేజ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.. ఇక ఆయన చేస్తున్న కొత్త సినిమా కూడ విదేశీ బ్యాక్ డ్రాప్‌లో నడిచే సినిమాగానే ఉంటుందని తెలుస్తోంది.. అయితే ఈసారి లండన్‌లో కథ నడుస్తుంది.. గత నెలాఖరున మొదలైన ఈచిత్రం ఇటీవలనే మొదటి షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. ఇక రెండవ షెడ్యూల్‌ను లండన్‌లో షూట్ చేయనున్నారు.. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి తెల్పిపారు.. అలాగే ఇప్పటి వరకు వచ్చిన ఔట్‌పుట్ గొప్పగా, సంతృప్తికరంగా ఉందని కూడ తెలిపారు.. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రంలో రాశిఖన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.



రూమర్స్ రావటం కొత్తకాదు

కొన్ని రోజులుగా తమిళనాట స్టార్ హీరో శింబు పెళ్లి విషయం హాట్ టాపిక్‌గా మారింది.. బిగ్‌బాస్ షోతో మరింతగా పాపులర్ అయిన ఒక నటిని తాను పెళ్లిచేసుకోవటానికి సిద్ధంగా ఉన్నానని శింబు పేరిట ఉన్న ఒక ఫేక్ ట్విట్టర్ అకౌంట్ నుంచి ట్వీట్స్ వెలువడ్డాయి.. అవి కాస్తా పెద్ద హంగామానే చేశాయి.. దీంతో స్వయంగా శింబు స్పందించాల్సి వచ్చింది.. శింబు క్లారిటీ ఇస్తూ 'ఇదెవరో కావాలని క్రియేట్ చేసిన తప్పుడు ప్రచారం.. తనపై ఇలాంటి రూమర్స్ రావటం కొత్తేమీ కాదు.. అలాంటివి ఎన్నో చూశాను.. అవన్నిఒట్టి పుకార్లు మాత్రమే ఇకపై మీడియా కూడ నా నుండి నిజమైన అకౌంట్స్ నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రచురిం చాలని, ఎవరో కావాలని ప్రచారం చేసే అవాస్తవాలను కాదని మనవి చేసుకుంటున్నాను' అంటూ అన్నారు.

'నాకు మనసున్నది' గీతాలు

సోని టీమ్ సమర్పణలో సాయి హాసిని ప్రొడక్షన్స్ పతాకంపై సుజయ్, తనిష్క్, చంద్రకాంత్ , రష్మీ హీరో హీరోయిన్లుగా సోని ప్రధానపాత్రలో ' నాకు మనసున్నది' అనే ఈచిత్రాన్ని నూతన నిర్మాత, దేవశంకర్‌గౌడ్ నిర్మించగా, రాజశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం ఆడియో వేడుక ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.. ముఖ్య అతిథులుగా ప్రతాని రామకృష్ణగౌడ్ , సాయి వెంకట్ , సినీనటుడు భానుచందర్ , సినీనటి కవిత,



తుమ్మలపల్లి రామ సత్యనారాయణ పాల్గొన్నారు.. ట్రైలర్‌ను ప్రతాని రామకృష్ణగౌడ్ విడుదల చేశారు.. బిగ్‌సిడిని కవిత, సిడిని భానుచందర్ విడుదల చేశారు. రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఈసినిమాలో నటించిన నటీనటులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.. దర్శకుడు రాజశేఖర్ ఈచిత్రాన్ని బాగా చిత్రీకరించా రన్నారు.. సాయి వెంకట్ మాట్లాడుతూ, ట్రైలర్ 'నాకు మనసున్నది' తగ్గట్టుగానే ఈచిత్రాన్ని నిర్మించారన్నారు.. దెయ్యంను మనుషుల్నిప్రేమించటం కొత్త కాన్సెప్ట్ అన్నారు.. ఇంకా ఈచిత్రంలో అప్పారావు, సూర్య, సతీష్, నవ్వుల వినోద్, యర్రంశెట్టి వీరన్న, నట నరసింహ, బేబీ హాసిని, నవ్య, ఐరెస్టెగ్ ప్రసాద్, లక్ష్మి,రాజు తదితరులు నటిస్తున్నారు..



'ప్రతిక్షణం' ప్రీ రిలీజ్ వేడుక

మనీష్‌బాబు, తేజస్విని నాయకా నాయికలుగా తెరకెక్కిన చిత్రం ప్రతిక్షణం.. శ్రీభాగ్యలక్ష్మి మూవీ మేకర్స్ పతాకంపై జి. మల్లికార్జునరెడ్డి నిర్మించగా, నాగేంద్రప్రసాద్ దర్శకత్వం వహించారు.. ఈనెల 18న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.. ఇదే వేదికపై చిత్రం ప్లాటినమ్ డిస్క్ వేడుక జరిపారు.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్ కందుకూరి తుమ్మలపల్లి రామసత్యనారాయణ, చిత్ర నిర్మాత జి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ, ప్రేక్షకులంతాథ్రిల్లయేలా ఈచిత్రం ఉంటుంది.. తప్పకుండా అందరికీ ఈచిత్రం నచ్చుతుందని నమ్మకం ఉందన్నారు.. రఘురాం సంగీ తాన్ని అందించిన ఆడియోకు మంచి స్పందన వచ్చింద న్నారు.. హీరో మనీష్‌బాబు , మల్కాపురం శివకుమార్, తెలంగాణర డ్రగ్ కంట్రోలర్ డైరెక్టర్ అమృతరావు, సాయి వెంకట్, ఎన్.పద్మిని, ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్స్ దేవారెడ్డి, ఓంనాథ్‌రెడ్డి, కళా దర్శకుడు రవిచంద్ర పాల్గొన్నారు.



ఆ ప్రాజెక్టులో చేయటం లేదట

దర్శకుడు సుందర్.సి అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించ తలపెట్టిన 'సంఘమిత్ర' చిత్రానికి ఎవరూ ఊహించని అడ్డంకి వచ్చి పడిన విషయం తెలిసిందే.. ముందు నుంచి అనుకున్నట్టు ఈసినిమాలో శ్రుతిహాసన నటించటం లేదని కొన్ని నెలల క్రితమే తేలిపోయింది.. అప్పటి నుంచి ఆమె స్థానంలో ఎవరెవరో హీరోయిన్ల పేర్ల వినబడ్డా.. హన్సిక పేరు మాత్రం బలంగా విన్పించింది..దీంతో అంతా ఆమె కన్ఫర్మ్ అనుకున్నారు.. కానీ తాజా సమాచారం ప్రకారం ఆమె ఈసినిమాలో నటించటం లేదని ఖచ్చితంగా తేలిపోయింది.. హన్సిక సన్నిహిత వర్గాలు, సంఘమిత్ర ప్రాజెక్టుకు సంబంధించిన వ్యక్తుల ద్వారా ఈవిషయం తెలుస్తోంది.. దీంతో బాహుబలికి సమానమైన ప్రాజెక్టు అని ప్రచారంలో ఉన్న ఈ సినిమాలో మెయిన్ లీడ్ ఎవరు చేస్తారనేదానిపై సస్పెన్స్ ఇంకా అలానే ఉంది.. కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో లాంచ్ జరుపుకున్న ఈచిత్రంలో జయం రవి, ఆర్యలు పలు కీలకపాత్రలు చేస్తుండగా, ఎఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు.

ఇన్వెస్టర్లకు కాసుల వర్షం 'భారత్-22' ఇటిఎఫ్!

ముంబయి, ఆగస్టు 7: భారత్-22పేరుతో కేంద్రప్రభుత్వం ప్రకటించిన కొత్తఎక్ఛేంజి ట్రేడెడ్‌ఫండ్(ఇటిఎఫ్) మరింత లాభదాయకంగా ఉంటుందని ఇన్వెస్టర్ల అంచనా. వీటిలో ఆరువిభాగాలకు చెందిన 22 బ్లూచిప్ కంపెనీలు అందులోను ప్రభుత్వరంగంలోనివి మాత్రమే ఉంటాయి. ఇప్పటికే మార్కెట్‌నిపుణుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఇన్వెస్టర్ల సంపదకు విలువలు అందించేలా ప్రభుత్వరంగ కంపెనీలపై కేంద్రానికి ఉన్న నమ్మకాన్ని ఈ ఇటిఎఫ్ చాటుతోందని చెపుతున్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో వాటా విక్రయానికి ఇటిఎఫ్ ఉపకరిస్తుంది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.72,500 కోట్లు చేరుకునేందుకు మరింతగా ఉపయోగపడుతుందని అంచనా. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి చర్యలకారణంగా పిఎస్‌యు కంపెనీల షేర్లు మళ్లీ ప్రకాశించాయి. అంతేకాదు వీటిరేటింగ్ కూడా అప్‌గ్రేడవుతోంది. దీర్ఘకాలికదృష్టితో పెట్టుబడిపెట్టే ఇన్వెస్టర్లకు భారత్-22 ఎంతో అనువైదని నిపుణులు ఘంటాపథంగా చెపుతున్నారు. ప్రభుత్వం వ్యక్తంచేస్తున్న నమ్మకమే అన్నింటికంటే ముఖ్యమైన అంశం. ప్రభుత్వ పాలసీలు, సంస్కరణలను ప్రభుత్వ సంస్థలు ఎంతవరకూ అందిపుచ్చుకుంటాయో చూడాల్సి ఉంటుంది. సంస్కరణలు, సుపరిపాలన, పెట్టుబడుల ఉపసంహరణపై ప్రస్తుతప్రభుత్వం ఎక్కువ దృష్టిపెట్టింది. అందుకే పిఎస్‌యు కంపెనీలషేర్లు రీ-రేటింగ్ పొందుతున్నాయి. ఇదేదారిలో వెళితే ప్రైవేటైజేషన్, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను అందుకునేందుకు మార్గం సుగమమం అవుతుందని జియోజిత్ ఆర్థికసేవల నిపుణులు చెపుతున్నారు. భారత్ 22 ఇటిఎఫ్‌ను ఏతేదీన ప్రారంభిస్తారన్నది కేంద్రం ప్రకటించలేదు. ఈ ఇటిఎఫ్ మేనేజర్‌గా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి వ్యవహారిస్తుంటే ఏసియా ఇండెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బిఎస్ఇ-ఐఅండ్‌పి)గ్లోబల్ జాయింట్ వెంచర్ సూచీ ప్రొవైడర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నది. సుదీర్ఘకాలంలో కేంద్ర ప్రభుత్వ అజెండా, భారత్ దేశఅభివృద్ధి తీరులను ప్రతిస్పందించేవిధంగా భారత్-22లో విభిన్నరంగాల పోర్టుఫోలియోలు ఉండేటట్లు చర్యలు చేపట్టారు. ఇండెక్స్, సెక్టార్, తక్కువ డైవర్సిఫికేషన్ ఉన్న ఇతర ఇటిఎఫ్‌లతో పోల్చితే భారత్-22 మరింత ఆకర్షణీయంగా ఉందని అంచనా. మెరుగైన ఫలితాలిస్తుందని అంచనా. ఎక్కువగా వైవిధ్యత ఉండటం, సంస్కరణలు ప్రభుత్వ సుపరిపాలన మెరుగవడం ఈ ఫండ్‌ను ఆకర్షణీయంగా మార్చాయని జియోజిత్ ఆర్థికసేవలు సంస్థ వెల్లడించింది. ఇటిఎఫ్‌లలో కూడా మ్యూచువల్‌ఫండ్ మాదిరిగానే ఇన్వెస్టర్లు యూనిట్స్ కొనుగోలు చేయవచ్చు. అలాగే మార్కెట్‌లో ఈ 22 కంపెనీలషేర్ల ధర హెచ్చుతగ్గుల ప్రకారం దీనిధరల్లో మార్పులు వసుత ంటాయి. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వరంగ బ్యాంకులతోపాటు సూటీ అంటే స్పెసిఫైడ్ అండర్‌టేకింగ్‌ఆఫ్‌ది యూనిట్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు వ్యూహాత్మక హోల్డింగ్ ఉంటుందని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. ఇక ఈ భారత్-22 లో బేసిక్ మెటీరియల్స్ విభాగం నుంచి నాల్కో 4.4శాతం ఇంధన రంగం నుంచి ఒఎన్‌జిసి 5.3శాతం, ఐఒసి 4.4,



బిపిసిఎల్ 4.4శాతం, కోల్‌ఇండియా 3.3శాతం వాటాలిస్తోంది. మొత్తం ఇంధనరంగంనుంచి 17.5శాతం వాటా ఉంటుంది. ఇక ఆర్థికసేవలరంగంపరంగా భారతీయ స్టేట్‌బ్యాంకు 8.6, యాక్సిస్‌బ్యాంకు 7.7శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 1.4శాతం, ఆర్‌ఇసి 1.3శాతం, పవర్‌ఫైనాన్స్ 1శాతం, ఇండియన్‌బ్యాంకు 0.2శాతం వాటాలు చేర్చాయి. మొత్తం ఆర్థికరంగంనుంచే 20.3శాతం వాటాలుంటాయి. ఇక ఎఫ్‌ఎంసిజిరంగం నుంచి ఐటిసిలో ప్రభుత్వానికి ఉన్న సూటీ వాటాలు 15.2శాతంగా ఉంటాయి. అలాగే పారిశ్రామికరంగం పరంగా ఎల్‌అండ్‌టిలో కూడా ప్రభుత్వం సూటీ వాటాలు 17.1 శాతంగాన్నాయి. భారత్ ఎలక్ట్రికల్స్ 3.3 శాతం, ఇంజినీర్స్ ఇండియా 1.5శాతం, ఎన్‌బిసిసి ఇండియా 0.6శాతం మొత్తం 22.6శాతంగా ఉన్నాయి. ఇక యుటిలిటీస్ రంగం నుంచి పవర్‌గ్రిడ్ 7.9శాతం, ఎన్‌టిపిసి 6.7శాతం, గెయిల్ ఇండియా 3.7శాతం, ఎన్‌హెచ్‌పిసి 1.2శాతం ఎస్‌ఎల్‌షిఇండియా 0.3శాతం, సేజెవిఎస్ 0.2శాతం మొత్తం 20శాతం వాటాలను ఇటిఎఫ్‌పరిధిలోకి చేర్చారు. పెట్టుబడుల ఉపసంహరణను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ ఫండ్ రూపొందించింది. విడివిడిగా ఆయా కంపెనీల షేర్లను విక్రయించేందుకు బదులుగా ఏకమొత్తంగా షేర్లను విక్రయించవచ్చు. వీటిని డిఫెన్సివ్‌ప్లేగా చెప్పుకోవచ్చు దీర్ఘకాలిక విధానాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక లాభాలను ఆశిస్తూ రిస్క్‌ను భరించగలిగే అగ్రెసివ్ ఇన్వెస్టర్లకు ఇది ఎంతో అనుకూలమని శాంకో సెక్యూరిటీస్ చెపుతున్నాయి. భారత్-22లో ఉనన టాప్ ప్రభుత్వరంగ స్టాక్స్‌గా నేషనల్ అల్యూమినియమ్, ఒఎన్‌జిసి, ఐఒసి, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, బ్యాంక్‌ఆఫ్ బరోడా, ఆర్‌ఇసి, పవర్‌ఫైనాన్స్ ఇండియన్‌బ్యాంకు, ఐటిసి, ఎల్‌అండ్‌టి, భారత్ ఎలక్ట్రికల్స్, ఇఐఎల్, ఎన్‌బిసిసి, పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, గెయిల్ ఇండియా, ఎన్‌హెచ్‌పిసి, ఎస్‌ఎల్‌సి ఇండియా, ఎస్‌జెవిఎన్‌లు ఉన్నాయి. ఫండమెంటల్స్ పటిష్టంగా ఉండి అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థతోపాటు పనితీరుమెరుగ్గా ఉన్న కంపెనీలను మాత్రం ఈ సూచీలోకి తీసుకున్నట్లు ఆషికా స్టాక్‌బ్రోకింగ్ వర్గాలు చెపుతున్నాయి. తొలిసారిగా 2014 మార్చిలో సిపిఎస్ఇ ఇటిఎఫ్‌ను కేంద్రప్రభుత్వం తన తొలి ఇటిఎఫ్‌గా ప్రారంభించింది. బెంచ్‌మార్క్ సూచీలను ఈ ఇటిఎఫ్‌మంచి మార్జిన్‌తో భారీ ఎత్తున ఫలితాలిచ్చింది. గత ఏడాది కాలంలో 22శాతం పెరిగితే నిఫ్టీ 18శాతం పెరగడం విశేషం. రాజకీయంగా ఎదురయ్యే సమస్యలు, ప్రభుత్వ విధానాల్లో మార్పులు, పిఎస్‌యుల సుపరిపాలన వంటి వాటికి భారత్-22 వ్యతిరేకంగా ఉండే అవకాశం ఉంది. దేశీయ ద్రవ్యపర్యవేక్షణ పనితీరుకోసం ప్రభుత్వ పనితీరు,విధానాల్లో వచ్చిన మార్పుల కారణంగానే పిఎస్‌యు సూచి ఆకర్షణీయంగా ఉందని మార్కెట్‌నిపుణులు సైతం అంగీకరిస్తున్నారు.

లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
రిలయన్‌ఇన్‌ఫ్రా	542.40	2.32
బ్రిటానియా	4107.35	4.96
టాటాస్టీల్	600.00	4.26
జెట్‌ఎయిర్‌వేస్	633.50	4.07
ఐడిఎఫ్‌సి	58.55	1.83
ఐఒసి	431.30	3.23
అపోలోటైర్స్	285.80	8.94
ఆర్‌కాం	23.85	2.58
పిటిసి	123.55	5.19
డాబర్	319.60	3.90
కెటికెబ్యాంకు	154.20	3.63

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

లూపిన్	984.50	-0.81
బయోకాన్	354.60	-0.77
ప్రెస్టీజ్	264.40	-2.65
ఇన్‌ఫ్రాటెల్	397.90	-2.06
టిసిఎస్	2504.60	-0.72
ఇన్ఫోసిస్	968.15	-1.75
ఆంధ్రాబ్యాంకు	55.70	-0.62
ఏసియన్‌పెయింట్స్	1150.00	-0.59
ఎంఅండ్‌ఎం	1399.30	-1.34
టెక్‌మహీంద్ర	406.75	-0.43
విప్రో	288.50	-0.28

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (8 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	321	Hyderabad
(రిటైల్ ధర రూ.3.90	(Retail Price Rs.3.90)	
విజయవాడ	328	Vijayawada
గోదావరి	328	Godavari
విశాఖపట్నం	335	Visakha
వరంగల్	323	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	368	Mumbai
న్యూఢిల్లీ	330	New Delhi
కోల్‌కతా	357	Kolkata
బెంగళూరు	360	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	7 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29010	29140
22 క్యారెట్లు (10గ్రా)99.5	27130	27260
వెండి .999 (కేజి)	41072	40953
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	28980	29130
22 క్యారెట్లు (10గ్రా)99.5	27100	27250
వెండి .999 (కేజి)	41061	40948
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29000	29150
22 క్యారెట్లు	27120	27300
వెండి బార్ (కేజి)	41085	41266
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29030	29210
22 క్యారెట్లు (10గ్రా)	27150	27300
వెండి (కేజి)	41083	40983
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29000	29150
22 క్యారెట్లు (10గ్రా)99.5	27120	27270
వెండి .999 (కేజి)	41072	40953
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29000	29150
22 క్యారెట్లు	27120	27270
వెండి బార్ (కేజి)	41072	40953

వడ్డీరేట్లతో డిపాజిటర్లను ఊరిస్తున్న స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు!

హైదరాబాద్, ఆగస్టు 7: భారీ మొత్తంలో సంపాదన ఉండి విస్తృత ఆదాయమార్గాలున్న వ్యక్తులు ఎక్కడ ఫిక్సెడ్ డిపాజిట్లు వేసుకున్నా సమస్యలుండవు. కానీ పదవీవిరమణ దగ్గరపడి, రిటైర్‌అయినవాళ్లకు మాత్రం జాతీయ బ్యాంకుల్లో ఫిక్సెడ్ డిపాజిట్లు వేయడం ఏమాత్రం లాభదాయకంకాదు. ఎందుకంటే వడ్డీరేట్ల తగ్గింపుపేరుతో ఇపుడు పెద్దపెద్ద బ్యాంకులు ఎఫ్‌డిలపై వడ్డీరేట్లను తగ్గించేస్తున్నాయి. జీవితకాలం సంపాదించిన మొత్తంలో తాము పొదుపుచేసే రాబడిపై సమస్యలేకుండా మంచి వడ్డీని పొందాలంటే కొత్తగా వస్తున్న స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకుల్లోచేయవచ్చు. భద్రతతోకూడిన రాబడులకు చూస్తున్న ఇన్వెస్టర్లు సాధారణ బ్యాంకుల్లోనే ఎఫ్‌డి చేయడానికి బదులు స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులపేరుతో ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన బ్యాంకుల్ని పరిశీలించొచ్చు. కొంత ఎక్కువ వడ్డీరేటునే ఆఫర్‌చేస్తున్నాయి. ప్రభుత్వరంగ, ప్రైవేటుబ్యాంకుల్లో ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీరేటి ఏడాదిమించితే ఏడుశాతం దాటడంలేదు. ఇటీవలే పొదుపుఖాతాలపై బ్యాంకులు నాలుగుశాతం నుంచి 3.5శాతానికి వడ్డీరేట్లను తగ్గించివేసాయి. మూడేళ్లు కాలవ్యవధికగల డిపాజిట్లపై ఏడుశాతం కూడా వడ్డీరావడంలేదు. అదే స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకుల్లో వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంది. 9శాతం వరకూ వడ్డీరేట్ ఇస్తున్నాయి. కొత్తగా వచ్చిన బ్యాంకులు కావడంతో ఇన్వెస్టర్లను



ఆకర్షించేందుకు కొంత అదనపు వడ్డీని అందిస్తున్నాయి. అయినా రిజర్వుబ్యాంకు అడుగుజాడల్లోనే నడాలి. అందువల్ల భద్రతవిషయంలో ఆందోళన అవసరంలేదు. ఒక లక్ష రూపాయలను పదేళ్లకాలానికి డిపాజిట్‌చేస్తే తొమ్మిదిశాతం వడ్డీరేటుపై ఇన్వెస్ట్‌చేస్తే పదేళ్ల తర్వాత రూ.2.45లక్షలు అవుతున్నది. అంటే 1.45లక్షలమేర వృద్ధిచెందుతోంది. అదే రూ.లక్షను ప్రభుత్వ, లేదా ప్రైవేటు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే పదేళ్ల తర్వాత ఆమొత్తం రూ.2 లక్షలుమాత్రమే ఉంటుంది. వడ్డీరేట్ అధికం కావడం వల్ల స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎఫ్‌డి ద్వారా రూ.45వేలు అధికంగా ఒందే అవకాశం ఉంటుంది. బ్యాంకుల్లో వేసే చిన్న డిపాజిట్లకు బీమా క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ కిందహామీ ఉంటుంది. బ్యాంకులు చెల్లింపుల్లో చేతులెత్తేసినా ఆమేరకు ఖాతాదారులకు గడ్డుబులు వెనక్కివస్తాయి. ఒకవేళ బ్యాంకుల్లో కాకుండా కంపెనీల ఎఫ్‌డిపథకాల్లో పెట్టుబడులుపెడితే ఆ కంపెనీల గతకాలం నితీరు గుర్తింపును ముఖ్యంగా పరిశీలించాలి. ఎఫ్‌డిచేసేముందు ఎంతకాలానికి చేస్తున్నారు. ఏకాలానికి ఎంతవడ్డీ రేటు అమలుల్లోఉంది. అనేవిషయాలు వివరంగాను, సమగ్రంగానుతెలుసుకోవాలి. సెక్షన్80సి కింద ఆదాయపు పన్ను ప్రయోజనం పొందేందుకు పెట్టుబడి అయితే ఐదేళ్ల కాలానికి తక్కువ కాకుండాఉండాలి. ఐదేళ్లలోపు డిపాజిట్లకు ఈపన్నుమినహాయింపులు ఉండవు. ఎఫ్‌డిలపై వడ్డీ ఆదాయం ఒక ఏడాదిలో రూ.10 వేలు మించితే మూలవనరుల వద్దనే పన్ను మినహాయింపు ఉంటుంది. ఉపసంహరణ సమయంలో వచ్చేఆదాయం మీమొత్తం ఆదాయంలో కలుస్తుంది.

మాఫండ్‌లో రూ.4లక్షలు పెట్టుబడి..

15 ఏళ్లకు రూ.కోటి ఖాయం! ఇన్వెస్టర్లకు ఫండ్‌సంస్థల గేలం

ముంబయి, ఆగస్టు 7: ఈ ఫండ్‌లో నాలుగు లక్షలు పెట్టుబడి పెట్టండి 15 ఏళ్ల తర్వాత కోటిరూపాయలు అవడం ఖాయం అంటూ ఫండ్‌సంస్థలు భారీగా ఆఫర్లు జారీచేస్తున్నాయి. ఇన్వెస్టర్లను మరింతగా ఊరించేందుకు ఫండ్స్ పెట్టుబడులపై అవగాహనపెంచేందుకు తమవంతుగా భారీ యత్నాలు చేస్తున్నాయి. రిలయన్స్ బ్యాంకింగ్ ఫండ్ నిర్వహణ ఆస్తులు జూన్ చివరినాటికి 2816 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ గడచిన 2003 మే 26వ తేదీ ప్రారంభించింది. 2003లో ఈఫండ్‌లో పెట్టుబడులు పెట్టి వారికి 15ఏళ్లలోపే వారికి కోటి రూపాయలు వచ్చే రిటర్నులను చూపుతున్నట్లు చెపుతోంది. రిలయన్స్ బ్యాంకింగ్ ఫండ్ నికర ఆస్తులవిలువ రూ.10 నుంచి 263.24రూపాయలకు పెరిగింది. ఈనెల 4వ తేదీ నాటికి విలువలు భారీగా పెరిగాయి. సంఘటిత వృద్ధి 14ఏళ్లలో 25.52శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే ఇన్వెస్టర్ల సంపద ప్రతి 2.8 సంవత్సరాలకు రెట్టింపుగా మారింది. రిలయన్స్ బ్యాంకింగ్ ఫండ్ బ్యాంకింగ్, ఆర్థికరంగ సేవలకోసం కేటాయించినఫండ్‌గా చెపుతుంది. ఓపెన్ ఎండెడ్ ఈక్విటీఫండ్‌గాను ఎలాంటిప్రవేశం, నిష్క్రమణలపై ఆంక్షలు లేవు. క్రియాశీలక ఫండ్ యాజమాన్యం ద్వారా ఈ ఫండ్ భారీ రిటర్నులు సాధించడమే లక్ష్యంగా పేర్కొంది. ఈఫండ్‌కు నిఫ్టీ500 బ్యాంక్స్ సూచీని 450 బేసిస్ పాయింట్లకుపైబడి అధిగమించింది. బ్యాంకింగ్ ఆర్థికరంగ సేవల రంగం భారత్‌



లో ఇప్పటివరకూ అత్యుత్తమంగా రిటర్నులు సాధిస్తున్న రంగాలుగా నిలిచాయి. ప్రభుత్వపరంగా ఆర్థికచేకూర్పు ఈ రంగాలను మెరుగుపరిచింది. అసంఘటితరంగ రుణపరపతి నుంచి సంఘటిత రంగ రుణపరపతివైపు అనేకమంది మరలుతున్నారు. బంగారం, రియల్‌ఎస్టేట్‌ల నుంచి రాబడులు తగ్గిపోవడంతో మరింత ఎక్కువ మంది దేశీయంగా ఇన్వెస్టర్లు ఆర్థిక పొదుపులు మరింతగా పొందేందుకు ఫండ్స్ పెట్టుబడులకు ఆకర్షితులవుతున్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఫండ్‌లో అంటే సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూటులో మధ్యకాలికస్థాయి నుంచి దీర్ఘకాలిక సంపదను సృష్టించేందుకు పెట్టుబడులు పెడుతున్నారు. వాల్యూరీసెర్చ్ వెబ్‌సైట్ అంచనాలను చూస్తే నెలసరి సిప్‌లో వెయ్యిరూపాయలు ఇ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టినపక్షంలో 2003 మే 28వ తేదీన ఈ పెట్టుబడులు కాస్తా 2018 జూలై 28వ తేదీనాటికి 1.71 లక్షలుగా మారతాయి. కనీస మొత్తంగా రూ.9.6లక్షలుగా ఉంటుంది. 22శాతం సంఘటిత వృద్ధి ఉంటుందని అంచనా. సెక్టార్‌ఫండ్స్ హైరిస్క్ కేటగిరీలోను, ఎక్కువ రిటర్నుల కేటగిరీల్లో ఉన్నాయి. ఒకనిర్దిష్టమైన రంగంలో ఫండ్స్ పనితీరు మెరుగ్గా ఉంటే పటిష్టమైన రిటర్నులు ఇస్తుంది. రెగ్యులర్‌గా ఉండే ఫండ్స్‌కంటే కొంత రిస్క్ అనిపించినా ఈ ఫండ్స్‌లో ధైర్యంచేసి పెట్టుబడులుపెడితే భారీ రిటర్నులు సాధించేందుకు అవకాశాలు మెండు అని ఇన్వెస్టర్లకు ఫండ్ మేనేజర్లు గేలం వేస్తున్నారు.

ఫండ్స్, రిటైల్ ఇన్వెస్టర్ల మందగమనం

స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,ఆగస్టు 7: స్టాక్ మార్కెట్లలో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఇన్వెస్టర్లు ఫండ్స్, రిటైల్ ఇన్వెస్టర్లలో ఎక్కువగా అమ్మకాలకు ప్రాధాన్యత నివ్వడంతో మార్కెట్లు స్వల్పనష్టాలతో ముగిసాయనే చెప్పాలి. 30షేర్ బిఎస్ఇ సెన్సెక్స్ 51.74 పాయింట్లదిగువన 32,273 పాయింట్లవద్ద స్థిరపడితే 50షేర్ ఎన్ఎస్ఇ సూచి నిఫ్టీ 9 పాయింట్ల దిగువన 10,057.40 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. బిఎస్ఇ వివిధ సెక్టోరల్ సూచీలపరంగా చూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ 1.6శాతం బలపడింది. పిఎస్ 1.4శాతం, 1.4శాతం ఇన్‌ఫ్రా 1.24శాతం చొప్పున పెరిగాయి. ఇక ఐటి సూచి మాత్రం 0.94శాతం దిగజారితే టెక్‌సూచి 0.83శాతం క్షీణించింది. సెన్సెక్స్‌లో అత్యధిక లాభాలు పొందిన ఐదుసంస్థల్లో టాటాస్టీల్ 4.26శాతం, భారతీయ స్టేట్ బ్యాంకు 1.85శాతం, అదానిపోర్టులు 1.59శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.28శాతం, కోల్ ఇండియా 0.84శాతం చొప్పున పెరిగాయి. ఎక్కువ నష్టాలు పొందిన సంస్థల్లో 1.75శాతం ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి 1.55శాతం, డా.రెడ్డీస్ 1.51శాతం, ఎంఅండ్‌ఎం 1.34శాతం, టాటా మోటార్స్ 1.07శాతం చొప్పున దిగజారాయి. ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సూచీలు గతవారంలో భారీ లాభాలు నమోదుచేసాయి. కార్పొరేట్ ఆర్థిక ఫలితాలుమెరుగుపడతాయని, ఆర్థిక వ్యవస్థ వృద్ధి శరవేగంగా ఉంటుందన్న అంచనాలేఇందుకుకీలకం. టాటా



స్టీల్ షేర్లు భారీగా పెరిగాయి. జూన్ త్రైమాసిక ఫలితాలు కంపెనీ వెల్లడించనున్నది. నిఫ్టీ బ్యాంక్ సూచి 0.32శాతం పెరిగింది. ఈ సూచి 1.2శాతం గత మంగళవారం దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఇక నిఫ్టీ ఐటిసూచీ 0.74శాతం చొప్పున దిగజారింది. ఇన్ఫోసిస్, టిసిఎస్ ఈ నష్టాలకు కారణంగా ఉన్నాయి. ఈ కంపెనీల షేర్లు 1.75శాతం, 0.72శాతం చొప్పున దిగజారాయి. మార్కెట్లలో సెంటిమెంట్ సానుకూలంగానే ఉందని, మూలధన నిధులపరంగా విదేశీ సంస్థలు, రిటైల్ ఇన్వెస్టర్ల పొజిషన్లు ఇందుకుకీలకం అయినట్లు స్టాక్‌బ్రోకింగ్ సంస్థలు చెపుతున్నాయి. ఆసియా స్టాక్స్ సోమవారం వాల్‌స్ట్రీట్‌కీలకంగా నిలిచింది. డాలర్ కొంత రికవరీ అయింది. జూలై ఉపాధి గణాంకాలు కొంతమేర మెరుగుపడతాయని, అమెరికా పన్నుప్రణాళిక కార్పొరేట్ లాభాలను కొంతమేర సానుకూలం చేస్తుందన్న అంచనాలున్నాయి. మోర్గాన్ స్టేన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైటప్రాంతంలో 0.5శాతం పెరిగాయి. జపాన్ నిక్కీ 0.6శాతంగా ఉంది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు ఎనిమిదోరోజు కూడా రికార్డు స్థాయికి పెరిగింది. జెపిమోర్గాన్ ఛేజ్ ఇతర బ్యాంకులు గణాంకాలు మెరుగుపడటమే ఇందుకుకీలకం. అమెరికా యాజమాన్యాలు మరింతగా ఉద్యోగులను చేర్చుకుంటాయన్న అంచనాలు కూడా సెరిగాయి. డౌజన్స్ పారిశ్రామిక సగటు 0.3శాతం పెరిగి 22,092.81గా నిలిచింది. ఆల్‌టైమ్ రికార్డుకు చేరింది. ఎస్‌అండ్‌పి 500 సూచి 0.19శాతం పెరిగింది. 2476.83 పాయింట్ల వద్ద ముగిస్తే నాస్‌డాక్ కాంపోజిట్ 0.18శాతం పెరిగి 6351.56 పాయింట్ల వద్ద స్థిరపడింది.

తాయ్ చాప్టర్‌కు కొత్త కార్యవర్గం

హైదరాబాద్, ఆగస్టు 7: ట్రావెల్‌ఏజెంట్స్ అసోసియేషన్‌ఆఫ్ ఇండియా (తాయ్), ఎపి తెలంగాణ చాప్టర్‌కు కొత్త కార్యవర్గం ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లోజరిగిన సంఘ సర్వసభ్యసమావేశంలో లార్వెన్ టూర్స్ అండ్‌ట్రావెల్స్ ఛైర్మన్ అజయ్ కె రామిడి ఛైర్మన్‌గా తిరిగి ఎన్నికయ్యారు. ఏరోవరల్డ్ హాలిడేస్ అధినేత నగేష్ పంపాటి గౌరవ కార్యదర్శిగా తిరిగి ఎన్నికకావడం విశేషం. విటిజడ్‌ట్రావెల్‌లింక్స్ అధినేత శ్రీనివాస్ కుమార్ గౌరవ కోశాధికారిగాను ఎన్నికయ్యారు. 2017నుంచి 2019 సంవత్సరం వరకూ ఈ కార్యవర్గం కొనసాగుతుంది. మూడోసారి వరుసగా అజయ్ కె.రామిడి, నగేష్ పంపాటిలు ఎన్నికకావడంపట్ల సంఘ సభ్యులు హర్షం ప్రకటించారు. స్థానిక చాప్టర్‌ను మూడుదశాబ్దాల నుంచి కొనసాగిస్తున్నామని మొత్తం 110 మందివరకూ



సభ్యులున్నట్లు తాయ్‌కొత్తఛైర్మన్ ప్రకటించారు. పర్యాటకరంగపరంగా కస్టమర్లను రాబట్టుకోవడమే కాకుండా నైతికఉన్నత విలువలతో సేవలందించేందుకు తమ చాప్టర్ కట్టుబడి ఉందని కొత్తఛైర్మన్ కార్యదర్శులు వెల్లడించారు. 1951లో స్థాపించిన తమ సంఘం 12మంది అగ్రశ్రేణి ట్రావెల్‌ఏజెంట్లతో ప్రారంభించామని అన్నారు. 12 మందినుంచి ప్రస్తుతం 2500 మందికి ఎపితెలంగాణ చాప్టర్ పెరిగిందని అన్నారు.

ఎయిర్‌ఏసియాకు కొత్త దేశీయ రూట్లు

చెన్నై, ఆగస్టు7: ఎయిర్‌ఏసియా ఇండియా కొత్తరూట్లను తన సర్వీసుల్లోనికి చేర్చింది. దేశీయ నెట్‌వర్క్‌లో రీజినల్ కనెక్టివిటీ ఉడాన్‌ను మరింత పెంచుకునేందుకువీలుగా హైదరాబాద్ జైపూర్‌ను కనెక్ట్‌చేస్తోంది. బెంగళూరు-భువనేశ్వర్, కోల్‌కత్తా-భువనేశ్వర్‌రూట్లను కూడా చేర్చింది. టాటాసన్స్‌జాయింట్ వెంచర్స్‌లో ఉన్న మలేసియన్ క్యారియర్ ఎయిర్‌ఏసియా తన 12వ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఎయిర్‌బస్ ఎ320ని చేర్చింది. ఎయిర్‌ఏసియా తన కొత్తఎయిర్‌క్రాఫ్ట్‌ను బెంగళూరులో ఉంచుతామని కూడా ప్రకటించింది. వచ్చే సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి కొత్త ఎయిర్‌ఏసియా విమానసర్వీసులు జైపూర్ హైదరాబాద్‌కు ప్రారంభిస్తామని సిఇఒ ఆమర్ ఆబోల్ వెల్లడించారు. ఈ కొత్తసెక్టారుకు బుకింగ్స్ ప్రారంభించామన్నారు. మొబైల్‌యాప్‌ద్వారా బుక్‌చేస్తే రూ.1999లకే హైదరాబాద్ జైపూర్ టికెట్లు లభిస్తాయి. మిడ్‌సెప్టెంబరు వరకూ హైదరాబాద్ నుంచి జైపూర్ విమాన సర్వీసులు రూ.1999కే విక్రయించామని అన్నారు. పరిమిత కాలానికిగాను ఎయిర్‌ఏసియా కొన్ని రూట్లలో రూ.2వేలలోపే ఛార్జీలు వసూలుచేస్తోంది. బెంగళూరు-హైదరాబాద్ నుంచి 1198 రూపాయలుగా ఉంది. ఎయిర్‌ఏసియా ఇండియా తమ రూట్లలో గోవా, ఛండీగఢ్, పుణె, గౌహతి, ఇంఫాల్, విశాఖపట్టణం, శ్రీనగర్ దేశీయ నెట్‌వర్క్‌లలో ఉన్నాయి.ప్రస్తుతం 16గమ్యస్థానాలకు బెంగళూరు,న్యూఢిల్లీ, కోల్‌కతా హబ్‌లనుంచిసర్వీసులు నడుపుతోంది.



ఎస్‌యువిలు, లగ్జరీకార్లపై 25%కి సెస్‌పెంపు!

ముంబయి,ఆగస్టు 7: జిఎస్‌టి మండలి మోటారు వాహనాలపై సెస్‌పరిమితిని పెంచుతూ కేంద్రానికి సిఫారసులు చేయడంతో ఎస్‌యువిలు, లగ్జరీకార్ల ధరలు రానున్నకాలంలో మరింత పెరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న 15శాతం నుంచి సెస్‌ను 25శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఆర్థికశాఖ సోమవారం ఈ పెంపును ప్రకటించింది. ప్రస్తుతం ఈ వాహనాలపై సుంకం 28శాతం జిఎస్‌టితోపాటు 15శాతం సెస్‌గా ఉంది. మొత్తంగాచూస్తే 43శాతం పన్నులరూపంలోనే కస్టమర్లు చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇకపై ఈ మొత్తం 53శాతానికి పెరుగుతుంది. జిఎస్‌టి మండలి ఎంతమేరకు పెంచాలన్నది సమావేశంలో నిర్ణయిస్తుందని ఆర్థికశాఖ వివరించింది. ఈనెల 5వ తేదీ జరిగిన మండలి సమావేశంలో మొత్తం పన్నులపరంగా మోటారువాహనాలకు జిఎస్‌టి పరంగా కొంతమేర తగ్గిందని వెల్లడించింది. కేంద్రానికి పన్నుసీలింగ్‌ను సెస్‌వరకూ 15నుంచి 25 శాతానికి పెంచాలని సిఫారసులు చేసింది. ఈసెస్ పెంపుతో కేంద్రానికిపన్నులరాబడి ఖజానాకు మరింత పెరుగుతుంది. రాష్ట్రాలు చవిచూసే రాబడినష్టాలను భర్తీచేసేందుకు వీలవుతుందని చెపుతోంది. కొత్త జిఎస్‌టి రంగం జూలై ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చినందున జిఎస్‌టి మండలి వచ్చే సెప్టెంబరు 9వ తేదీ హైదరాబాద్‌లో సమావేశం కానున్నది. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన ఉన్న జిఎస్‌టి మండలి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉన్నారు. జిఎస్‌టి రేట్లపరంగా కొన్ని మార్పులు సవరణలకు నిర్ణయించింది. వస్త్రపరిశ్రమలోని అన్ని జాబ్‌వర్క్‌లకు ఎంబ్రాయిడరీ నుంచి నేతవరకూ 18శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని నిర్ణయించింది. కేవలం దుస్తులపై ఇతర డిజైన్‌వర్క్‌లకు మాత్రమే ఈ 5శాతం అమలవుతుందని అంచనా. షాల్స్, కార్పెట్లపై కూడా ఐదుశాతం వసూలుచేస్తారు. ట్రాక్టరు పార్టులుపై కూడా జిఎస్‌టి 28శాతం నుంచి 18శాతానికి తగ్గించారు. ఆటోతయారీదారులు కూడా గతంలో తమ ధరలను ఎస్‌యువిలు, లగ్జరీకార్ల పరంగా తగ్గించి పన్ను ప్రయోజనాలను కస్టమర్లకే కేటాయిస్తామంటూ భారీ ఆఫర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజా పెంపుతో ఎస్‌యువిలు, లగ్జరీకార్ల ధరల్లో భారీ మార్పులు చోటు చేసుకుంటాయని అంచనా.



మొబిక్విక్ 100మిలియన్ డాలర్ల నిధుల సేకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7: మొబైల్ వ్యాలెట్‌కంపెనీ మొబిక్విక్ ఇన్వెస్టర్ల నుంచి 100మిలియన్ డాలర్లను సేకరించాలని నిర్ణయించింది. ఇటీవలే బజాజ్‌ఫైనాన్స్‌తో ఒప్పందం చేసుకుని రూ.225 కోట్లకు కొనుగోలుకు డీల్‌పూర్తి చేసుకుంది. డిజిటల్‌పేమెంట్స్ కంపెనీ 10.83శాతం వాటాను కొనుగోలు చేసింది. బజాజ్ ఫైనాన్స్‌నుంచే 150 మిలియన్ డాలర్ల పెట్టుబడులను సేకరిస్తామని ప్రకటించింది. అదనంగా ఇతర వెంచర్ ఇన్వెస్టర్లు, ప్రైవేటుఈక్విటీ ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరుపుతున్నామని 100మిలియన్ డాలర్లు సేకరిస్తారని సంస్థసహ వ్యవస్థాపకులు ఉపాసన టాకు వెల్లడించారు. బజాజ్ ఫైనాన్స్‌తో డీల్ జరిగిన తర్వాత కంపెనీ విలువలు 300మిలియన్ డాలర్లుగా అంచనావేస్తోంది. మొబిక్విక్ ఇప్పటివరకూ దక్షిణాఫ్రికా చెల్లింపుల సంస్త నెట్‌వన్, సీక్వోయా క్యాపిటల్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ట్రీలైన్ ఏసియా, సిస్కో ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి వాటినుంచి 85 మిలియన్ డాలర్లు సేకరించింది. 15లక్షలకుపైగా ప్రత్యక్షవ్యాపారాలతో 55మిలియన్ల చందాదారులున్నట్లు చెపుతోంది. బజాజ్ ఫైనాన్స్ భాగస్వామ్యంతోరెండుకంపెనీలు మరింత వృద్ధిలోనికి వస్తాయని అంచనా. మొబిక్విక్ పోటీసంస్థ స్నాప్‌డీల్‌కు చెందిన ఫ్రీచార్జ్‌ను యాక్సిస్‌బ్యాంకు ఇటీవలే రూ.385 కోట్లకు కొనుగోలు చేసింది. మొబైల్ వ్యాలెట్ సంస్తల్లో పేటిఎం, మొబిక్విక్ సంస్థలు భారీ వృద్ధిని సాధిస్తున్నాయి.

కల్ట్‌మొబైల్స్ నుంచి 'బియాండ్ 'స్మార్ట్‌ఫోన్



ముంబయి,ఆగస్టు 7: దేశీయంగా కల్ట్‌మొబైల్స్ నుంచి కెమేరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్లతో కూడిన 'బియాండ్' స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. 5.2 అంగుళాల హెచ్‌డి స్మార్ట్‌ఫోన్ అత్యాధునిక టెక్నాలజీ, 4జి వోల్టే మద్దతుతో ఉంటుందని, ముందు వెనుక రెండువైపులా 13ఎంపికకెమేరా, అత్యాధునికమైన ఆండ్రాయిడ్ 7నౌగట్ ఆపరేటింగ్ వ్యవస్థతో ఉన్న ఈఫోన్ కేవలం రూ.6999లకే అందిస్తున్నట్లు వెల్లడించింది. అమెజాన్ డాట్‌ఇన్‌లో 18 ఆగస్టు నుంచి కల్ట్‌బియాండ్‌ను కొనుగోలు చేసుకోవచ్చని వెల్లడించింది. 5.2 అంగుళాల డిస్‌ప్లే, రామ్3జిబిప్లస్ 32 జిబి రోమ్, 12.7సెంటీమీటర్ల స్క్రీన్‌సైజు, రెండువైపులా 13ఎంపి కెమేరా, డ్యూయల్‌లెడ్‌ఫ్లాస్, 3000ఎంఎహెచ్ బ్యాటరీ, 1.25జిహెచ్‌జడ్ క్వాడ్‌కోర్ 64 బిట్‌ప్రాసెసర్, రెండుసిమ్‌లు, ఒక మైక్రోఎస్‌డి స్లాట్, ఆండ్రాయిడ్7.0 వ్యవస్థపై నడుస్తుందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హార్‌దీప్‌సింగ్ వెల్లడించారు. ఆప్టిమస్ ఇన్‌ఫ్రాకామ్ నుంచి 21వశతాబ్దపు అత్యాధునిక ఫోన్లను అందించే లక్ష్యంతో బియాండ్‌ను తెచ్చామని అన్నారు.

ఆర్‌జియోకు పోటీగా ఎయిర్‌టెల్ బ్రాడ్‌బ్యాండ్ ఆఫర్!

ముంబయి,ఆగస్టు 7: ఆర్‌జియో పోటీని తట్టుకుని మార్కెట్‌లో గట్టిపోటీ ఇచ్చే లక్ష్యంతో భారతి ఎయిర్‌టెల్ మరో బ్రాడ్‌బ్యాండ్ ఆఫర్‌ను ముందుకుతెచ్చింది. 1000జిబి హైస్పీడ్ ఇంటర్నెట్ డేటాను పరిమిత కాలపు ఆఫర్‌గా ఇస్తోంది. కొత్త స్కీంలో ఎయిర్‌టెల్ బ్రాడ్‌బ్యాండ్ బిగ్‌బైట్ ఆఫర్‌గా చెపుతోంది. కంపెనీ 500-1000జిబి బోనస్‌డేటాను అన్ని నెలావారీ అద్దెప్లాన్లకు వర్తింపచేస్తోంది. రూ.599 నుంచి రూ.1999ప్లాన్‌లకు వర్తింపచేస్తోంది. ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్‌లో ఈఅంశాలను పొందుపరిచింది. 8ఎంబిపిఎస్ స్పీడ్‌నుంచి 1000ఎంబిపిఎస్‌వరకూ ఇవ్వాలని ప్లాన్ ఆధారంగా ఈ వేగం ఉటుందని వెల్లడించింది. 2018 మార్చి 31వ తేదీవరకూ ఈప్లాన్ కొనసాగుతుంది. కేవలం ఆన్‌లైన్‌కొనుగోళ్లకే ఈ ప్లాన్ అందుబాటులో ఉంటుంది. ఎయిర్‌టెల్ డిఎస్‌ఎల్ సేవలచందాదారులు జూన్ తర్వాతనుంచి ఈ ఆఫర్ అందుకోవచ్చు. బిగ్‌బైట్‌ప్లాన్‌లో వినియోగించని ప్లాన్‌ను వచ్చేనెలకు అందిస్తుంది. 1000జిబి బిగ్‌బైట్‌డేటా ముందు బేస్‌ప్లాన్ 50జిబి కి వర్తింపచేస్తారు. ఆతర్వాత బేస్‌ప్లాన్ పూర్తయినవెంటనే బిగ్‌బైట్ డేటాఅమలుకు వస్తుంది.

నయీం ఎన్‌కౌంటర్‌కు ఏడాది

ఎన్నో మలుపులు, ఎందరిపైనో ఆరోపణలు

పోలీసులు, కింది స్థాయి నాయకులు, ఛోటా నేరగాళ్లు మినహా బడా నేతలు, ఐఎఎస్, ఐపిఎస్‌లపై కానరాని చర్యలు

నేటికీ తెలియని నయీం కుడిభుజం శేషన్న ఆచూకీ

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: ఉమ్మడి ఏపి లో దశాబ్దంన్నర కాలం పాటు మాఫియా రాజ్యం నిర్వహించి గత ఏడాది ఆగస్టు నెలలో పోలీసు ఎన్ కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీముద్దీన్ అలియాస్ నయీం ఉదంతానికి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. నయీం కేసును అప్పటి మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు విచారించినా ఆ తరువాత అతని నేర సామ్రాజ్యం, చీకటి కార్యకలాపాల నెట్ వర్క్ భారీగావుండడంతో సర్కారు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసినా ఈ వ్యవహారంలో చిన్న పాటి పోలీసు అధికారులు, కిందిస్థాయి నాయకులు, చోటా నేరగాళ్లు మినహా బడా నేతలు, ఐఎఎస్ ఐపిఎస్‌ల పాత్రపై ఎలాంటి వివరాలు వెలుగు చూడక పోవడం గమనార్హం. మరోవైపు నయీం నేర సామ్రాజ్యంలో అతనికి కుడి భుజంగా వున్న మాజీ మావోయిస్టు నాయకుడు శేషన్న ఆచూకీ ఇంత వరకు తెలియరాలేదు. తెలుగు రాష్ట్రాల్లో మాఫియా కార్యకలాపాలు నిర్వహించి వ్యాపార వర్గాలతో పాటు రాజకీయ వర్గాలను హడలెత్తించి అపార సందపను ఆర్జించి పలు జిల్లాలలో సమాంతర ప్రభుత్వాన్ని కూడా నడిపిన గ్యాంగ్‌స్టర్ నయీం పోలీసుల కాల్పులో చనిపోయి ఏడాది పూర్తి కావచ్చింది. మొదట నక్సలైట్‌గా జీవితం ప్రారంభించి ఆ త రువాత వారికే ఎదురు తిరిగి బయటకు వచ్చి పోలీసు ఇన్‌ఫార్మర్‌గా మారి పోలీసులతో చేతులు కలిపిన నయీం మొదట్లో కేవలం మావోయిస్టుల ఏరివేతకు ఉపయోగ పడ్డాడు. ఆ తరువాత తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లుగా పోలీసు ఇన్ ఫార్మర్‌గా వున్న నయీం బడా పోలీసు అధికారులు, బడా రాజకీయ నేతలతో అంటకాగి వారికి సహకరించి సొంతంగా ఒక నేర సామ్రాజ్యాన్ని స్థాపించే వరకు ఎదగడం పాలకుల వైఫల్యంగా చెప్పాలి. ఇలా దశాబ్దంన్నర కాలం పాటు సొంతంగా ఒక హంతక ముఠాను ఏర్పాటు చేసుకుని అనేక హత్యలు చేయడంతోపాటు అంతకు మించిన అరాచకాలకు పాల్పడిన నయీం ఈ క్రమంలో అమాయకులకు చెందిన వేలాది ఎకరాల భూములను ఆక్రమించి వందల కోట్ల రూపాయలను సంపాదించాడు. తనకు అడ్డువచ్చిన వారి అతి కిరాతకంగా హత్యచేసేవాడు. వెయ్యి గొడ్లు తిన్న రాబందు ఒక్క పెనుగాలికి కొట్టుకు పోయిందన్నట్లు అనేక నేరాలు ఘోరాలకు పాల్పడ్డ నయీం చివరకు గత ఏడాది ఆగస్టు నెలలో పూర్వపు మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్‌లో జరిగిన పోలీసు ఎన్ కౌంటర్‌లో హతమవడం సంచలనం రేపింది.

నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని అరాచకాలు అనేకం వెలుగు చూశాయి. ఇందులో పసి బాలలపై అతని వికృత లైంగిక చర్యలు, వారి కిరాతక హత్యలు మరింత సంచలనం రేపాయి. నయం ఎన్‌కౌంటర్ తరువాత అతని హత్యలు పది వరకు పోలీసులు గుర్తించగా గుర్తించనవి ఇంకా ఎన్నో వున్నాయని చెప్పాలి. కాగా. నయీం ఎన్‌కౌంటర్ తరువాత చోటుచేసుకున్న అనేక పరిణామాలు రోజుకో మలుపు తిరగడంతో పాటు చాలా రోజుల పాటు రాజకీయ, పోలీసు వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు రేపాయి. నయింతో అంటకాగినట్లు సీనియర్ ఐపిఎస్ అధికారులు, ఐఎఎస్ అధికారులతో పాటు రాజకీయ నేతలపై ఆరోపణలు రాగా ఇందులో కేవలం శాసనమండలి ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌పైన మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. ఇదే సమయంలో నయీంకు సహకరించినట్లు ఆధారాలతో రుజువు కాబడిన అప్పటి సిఐడి అదనపు ఎస్పీ మద్దిపాటి శ్రీనివాసరావు, సిసిఎస్ ఎసిపి చింతమనేని శ్రీనివాస్, మీర్‌చౌక్ ఎసిపి మలినేని శ్రీనివాసరావు, సంగారెడ్డి సిఐ మస్తాన్‌వలి, కొత్త గూడెం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌లపై సస్పెండ్ వేటు వేశారు. నయింతో సన్నిహితంగా వున్నట్లు ఫోటోలు వెలుగు చూడడంతో ఈ ఐదు గురిపై సర్కారు వేటు వేసింది. దీంతోపాటు నయింతో సంబంధాలున్నట్లు ఆరోపణలు వచ్చిన మరో 20 మందికి తాఖీదులు జారీ చేశారు. ఇదే సమయంలో ముగ్గురు ఎం.ఎల్.ఎలు, మరో ముగ్గురు ఎం.ఎల్.సిలతోపాటు మరికొందరు ప్రజా ప్రతినిధులు, కొందరు పోలీసు అధికారులు నయీంకు సహకరించిన ట్లు సిట్ తేల్చడంతో పాటు దీనిపై సర్కారుకు నివేదిక అందజేసినా దీనిపై సర్కారు నుంచి ఉలుకు పలుకు లేకపోవడంతో సదరు ప్రజా ప్రతినిధులపై సిట్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తీవ్రమైన అభియోగాలు వున్న వారిలో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు కాగా తుంగతుర్తి ఎంఎల్ఏ గ్యాదరి కిశోర్‌పై కేసు నమోదు చేసేందుకు సిట్ సిద్ధమైనా చివరి నిమిషంలో అగి ఆగిపోయింది. ఇక నేతి విద్యాసాగర్‌ను నయీం కేసులో సిట్ అధికారులు రహస్యంగా విచారణ చేశారు. ఇదే సమయంలో నయీం కేసును విచారించిన సిట్ అధికారులు ఏడాది కాలంలో మొత్తం మీద 227 కేసులు నమోదు చేయగా ఈ కేసులకు సంబంధిం చి 128 మందిని అరెస్టు చేయడంతో పాటు 109 మందిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. దీంతో పాటు నయీం కేసులో పలు జిల్లాలకు చెందిన 895 మంది సాక్షులను సిట్ అధికారులు విచారించారు. దీంతోపాటు తొమ్మిది కేసుల్లో ఆయా ప్రాంతాల లోని కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా 22 కేసుల్లో విచారణ పూర్తి అయ్యింది. ఈ కేసులకు సంబంధించిన ఛార్జిషీటులను దాఖలు చేసేందుకు సిట్ అధికారులు రెడీ అవుతున్నారు. మిగతా కేసుల్లో విచారణ ఇంకా కొనసాగుతోంది. కాగా నయీం వ్యవహారంలో అతనికి సహకరించిన 14 మంది కరుడుగట్టిన నేరగాళ్లపై పిడి అమలు చేసి జైలుకు పంపారు. నయీం కేసులో అరెస్టయిన వారిలో దాదాపు అందరూ బెయిలుపై విడుదలయ్యారు. ఇందులో కొందరు మళ్లీ అరాచకాలకు పాల్పడడంతో రెండవసారి అరెస్టయ్యారు.

బడా బాబులు, బడా పోలీసు అధికారులు, బ్యూరోక్రాట్లపై కానరాని చర్యలు, అంతు చిక్కని శేషన్న ఆచూకీ

ఇదిలావుండగా నయీం కేసులో సిట్ అధికారుల విచారణ సవ్యంగానే సాగుతున్నా ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బడా రాజకీయ నేతలు, సీనియర్ ఐపిఎ ఎస్ అధికారులు, ఐఎస్ అధికారుల పాత్రపై ఇంత వరకు నిగ్గు తేలక పోవడం విశేషం. నయీం వ్యవహారంలో గతంలో నిఘా విభాగం, ఎస్ఐబిలో పనిచేసిన వారి పాత్రపై సిట్‌కు ఆధారాలు లభించాయని కొద్ది రోజుల క్రితం వార్తలు వచ్చాయి. నయీంకు 2000 నుంచి 2015 మధ్య కాలంలో నిఘా విభాగంలో పనిచేసిన కొందరు ముఖ్య అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారని, నయీం అరాచకాలు తెలిసి కూడా వీరు అతనికి చేయూతనిచ్చారని, పూర్వపు నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలలో నయీం తన అనుచరులతో కలిసి వీరంతా వందలాదిఎకరాల భూములను ఆక్రమించుకున్నారని సిట్‌కు ఆధారాలు లభించాయని వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో నయీం ముఠా కొందరు వ్యాపారులతో పాటు ఇంకొందరు రాజకీయ నాయకుల నుంచి కోట్లాది రూపాయలను బలవంతంగా వసూలు చేయడం, సెటిల్మెం ట్లకు పాల్పడడం, భారీగా ఆయుధాలను సమకూర్చుకోవడం, మైనర్ బాలికలపై అత్యాచారం చేయడం, ఈ క్రమంలో తనకు ఎదురు తిరిగిన బాలికలను కిరాకతంగా చంపేయడం వంటి విషయాలు తెలిసి కూడా నయీంకు నిఘా విభాగం లోని కొందరు అధికారులు సహాయం అందించారని సిట్‌కు ఆధారాలు లభించాయని తెలిసింది. ఇదే సమయంలో నయీం అనుచరులు యధేచ్ఛగా అనేక మంది రైతుల భూములను లాక్కున్నా, దీనిపై సమాచారం తెలిసి కూడా అధికారులు మిన్నకున్నారని, ము ఖ్యంగా నయీంకు సహకరించిన వారిలో ఇద్దరు సీనియర్ ఐపిఎస్ అధికారులున్నట్లు వార్తలు వినవచ్చాయి. ఇందులో ఒక అధికారి ఎపిలో మరో అధికారి తెలంగాణ లో ఇప్పుడు కీలక హోదాలో వుండడం గమనార్హం. ఇక ఇదంతా ఒక ఎత్తయితే నయీం కేసులో అతని కుడి భుజంగా వున్న మాజీ నక్సలైట్ శేషన్న ఆచూకీ ఇప్పటి వరకు తెలియక పోవడం పోలీసు విచారణకు పెద్ద మైనస్ పాయింట్‌గా చెప్పాలి. నయీం వ్యవహారాలన్నీ శేషన్నకు తెలిసే జరిగేవి. అతని చీకటి సామ్రాజ్యంతో పాటు రహస్య నిధి గురించి శేషన్నకు తెలిసి వుంటుందని వార్తలు వచ్చాయి. శేషన్నను పట్టుకునేందుకు పలు బృందాలను నియమించినా ఇప్పటి వరకు ఫలితం కానరాలేదు. పలుమార్లు అతను చిక్కాడని వార్తలు వచ్చినా వీటిని అధికారులు ధృవీకరించలేదు. మొత్తం మీద నయీం వ్యవహారంలో పోలీసుశాఖ విచారణ బాగానేసాగినా పెద్ద తలకాయలపాత్ర వెలుగుచూడక పోవడం వెలితిగా చెప్పాలి. ఇదే సమయంలో శేషన్నను ఇంతవరకూ పట్టుకోకపోవడం కూడా చెప్పుకోదగ్గ అంశం.

ఖాయమైన అహ్మాద్ పటేల్ విజయం



న్యూఢిల్లీ, ఆగస్టు 7, ప్రభాతవార్త: సోనియా గాంధీ రాజకీయ సలహాదారు అహ్మాద్‌పటేల్ రాజ్యసభ సభ్యునిగా విజయం సాధించడం ఖాయమైంది. ఎన్సీపీ వ్యవహారంతో పటేల్ విజయంపై నీలినీడలు కమ్ముకున్నా.. చివరకు అది సుఖాంతమైంది. గుజరాత్ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక కావాల్సి ఉంది. విజయానికి తగినంత సంఖ్యాబలం ఉండడంతో బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, స్మృతి ఇరానీల విజయం ఖరారైంది. మూడో అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి సోనియా సలహాదారు అహ్మాద్ పటేల్ పోటీ పడుతున్నారు. ఈయన విజయానికి 45మంది సభ్యుల మద్దతు అవసరం. దీనికోసం తనవద్ద ఉన్న 43మంది సభ్యులు చేజారకుండా ఉండేందుకు కా ంగ్రెస్ వారిని బెంగళూరులోని శిబిరానికి తరలించింది.పది రోజుల పాటు శిబిరంలో ఉన్న కాంగ్రెస్ శాసనసభ్యులు రాజ్యసభ సభ్యుల ఎన్నిక మంగళవారం ఉండడంతో సోమవారం గుజరాత్‌కు చేరుకున్నారు. 43మంది సభ్యులున్న కాంగ్రెస్‌కు ఇద్దరు సభ్యులున్న ఎన్సీపీ మద్ధతుపై కీలకంగా మారింది. 2012లోనూ గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీలు కలిసే పోటీ చేశాయి. ఉన్నట్టుండి గుజరాత్‌లో రాజ్యసభ సభ్యుని ఎన్నికలో తాము ఏపార్టీ అభ్యర్థికి మద్దతివ్వాలనేదానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఎన్సీపి నేత ప్రఫుల్‌పటేల్ పేర్కొనడంతో కాంగ్రెస్ శిబిరంలో కలవరం మొదలయింది. రాజకీయ వ్యూహ ప్రతి వ్యూహాల్లో ఆరితేరిన అహ్మాద్‌పటేల్ ఎట్టకేలకు ఎన్సీపీ మద్దతు సాధించారు. తాజాగా తమ మద్దతు అహ్మాద్‌పటేల్‌కే ఉంటుందని ఎన్సీపి ప్రకటించడంతో అహ్మాద్‌పటేల్ విజయానికి అవసరమైన సంఖ్యాబలం చేకూరింది. దీంతో మూడో అభ్యర్థిగా పటేల్ విజయం ఖాయమైంది. ఇప్పటికి శిబిరం నుంచి వచ్చిన కాంగ్రెస్ సభ్యులు గుజరాత్‌లోనూ చేజారకుండా ఉండేందుకు వారిని రహస్యంగా ఒక్క చోటనే ఉంచినట్లు సమాచారం. ఓటింగ్ కోసం వారందరిని నేరుగా తీసుకురానునట్లు తెలుస్తోంది.

ఐటి అధికారుల ముందు విచారణకు హాజరైన కర్ణాటక మంత్రి శివకుమార్



బెంగళూరు, ఆగస్టు 7: ఆదాయ పన్ను ఎగవేత, ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో గత వారం రోజులుగా ఐటి అధికారులు కర్ణాటక విద్యుత్ మంత్రి డికె.శివకుమార్ ఇంటిపై, పలు చోట్ల ఉన్న ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఆకస్మిక దాడులు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు రూ.15కోట్ల విలువైన ఆస్తులున్నట్లు గుర్తించారు. వీటి పంచనామా కూడా పూర్తి చేశారు. ఈమేరకు ఆదాయానికి మించిన ఆస్థుల కేసు ఆయనపై నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో తమ ముందు విచారణకు హాజరుకావాలని మంత్రి శివకుమార్‌కు ఐటి శాఖ సమన్లు జారీచేసింది. దీంతో సోమవారం ఐటి అధికారుల ముందు ఆయన విచారణకు హాజరయ్యారు. ఆయన సోదరుడు బెంగళూర్ రూరల్ ఎంపి డికె.సురేష్‌తో పాటు ఆయన విచారణకు హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఐటి అధికారులు ఆయనను పలు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. వ్యాపారలావాదేవీలు, ఆస్థులు, పన్నుల చెల్లింపులు వంటి వాటిపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. ఐటి అధికారుల విచారణకు మంత్రి శివకుమార్ పూర్తిగా సహకరించారు. వారు కూడా విచారణలో ఆయన పట్ల మర్యాదగా వ్యవహరించారు. విచారణ అనంతరం మంత్రి శివకుమార్ ఈ విషయం వెల్లడించారు. ఐటి దాఖలుకు సంబందించిన వివరాలను తన ఆడిటర్‌ను సంప్రదించి చెబుతానని మంత్రి చెప్పారు. ఎప్పుడు అవసరమైనా విచారణకు తమ తమ సోదరుడు హాజరవుతారని ఎంపి డికె.సురేష్ తెలిపారు. ఇప్పటి వరకు వ్యక్తిగతంగా ఇక్కడకు చాలా సార్లు హాజరయ్యారని చెప్పారు. ఉదయం 11గంటల తర్వాత ఎప్పుడు రమ్మన్నా వస్తానని మంత్రి చెప్పారు. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల సంధర్భంగా కాంగ్రెస్‌కు చెందిన 44మంది శాసనసభ్యులను బెంగళూర్‌లోని రిసార్టులో ఉంచి అన్ని దగ్గరుండి తానే చూసుకుంటున్నారని మంత్రి శివకుమార్‌పై ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో ఈ దాడులు, కేసు, విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది

ఎన్ఎండిసికి 3 ప్రతిష్టాత్మక అవార్డులు



హైదరాబాద్ మేయర్ రామ్మోహన్ నుంచి ఎన్ఎండిసి అవార్డును స్వీకరిస్తున్న ఎజిఎం శ్రీనివాసరావు

హైదరాబాద్, ఆగస్టు 7: భారత పౌరసంబంధాల సొసైటీ (పిఆర్ఎస్ఐ) తెలంగాణ చాప్టర్ నుంచి జాతీయ గనుల అభివృద్ధి సంస్థ (ఎన్ఎండిసి)కి మూడు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. తెలంగాణ చాప్టర్‌కు సంబంధించి జరిగిన రెండో సదస్సులో ఈ అవార్డులను ప్రదానం చేసారు. ఎన్ఎండిసి సొంతంగా ఖణిజ్ భారతి అంతర్గత జర్నల్‌ను నిర్వహిస్తోంది. కార్పొరేట్ డైరీ 2017, వెబ్‌సైట్ ఎన్ఎండిసి డాట్‌కో డాట్ ఇన్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ అత్యుత్తమ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు పిఆర్ఎస్ఐ విశ్లేషించింది. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఎజిఎం సిహెచ్.శ్రీనివాసరావు ఎన్ఎండిసి తరపున ఈ అవార్డును హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ నుంచి అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.రమణాచారి, పిఆర్ఎస్ఐ అధ్యక్షుడు డా. సి.వి.నరసింహారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్ఎండిసి పౌరసంబంధాల కృషిని ప్రశంసించారు.

నాగార్జున అగ్రికెమ్ రాబడులు రూ.186.56 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 7: నాగార్జున ఆగ్రికెమ్ సంస్థ తొలి త్రైమాసికంలో నికర లాభాలు 1.97 కోట్లు ఆర్జించింది. మొత్తం రాబడులు 186.56 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. అంతకుముందు ఏడాది రాబడులు 182.84 కోట్లుగాను, నికరలాభం 2.29 కోట్లుగా నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎగుమతులపరంగా మార్కెట్‌లో కంపెనీకి సానుకూల సంకేతాలున్నాయని గత ఏడాదితోపోలిస్తే మార్కెట్ సానుకూలంగా ఉందని అన్నారు. ఫంగిసైడ్స్ పరంగా భారీ ఎగుమతుల ఆర్డర్లను తొలిత్రైమాసికంలో సాధించినట్లు వివరించారు. సకాలంలో రుతుపవనాలురావడం వల్ల దేశవ్యాప్తంగా కురిసిన సాధారణ సగటుకంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయరంగానికి మేలుచేసినందున అగ్రికెమ్ సంస్థలకు కూడా మార్కెట్‌పెరిగిందని కంపెనీ వివరించింది. జిఎస్‌టి అమలు కొంత తొలి త్రైమాసిక లాభాలపై ప్రభావంచూపించింది. అంతేకాకుండా అగ్రికెమ్‌పరంగా కొత్త ఉత్పత్తులను విడుదలచేసింది. జూలై - సెప్టెంబరు త్రైమాసికంలోనే ఈ కొత్త ఉత్పత్తులను మార్కెట్‌కు తెస్తామని, ఇందుకోసం ఆర్ అండ్ డి విభాగంలో పూర్తిస్థాయి పరిశోధన అభివృద్ధి జరుగుతున్నట్లు వెల్లడించింది. కస్టమర్లకు మరింత చేరువయ్యేందుకు అందుబాటులో మేలైన ఉత్పత్తులు అందించే లక్ష్యంతో అనేక ప్రతిష్టాత్మక కంపెనీలు నాగార్జున అగ్రికెమ్‌తో సాంకేతికపరంగా ఒప్పందాలు, తోడ్పాటుపొందాయని అన్నారు. దేశీయంగాను, ఎగుమతి మార్కెట్లలో నాగార్జున అగ్రికెమ్‌కు మరింత ముందుకు వెళుతుందన్నారు. కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం పెంచుకున్నదని, ఫైన్ కెమికల్స్, బయో కెమికల్స్ వంటి వాటిలో విశాఖజిల్లా పైడిభీమవరంలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టును ఏర్పాటుచేస్తోందన్నారు. ప్రస్తుతం భూసేకరణ జరుగుతున్నదని, మూడు నుంచి ఐదేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. కంపెనీ పేరు నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ నుంచి ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌గా మార్చినట్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ ఇందుకు సంబంధించి ఆమోదం తెలిపిందని నాగార్జున అగ్రికెమ్ కార్పొరేట్ హెడ్ ఎస్.మణిప్రసాద్ వెల్లడించారు.

రక్షాబంధన్ రోజే విషాదం

రెండేళ్ల చిన్నారిని చిదిమేసిన కారు



హైదరాబాద్ (సైదాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త: రక్షాబంధన్ పండుగ రోజే శుభం అశుభం తెలియని ఒక చిన్నారిని కారు రూపంలో మృత్యువు కబలించింది. పండుగ సంతోష ంలో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తు తెలియని కారు రూపంలో వచ్చిన మృత్యువు పెను విషాదాన్ని నింపింది. సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐఎస్ సదన్ డివిజన్ విష్ణునగర్‌లో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్న ఎ.రాజు కూతురు చైత్ర(2) తన అక్క రక్షిత(4)తో కలిసి సోమవారం రాఖీ పండుగ నాడు ఉదయం 8.30 గంటల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటుంది. ఇదే సమయంలో గుర్తు తెలియని కారు రోడ్డు పక్కన ఆడుకుంటున్న వీరి మీదకు దూసుకు వచ్చింది. ఈ సంఘటనలో చైత్ర అక్కడికక్కడే మృతి చెందింది. రక్షిత తృటిలో ప్రమాదం నుంచి బయటపడింది. చిన్నారిని ఢీకొట్టిన కారు ఆగకుండా వెళ్లిపోయింది. సంఘటన జరిగిన తర్వాత ఇంటి నుంచి బయటకు వచ్చిన తల్లిదండ్రులు తమ కూతరు రక్తపు మడుగులో పడి ఉండడం చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. అప్పటి వరకు ముద్దులొలుకుతూ అల్లరి చేసిన తమ గారాల పుత్రికను రక్తపు మడుగులో చూసి వారు గుండెలవిసేలా ఏడవడం చూసే వారి హృదయాలను కలిచివేసింది. రక్తపు మడుగులో ఉన్న చైత్రను స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. సిసి కెమరాల పుటేజిలను పరిశీలిస్తూ కారు, నిందితుడి ఆచూకి కనుగొనడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

రైళ్ల నిర్వహణ, సమయ పాలనలో దక్షిణ మధ్య రైల్వేదే అగ్రస్థానం: జిఎం

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: భారతీయ రైల్వే రంగంలో దక్షిణ మధ్య ఉత్తమమైన సేవలను అందిస్తుందని జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. ప్రధానంగా రైళ్ల నిర్వహణతోపాటు సమయపాలన విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రయాణీకులకు మెరుగైన సేవలను అందిస్తున్నారన్నారు. ఇందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తున్న డివిజనల్ మేనేజర్లకు జీఎం అభినందనలు తెలిపారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం జీఎం రైల్వేలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతోపాటు జోన్ పరిధిలోని విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల మేనేజర్లతో జీఎం వీడియో కాన్స్‌రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైళ్ల సమయానుకులంగా నడపడంలో భారతీయ రైల్వేలోనే దక్షిణ మధ్య రైల్వే ముందుందని తెలిపారు. రైళ్ల నిర్వహణలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. దీన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు డివిజనల్ మేనేజర్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని జీఎం విజ్ఞప్తి చేశారు. భద్రతకు సంబంధించి కూడా విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రయాణీకుల భద్రతకు అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలపట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రయాణీస్తున్న రైళ్ళకు వందశాతం రక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అన్ని స్థాయిలోని అధికారులు, ఉద్యోగులు విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. భద్రతకోసం దక్షిణ మధ్య రైల్వే అమలు చేస్తున్న మ్యాన్ ఆఫ్ మంత్ కార్యక్రమంద్వారా మరింత పురోగతి సాధించామన్నారు. భద్రత అవార్డులు ప్రతి ఒక్కరిని అప్రమత్తంగా ఉండేలా చేస్తుందన్నారు. ఎక్కడికక్కడ సమయాలనుకూలంగా అధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అప్రమత్తత కారణంగానే ప్రమాదకర పరిస్థితులను తప్పించడంలో దక్షిణ మధ్య రైల్వే విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ - కాకినాడటౌన్ ప్రత్యేక రైళ్లు

ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు సికింద్రాబాద్ - కాకినాడటౌన్‌తో పాటు హైదరాబాద్ - తిరుపతికి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ప్రత్యేక రైళ్ల వివరాలను సోమవారం అధికారులు విడు దల చేశారు.

సికింద్రాబాద్ - కాకినాడటౌన్ - సికింద్రాబాద్

సికింద్రాబాద్ - కాకినాడటౌన్ (07075) ప్రత్యేక రైలు ఈ నెల 11న సికింద్రాబాద్‌లో 17:55 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 5:50 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో కాకినాడ టౌన్ - సికింద్రాబాద్ (07076) ఈ నెల 12న కాకినాడ టౌన్‌లో 19:40 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 7:40 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. రెండు ఎసీ టు టయర్, రెండు ఎసీ త్రి టయర్, తొమ్మిది స్లీపర్ క్లాస్, ఐదు సెకండ్ జనరల్ క్లాస్, రెండు లగేజీ బోగీలతో నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు. విజయవాడ, గుడివాడ, కైకలూరు. ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట్ల స్టేషన్ల మీద రాకపోకలు సాగిస్తుంది.

హైదరాబాద్ - తిరుపతి - హైదరాబాద్

హైదరాబాద్ - తిరుపతి (07145) ప్రత్యేక రైలు 14న హైదరాబాద్‌లో 19 గంటలకు బయలుదేరి తర్వాత రోజు తిరుపతికి 8:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి - హై దరాబాద్ (07146) రైలు ఈ నెల 15న తిరుపతిలో 19:55 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 10 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. పన్నెండు స్లీపర్ క్లాస్‌లు, రెండు లగేజీ బోగీలతో కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

దేశవ్యాప్తంగా వేడుకగా రక్షా బంధన్

మోడీకి రాఖీకట్టిన 103 ఏళ్ల బామ్మ

రాష్ట్రపతి భవన్, రాజ్‌భవన్‌లోనూ వేడుకలు

న్యూఢిల్లీ/హైదరాబాద్: దేశవ్యాప్తంగా రక్షా బంధన్ సంబరాలు వేడుకగా జరిగాయి. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పర్వదినం సందర్భంగా సోమవారం పలువురు ప్రముఖులకు వారి సోదరీమణులు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులకు పలు స్కూళ్లకు చెందిన చిన్నారులు, మహిళలు రాఖీలు కట్టారు. రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కోవింద్ తొలిసారిగా తన సతీమణితో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఖీలు కట్టిన చిన్నారులకు చాక్లెట్లు ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 103 ఏళ్ల బామ్మ షర్బతీ దేవి రాఖీ కట్టి అత్యంత ఆనందానికి లోనైంది. బామ్మతో కాసేపు ముచ్చటించిన ప్రధాని ఆమె దీవెనలు కూడా అందుకున్నారు. ఇక హైదరాబాద్‌లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలువురు చిన్నారులు, మహిళలు, పాఠశాలల విద్యార్థులు రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్, ఆయన సతీమణి విమలా నరసింహన్‌కు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఇక ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కట్టి ఆయనను ఆశీర్వదించారు. కేసీఆర్ చెల్లెళ్లు విమల, సకల, జయ, లక్ష్మిబాయి, వినద కేసీఆర్‌కు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన సోదరీమణులకు చీరలను బహూకరించారు. ఇక సీఎం కేసీఆర్ కుమార్తె, ఎంపీ కవిత తన అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టారు. దీంతో పాటు ఒక హెల్మెట్‌ను బహూకరించారు. కేటీఆర్ కవితకు చేనేత చీరను కానుకగా బహూకరించారు.

చెన్నై డివిజన్‌లో పలు రైళ్ల మాడిఫికేషన్

నేటి నుంచి అమలుచేయనున్న దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: సౌతన్ జోన్‌లోని చెన్నయ్ డివిజన్ పరిధిలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే మాడిఫికేషన్ చేసింది. మాడిఫికేషన్ చేసిన రైళ్ల నిర్వహణను మంగళవారం నుంచే కొనసాగించనుంది. ఈ ట్రైన్ల సమయాలతో పాటు ఇతర అంశాల్లో ఎలాంటి తేడా లేకున్నా... ఒకే ట్రైన్‌ను రెండుగా విభజించ రాకపోకలు సాగించనున్నారు. వాటి వివరాలను సోమవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

చెన్నయ్ మూరే మార్కెట్ కాంప్లెక్స్ - తిరుపతి (66015)

చెన్నయ్ మూరే మార్కెట్ క్లాంప్లెక్స్ - అరకోణం (66015) రైలు చెన్నయ్‌లో 7:15 గంటలకు బయలుదేరి అరకోణానికి 9:10 గంటలకు చేరుకుంటుంది. తర్వాత అరకోణం - తిరుపతి (66039) రైలు అరకోణంలో 9:15 గ ంటలకు బయలుదేరి 11:15 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి - అరకోణం (66014) రైలు తిరుపతిలో 16:05 గంటలకు బయలుదేరి 18:35 గంటలకు అరకోణం చేరుకుంటుంది. అక్కడ నుంచి అరకోణం - చెన్నయ్ మూరే మార్కెట్ క్లాంప్లెక్స్(66040) రైలు అరకోణంలో 18:40 గంటలకు బయలుదేరి మూరే మార్కెట్‌కు 20:25 గంటలకు చేరుకుంటుంది.

చెన్నయ్ మూరే మార్కెట్ కాంప్లెక్స్ - తిరుపతి (66021)

చెన్నయ్ మూరే మార్కెట్ క్లాంప్లెక్స్ - అరకోణం (66021) రైలు చెన్నయ్‌లో 19:10 గంటలకు బయలుదేరి అరకోణానికి 20:35 గంటలకు చేరుకుంటుంది. ఆ తర్వాత అరకోణం - తిరుపతి (66049) రైలు అరకోణంలో 20:40 గంటలకు బయలుదేరి 23:25గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి - అరకోణం (66022) రైలు తిరుపతిలో 5:10 గంటలకు బయలుదేరి 7:15 5 గంటలకు అరకోణం చేరుకుంటు ంది. అక్కడ నుంచి అరకోణం - చెన్నయ్ మూరే మార్కెట్ క్లాంప్లెక్స్(66040) రైలు అరకోణంలో 7:20 గంటలకు బయలుదేరి మూరే మార్కెట్‌కు 9:05గంటలకు చేరుకుంటుంది.

చెన్నయ్ మూరే మార్కెట్ కాంప్లెక్స్ - నెల్లూరు (66035)

చెన్నయ్ మూరే మార్కెట్ క్లాంప్లెక్స్ - సూళ్ళూరు (66035) రైలు చెన్నయ్‌లో 7:45 గంటలకు బయలుదేరి సూళ్లూరుపేటకు 9:55గంటలకు చేరుకుంటుంది. తర్వాత సూళ్లూరుపేట - నెల్లూరు (66037) రైలు సూళ్లూరుపే టలో 10:05 గంటలకు బయలుదేరి 12 గంటలకు నెల్లూరుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నెల్లూరు- సూళ్లూరుపేట (66038) రైలు నెల్లూరులో 16 గంటలకు బయలుదేరి 18:20 సూళ్ళూరుపేటకు చేరుకుంటుం ది. అక్కడ నుంచి సూళ్ళూరుపేటల - చెన్నయ్ మూరే మార్కెట్ క్లాంప్లెక్స్(66038) రైలు సూళ్లూరుపేటలో 18:35 గంటలకు బయలుదేరి మూరే మార్కెట్‌కు 20:45 గంటలకు చేరుకుంటుంది.

పంద్రాగస్టు నేపథ్యంలో విమానాశ్రయాల్లో హై అలర్ట్

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: స్వాతంత్ర దినోత్సవం దగ్గర పడుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలలో హై అలర్ట్ ప్రకటించారు. ముంబాయి విమానాశ్రయంలో ఇటీవల ఓ మహిళా ప్రయాణీకురాలకి విమానం హైజాక్ చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేయడం, దీ ని తరువాత చోటుచేసుకున్న మరికొన్ని పరిణామాల నేపథ్యంలో దీనిపై అప్రమత్తమైన కేంద్ర హోం శాఖ అన్ని విమానాశ్రయాలలో ముందుగానే భద్రతను కట్టుదిట్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీతో పాటు ముంబాయి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా తదితర విమానాశ్రయాలలో బందోబస్తు పెంచారు. విమానాశ్రయాలో ప్రస్తుతం భద్రతా వ్యవహారాలను కేంద్ర పారిశ్రామిక భద్రతా విభాగం (సిఐఎస్ఎఫ్) పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర హోం శాఖ ఆదేశాల నేపథ్యంలో సిఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు సోమవారం సమావేశమై విమాన్నాశయాల్లో భద్రతపై సమీక్షించారు. అన్ని విమానాశ్రయాలలో బందోబస్తును పెంచాలని, ప్రయాణీకులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానితులను విచారించాలని, విమానాశ్రయంలోని లోపలి భాగంలో ఇతరుల ప్రవేశాలను పరిమితం చేయాలని అన్ని విమానాశ్రయాలలోని సిఐఎస్ఎఫ్ అధికారులను ఆదేశించారు. ఇక హైదరాబాద్ విమానాశ్రయం భద్రత వరకు వస్తే శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమ వారం ఉదయం నుంచి తనిఖీలను పెంచారు. జాగిలాలచే భద్రతా ఏర్పాట్లను చూస్తున్నారు. పేలుడు పదార్థాలను కనుగొనేందుకు తరీ ఫ్రదు పొందిన జాగిలాలను రంగంలో ంచారు. రన్‌వే ప్రాంతంలో విమానాశ్రయ సిబ్బందిని కూడా తనిఖీ చేశాకే అనుమతించారు. శంషాబాద్‌తో పాటు బేగంపేట్ విమానాశ్రయం వద్ద కూడా భద్రతను పెంచారు. బేగంపేట్ విమానాశ్రయంలో వైమానిక దళం, నావికా దళానికి చెందిన విమానాలతో పాటు తెలంగాణ సర్కారుకు చెందిన హెలికాప్టర్లు వుండడంతో భద్రతను కట్టుదిట్టం చేశారు.

ముగిసిన అమర్‌నాథ్ యాత్ర

శ్రీనగర్: శ్రీనగర్ లోయల్లోని అమర్‌నాథ్‌లో మంచుతో ఏర్పడే శివలింగాన్ని దర్శించుకునే అమర్‌నాథ్ యాత్ర ముగిసింది. జూన్ 29న జమ్ము కాశ్మీర్‌లోని రెండు మార్గాల ద్వారా ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర మంగళవారం రాఖీ పౌర్ణమితో సమాప్తమైంది. ఈ యాత్రలో భాగంగా ఈ ఏడాది మొత్తం 2.60 లక్షల మంది భక్తులు పరమ శివుడిని దర్శించుకున్నారు. శివుని పవిత్ర గధ, చారీముబారక్‌ను అమర్‌నాథ్‌కు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయడంతో ఈ యాత్ర ముగిసింది. కాగా ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. జూలై 10న బస్సుపై టెర్రరిస్టులు దాడి జరిపిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఎనిమిది మంది మృతి చెందగా, 21 మంది భక్తులు గాయపడ్డారు. ఈ దాడుల నేపథ ్యంలో అమర్‌నాథ్ యాత్రికులకు మరింత భద్రత పెంచారు. 16 జూలైన జరిగిన రోడ్డు ప్రమాదంలో 16 మంది ప్రయాణికులతో సహా ఇతర ప్రమాదాల్లో, గుండెపోటుతో దాదాపు 40 మంది భక్తులు మృతి చెందారు.

శ్రీవారి వెలుగుతో దేశాన్ని

శక్తిమంతం చేస్తా

తిరుమలలో వెంకయ్యనాయుడు



సోమవారం తిరుమలలో శ్రీవారి ధ్వజస్తంభానికి మొక్కుతున్న వెంకయ్యానాయుడు దంపతులు

తిరుమల,ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనంతో నూతన ఉత్సాహం, ధైర్యం, స్వాంతన,స్ఫూర్తి వస్తుందని, శ్రీవారిలో కనిపించిన వెలుగుతో శక్తివంతమైన దేశంగా భారత్‌ను మార్చేందుకు ఉపయోగిస్తానని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. శ్రీవారిని దర్శించుకున్న తరువాత తనకు కొత్తవెలుగు కనిపించిందని, ఈ వెలుగుతో దేశాన్ని మరింతముందుకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తానని తెలిపారు. తనకు చిన్నవయస్సు నుంచి ఆధ్యాత్మికభావన ఉందని, 8వతరగతి చదువుకునే రోజులనుంచి ఇప్పటి వరకు ప్రతిఏడాది తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నట్లు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. పండుగలు, పవిత్రరోజుల్లో తిరుమలకు వచ్చి భక్తులను ఇబ్బంది పెట్టడం తనకు ఇష్టంలేదన్నారు. శ్రీవారి ఆశీస్సులవల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. సమాజంలో ప్రతి వ్యక్తికి దైవచింతన, భక్తి,ఆరాధన,ఆధ్యాత్మికభావన వుంటే మంచిప్రవర్తన, సత్‌బుద్ధి లభిస్తాయన్నారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు తొలిసారిగా ఇష్టదైవం శ్రీవారిదర్శనార్థం తిరుమలకు చేరుకున్నారు.

-ఆలయసాంప్రదాయంతో స్వాగతం: ఉపరాష్ట్రపతి హోదాలో తొలిసారిగా తిరుమలకు విచ్చేసిన వెంకయ్యనాయుడు కుటుంబసభ్యులకు సోమవారం ఉదయం ఆలయసాంప్రదాయప్రకారం టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు,అర్చకులు స్వాగతం పలి కారు. మహాద్వారంనుంచి ఆలయంలోనికి చేరు కున్న వెంకయ్యనాయుడు కుటుంబం ధ్వజస్తం భానికి మొక్కారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు.



సోమవారం రాఖీపౌర్ణమి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



సోమవారం రాఖీపౌర్ణమి సందర్భంగా విజయవాడలో మంత్రి నారా లోకేష్‌కు రాఖీ కడుతున్న మహిళలు

పోలవరంలో ఐకాన్ బ్రిడ్జి

పైలాన్ నుండి 300 మంది పర్యాటకులు చూసేలా ఏర్పాటు

టెన్సా ఇండియా కంపెనీ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

పోలవరం, ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి (ఏలూరు): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జోరు వానలో జర్రున జారే రోడ్లను సైతం లెక్కచే యకుండా సోమవారం మధ్యాహ్నం పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలవరం దేశంలో ప్రధానమైన పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందు తుందని పోలవరం ప్రాజెక్టును చూసేందుకు పర్యాటకులు విశేషంగా వస్తారని అందువల్ల ప్రాజె క్టు ప్రాంతంలో ప్రపంచలోనే అత్యంత అందమైన ఐకాన్ బ్రిడ్జిని నిర్మించాలని ఆదేశించారు. ఈ మేరకు ఐకాన్ బ్రిడ్జ్ నిర్మాణంపై టెన్సా ఇండియా కంపెనీ ప్రతినిధి మారియో డిజైన్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి చూపించారు. బ్రిడ్జి నిర్మాణంలో 1040 మీటర్లు ఉంటుందని బ్రిడ్జి మధ్యభాగంలో పైలాన్ నిర్మా ణంపై నుండి 300 మంది ప్రజలు ప్రాజెక్టు పరి సర ప్రాంతాలను వీక్షించేందుకు వీలుగా నిర్మి స్తారని తెలిపారు. ఐకాన్‌బ్రిడ్జి నిర్మాణానికి సం వత్సర కాలం పడుతుందన్నారు. పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ఇదే సమయంలో రెస్టారెం ట్‌లు నిర్మించాలని ఇందుకు అవసరమైన ప్రతిపా దనలను కూడా అందించాలని మారియోను సిఎం కోరారు. ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1 గంట సమయంలో పోలవరం ప్రాజెక్టుకు వచ్చారు. ప్రాజెక్టు నిర్వాసితులకు సంబందించి సమీ క్షించారు. వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రధానంగా ఎక్కువ సమయాన్ని నిర్వాసితుల సమస్యలపై కేటాయించారు. భూమికి భూమి ఇళ్ళ నిర్మాణం తదితర పనులను వెంటనే పూర్తిచేయాలని 2018 మే నెల నాటికి నిర్వాసితులకు కొత్త భవనాలను నిర్మించాలని ఆయన సూచించారు. నిర్వాసితుల విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేసినా చర్యలు తప్పవని హెచ్చ రించారు. జిల్లాలోని పోలవరం, కుక్కునూరు, ఏలేరుపాడు మండలాల్లోని నిర్వాసితులకు 12 కాలనీలు, గిరిజనేతరులకు ఒక కాలనీ నిర్మిం చాలని ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లాలో గిరిజినలకు 21 కాలనీ గిరిజనేతరులకు ఒక కాలనీ నిర్మించాల్సి వుంటుందన్నారు. అందరికి భూమికి భూమి ఇవ్వాలని ఇందుకు అవసరమైన భూసేకరణ వెంటనే పూర్తిచేయాలన్నారు. నిర్వాసితులకు అందించే నష్టపరిహారం పునరావాసం తదితర అంశాలపై చర్చించారు. నిర్వాసితుల పునరావాస విషయంలో వారికి ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయడంలో జిల్లా కలెక్టర్ కాటం నేని భాస్కర్ రూపొందించిన విధానాన్ని ఇకపై ఉభయగోదావరి జిల్లాల్లోని నిర్వాసితుల అందరి విధానాలను అదే విధానంలోరూ పొం దించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ ప్యా కేజి కింద అందించిన ఇళ్ళను జియో ట్యాంగింగ్ చేసి ఆన్‌లైన్‌లో పొందుపరచమన్నారు. ఇండ్లనిర్మాణాన్ని అనుకున్న సమయంలో పూర్తిచేసేందుకు ప్రత్యేక పర్యవేక్షణాధికారిని చర్యలు తీసుకోమన్నారు. నిర్వాసితులకు నిర్మించే కాలనీల్లో కరెంటు, త్రాగునీరు, వీధిదీపాల సదుపాయం, రహదారులు,డ్రయినేజి వంటి మౌళిక సదుపాయాలను వెంటనే కల్పించేలా చర్యలు తీసుకోమన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజికి భూసేకరణకు నిధుల లోటు లేదని తెలిపారు. నెలవారీ ఖర్చులకు అవసరమయ్యే నిధులను ప్రతిపాదించి పంపితే విడుదల చేస్తామన్నారు. 2013 ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం పునరావాస కార్యక్రమాలు అమలు చేయమన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాస ఏర్పాట్లుకు భూసేకరణకు రూ.1000 కోట్లు పశ్చిమ గోదావరికి, రూ.810 కోట్లు తూర్పుగోదావరికి అవసరమౌతాయని కలెక్టర్లు భాస్కర్, కార్తికేయలు ముఖ్యమంత్రికి వివరించారు. గత వారం రోజులుగా జరిగిన పనుల్లో 3.16 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనిజరిగిందని స్కిల్‌వే కాంక్రీటు పనులకు సంబందించి 10515 క్యూబిక్ మీటర్ల మట్టి పని జరిగిందన్నారు. డ్రయాఫ్రమ్‌వాల్ పనులను కూడా వేగవంతం చేయాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎక్సైజ్‌శాఖా మంత్రులు కె.ఎస్ జవహర్, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు ఎం.పి. తోట సీతారామలక్ష్మి, జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ కుమార్, ఇంజినీర్ ఇన్‌ఛీఫ్ ఎం. వెంకటేశ్వరరావు, గిరిధర్ రెడ్డి, పోలవరం ప్రాజెక్టు అధారటి సభ్యులు ఆర్‌కె గుప్త, ఎపి జన్కో ఛీఫ్ ఇంజినీర్ రత్నరాజు, ఎమ్మెల్యేలు మొడియం శ్రీనివాస్, బడేటి కోట రామారావు, జి.రామాంజనేయులు, మాధవ ు, తదితరులు పాల్గొన్నారు.

అబార్షన్‌లో వైద్యం వికటించి యువతి మృతి

హైదరాబాద్ (వనస్థలిపురం), ఆగస్టు 7 ప్రభాతవార్త: వైద్యం వికటించడంతో ఓ యువతి మృతిచెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పటాన్ చెరుకు చెందిన హారిక(21) ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కాలేజీలో రెండో చదువుతూ బీఎన్‌రెడ్డినగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటుంది. గత కొంతకాలంగా హారిక దూరపు బంధువు అయిన సైదాబాద్‌కు చెందిన ఫొటోగ్రాఫర్ మధు(23)తో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో హారిక గర్భం దాల్చడంతో, అబార్షన్ కొరకు వనస్థలిపురం కమలానగర్‌లోని అనూష మెటర్నిటీ నర్సింగ్ హోంలో శనివారం చేర్పించాడు. డాక్టర్ గిరిజారాణి హారికకు ఆదివారం చేసిన చికిత్స వికటించి హారికకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో వైద్యులు వెంటనే హారికను ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లమని చెప్పడంతో మధు అంబులెన్స్‌లో తీసుకెళ్తుండగా పరిస్థితి విషమించి దిల్‌సుఖ్‌నగర్‌లోని కమలా ఆస్పత్రిలో చేర్పించాడు. వైద్యులు ఆమెను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో డాక్టర్లు మలక్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు కేసును వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. హారిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని, ప్రియుడు మధు, డాక్టర్ గిరిజారాణిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా యువతికి చికిత్స చేసిన అనూష నర్సింగ్ హోంపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓకు సూచించినట్లు ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ తెలిపారు.



మృతురాలు హారిక



ప్రియుడు మధు

పూటకో మాటతో రాష్ట్రంలో తుగ్లక్ పాలన

నిన్న మద్దతిచ్చి నేడు డ్రామాలా?

కెసిఆర్‌కు ఇంగితజ్ఞానం ఉండాలి: టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు పూటకో మాటతో తుగ్లక్ పాలన చేస్తున్నారని, నిన్న మద్దతిచ్చి నేడు డ్రామాలాడుతున్నారని టిపిసిసి ప్రధానకార్యదర్శి దాసోజు శ్రవణ్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ జిఎస్‌టిపై న్యాయపోరాటం చేస్తామంటూ సిఎం కెసిఆర్ మాట్లాడడానికి ఇంగిత జ్ఞానం ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై కోర్టుకు వెళ్లేవారిని సన్నాసులు దద్దమ్మలు అని తిట్టిన కెసిఆర్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని న్యాయపోరాటం చేస్తారని ప్రశ్నించారు. ముస్లీం రిజర్వేషన్‌ల విషయంలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తానన్న కెసిఆర్ రాష్ట్రంలో ధర్నాచౌక్‌ను ఎత్తేశారని ఆరోపించారు. మోడీతో ఏ చీకటి ఒప్పందం కుదుర్చుకుని జిఎస్‌టి బిల్లును శాసనసభలో ఆమోదించారని ప్రశ్నించారు. జీఎస్‌టి సమావేశాలకు ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ వెళ్లాల్సి ఉండగా కెసిఆర్ కొడుకు కెటిఆర్ ఎలా వెళ్తాడని ప్రశ్నించారు. జిఎస్‌టి మండలి సమావేశంలో తెలంగాణ తరపున పాల్గొన్న కెటిఆర్ సమావేశాన్ని నిరసించి ఎందుకు బహిష్కరించి రాలేదన్నారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్‌టి ఎత్తివేయించలేని కెటిఆర్ ఇవాళ చేనేత సంబరాలు నిర్వహించడం ఒక మోసమని అన్నారు.చేనేతను ఉద్యమంగా చేసి బ్రిటీష్ వారితో పోరాటం చేశామని, అదే స్ఫూర్తిగా నేడు చేనేతపై జిఎస్‌టి విధించడం స్వాతంత్ర స్ఫూర్తికి విరుద్ధమని దీనికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పార్లమెంట్‌లో పోరాటం చేయాల్సిన టిఆర్ఎస్ ఎంపిలు గాడిద పండ్లు తోముతున్నారా అని ప్రశ్నించారు. నేరెళ్ల బాధితులకు మంత్రి కెటిఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే సిరిసిల్ల ఎస్పీపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలన్నారు. లేనట్టయితే దళితులు తెలంగాణ సర్కారుకు కర్రుకాల్చి వాతలు పెడతారని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.

ఆర్టీసిలో 'కారుణ్య నియామకాల్లో' అదనపు ఆర్థిక సాయం

ఉద్యోగం వద్దనుకుంటే రూ.5 లక్షల పరిహారం!

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఆర్టీసీలో కారుణ్య నియామకాల్లో మార్గదర్శకాలను తాజా మార్పులు, చేర్పులు చేశారు. ఈపథకంలో అదనపు ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా ఆర్టీసీలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యగం ఇచ్చే 'బ్రెడ్ విన్నర్ పథకం'లో మరో అదనపు లబ్ది చేకూర్చేందుకు ఆర్టీసీ సిద్ధమైంది. ఉద్యోగం అవసరం లేదని కుటుంబ సభ్యులు లిఃతపూర్వకంగా రాసిస్తే..రూ.5 లక్షల ఆర్థిక చేయూత అందించే వెసులుబాటు కల్పించింది. ఈనెల 4వ తేదీ నుంచి దీన్ని అమల్లోకి తెచ్చినట్లు ఆర్టీసీ తెలిపింది. కాగా ఇప్పటి వరకు ఉద్యోగం వద్దనుకునే క్లాస్-1 కేటగిరీ సిబ్బందికి రూ.1.5 లక్షలు, క్లాస్-2కి రూ.1.25 లక్షలు, క్లాస్-3 కార్మికులకు రూ. లక్ష వరకు ఆర్థిక చేయూత ఇచ్చేవారు. కానీ 1999 తర్వాత కారుణ్య నియామకాల అమలు నిలిచిపోవడంతో ఆర్థిక చేయూత కూడా ఆగిపోయింది. కార్మిక సంఘాల పోరాట ఫలితంగా 2013లో దాన్ని పునరుద్ధరించారు. అదే సమయంలో ఆర్థిక చేయూత కూడా పెంచాలని డిమాండ్ చేసినా ఫలితం లేకపోయింది. కానీ ఇప్పుడు అన్ని కేటగిరిల కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

ఇదిలా ఉండగా ఓ పథకానిన పునరుద్ధరించినా..రివిజన్ పాత తేదీ నుంచే అమలులోకి వస్తుంది. కానీ తాజా పథకం విషయంలో దాన్ని పాటించక పోవడాన్ని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్థిక చేయూత ఆగస్టు నుంచే వర్తింపచేయడం సరకాదని, 2013లో పథకం పునరుద్ధరించినందున ఆర్థిక చేయూతనూ అప్పటి నుంచే అమలు చేయాలని కార్మిక నేతలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈనిర్ణయం రావటం సంతోషమని మరికొందరు నాయకులు చెబుతున్నారు. గరిష్టంగా కండక్టర్ పోస్టునే ఇస్తున్నారనీ, మెరుగైన విద్యార్హతలున్న వారికి పెద్ద పోస్టులు ఇచ్చే విధానం కావాలని ఆయా కార్మిక సంఘాల కోరుతున్నాయి.

రాచకొండ పరిధిలో డ్రోన్ల వాడకంపై నిషేధం

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జంట నగరాలలో నిషేధం వున్న డ్రోన్లతో పాటు రిమోట్‌తో నడిచే చిన్న, తేలికపాటి పాటి విమానాలు, మానవరహిత విహంగాలపై రాచకొండ పరిధిలోనూ నిషేధించారు. ఈ మేరకు రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఉగ్రవాద కదలికలు, అసాంఘీక శక్తుల కార్యకలాపాలు కొనసాగే వీలుందన్న నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలో ఈ నిషేధాజ్ఞలు విధించారు. ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థలు సైతం ఎలాంటి పంక్షన్లలోనూ వీటిని వాడేందుకు వీల్లేదు. సర్కారీ విభాగాలు కూడా వీటి వాడకంపై ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతిని తీసుకోవాల్సి వుంటుంది. రాచకొండ పరిధిలో ప్రైవేటు ఫంక్షన్ల నిర్వాహకులు, ఇంకొన్ని సంస్థలు డ్రోన్లను వాడుతుండడంతో కమిషనర్ ఈ నిషేధాజ్ఞలు జారీ చేశారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటారు. ఈ నిషేధాజ్ఞలను ఆయా ప్రాంతాల పోలీసులు కచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

అమెరికా పర్యటన నుంచి వచ్చిన కడియం

డీఎస్సీపై క్లారిటీనిచ్చే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తన విదేశీ పర్యటనను ముగించుకున్నారు. ఇటీవల అమెరికా పర్యటనను వెళ్ళిన ఆయన తిరిగి మంగళవారం హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. మంగళవారం వరంగల్ జిల్లాలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొనున్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న కడియం లేకపోవడంతో డిఎస్సీ నోటిఫికేషన్‌పై కొంత అస్పష్టత ఉందనే అభిప్రాయాలు న్నాయి. ఇటీవల టెట్ ఫలితాలు విడుదల కావడంతో నిరు ద్యోగులు డిఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. దీనిపై విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్న కడియం శ్రీహరి ప్రకటన కోసం అభ్యర్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే వరంగల్ పర్యటనను ముగించుకొని తిరిగి నగరానికి చేరుకున్న కడియం డీఎస్సీపై క్లారిటీ ఇచ్చే అవకాశముందనే ఆశాభా వాన్ని నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.58 కోట్లు

తిరుమల, ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీవేంకటేశ్వరస్వామివారిని సోమవారం సాయంత్రం 4.30 గంటల వరకు 39,144వేలమంది భక్తులు దర్శనంచేసుకున్నారు. చంద్రగ్రహణంకారణంగా ఆలయాన్ని సాయంత్రం 4.30గంటలకు మూసివేశారు. మంగళవారం ఉదయం భక్తులను వైకుంఠంక్యూకాంప్లెక్స్‌లోనికి అనుమతిస్తారు. భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపుల్లో శ్రీవారి హుండీ ఆదాయం దాదాపు 2.58కోట్లురూపాయలు చేకూరింది.

తిరుమల రెండోఘాట్‌లో అదుపు తప్పిన సుమో

విశాఖ భక్తులకు తీవ్రగాయాలు

తిరుమల,ఆగస్టు 7 ప్రభాతవార్త: తిరుపతినుంచి తిరుమలకు వెళుతున్న ఓసుమో అదుపుతప్పి రెండోఘాట్‌లో పిట్టగోడను ఢీకొని కాలువలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో విశాఖ పట్నంకుచెందిన పార్వతమ్మ(30)తలకు తీవ్రగాయాల య్యాయి. మరో ముగ్గురుకి స్వల్పగాయాలయ్యాయి.చిన్నపిల్లలు గాయాలతో బయటపడ్డారు. సోమవారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది.

78 మంది మందు బాబులకు జైలు

ముగ్గురికి 20 రోజులు, ఆరుగురికి 10 రోజులు జైలు

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జంట నగరాలలోని పలు ప్రాంతాలలో గడచిన వారం రోజుల వ్యవధిలో పోలీసులు నిర వ్వహించిన డ్రంకన్ డ్రైవింగ్ దాడుల్లో మొత్తం 557 మంది మందుబాబులు పట్టుబడగా ఇందులో 78 మందికి ఎర్రమంజిల్ కోర్టు పలు రకాల జైలు శిక్షలు విధించింది. ఇందులో ముగ్గురికి 20 రోజులు, ఆరుగురికి పది రోజులు, నలుగురికి వారం రోజులు, మరో నలుగురికి ఆరు రోజులు, ఏడుగురికి ఐదు రోజులు, తొమ్మిది మందికి నాలుగు రోజులు, ముగ్గురికి మూడు రోజులు, 42 మందికి రెండు రోజుల జైలు శిక్ష పడింది. కాగా వీరి నుంచి 11 లక్షల 93 వేల 700 రూపాయల జరిమానా వసూలు చేసినట్లు ట్రాఫిక్ డిసిపి రంగ నాథ్ సోమవారం మీడియాకు తెలిపారు. జైలు శిక్షలకు గురైన మందు బాబులకు భవిష్యత్తులో సర్కారు ఉద్యోగాలు, పాస్‌పోర్టులు, వీసాలు రావడం కష్టంగా వుంటుం దని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మందుబాబులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. కొద్ది మోతాదులో మద్యం సేవించి తొలిసారిగా పట్టుబడ్డ వారికి గోషామ హల్‌లోని పోలీసు శిక్షణా కాలేజీలో కౌన్సిలింగ్ ఇచ్చారు.

చంద్రగ్రహణం ఎఫెక్ట్

ముందుగానే ఆలయాల మూసివేత

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: చంద్రగ్రహణం కారణంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలు సోమవారం మూతపడ్డాయి. చంద్రగ్రహణం ప్రభావం రాత్రి 10-52 నుంచి అర్ధరాత్రి 12-48 ని.ల వరకు కొనసాగింది. దీంతో రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలైన యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ వంటి దేవాలయాలను సాయంత్రం నుంచే మూసివేశారు. అన్ని రకాల దర్శనాలను నిలిపివేశారు. గ్రహణం పూర్తిగా వీడిన అనంతరం మంగళవారం ఉదయం ఆలయంలో సంప్రోక్షణ నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కొన్ని ఆలయాలలో గ్రహణం సందర్భంగా హోమాలను సైతం నిర్వహించారు.

ఆక్వారంగంలో అభివృద్ధి చెందిందెవరు?

భూమున్న రైతాంగమా? కష్టపడిన కూలీలా?

దుర్గంధంలో కొట్టిమిట్టాడుతున్న గ్రామాలు

మండవల్లి:అగస్టు:7(ప్రభాతవార్త): అక్వారంగం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందిందని దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు అధికారులు,ప్రజాప్రతినిధులు వేదికలపై గొప్పలు చెబుతున్న కోట్లాదిరూపాయిల అదాయం తెస్తున్న అక్వారంగం ద్వారా అభివృద్ధి చెందినది ఎవ్వరనేది?ప్రశ్నగా మారింది. చేపల చెరువులు,రొయ్యలచెరువులు త్రవ్వకాలకు ఇచ్చిన రైతులు, కష్టపడిపనిచేసే రైతుకూలీలు అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అనేవిధంగా ఉండగా పట్టణాల నుండి వచ్చిన సంపన్నవర్గాలను అక్వా రంగం కుబేరులుగా మార్చిందనే వ్యాఖ్యలు సర్వదా వినిపిస్తున్నాయి. గోదావరిజలాల నుండి కోస్తా జిల్లాల వెంబడి వున్న అక్వారంగం ప్రతిరోజు కోట్లాదిరూపా యిల అక్వాను రవాణా చేస్తున్నప్పటకి భూములు ఇచ్చిన రైతులు కష్టపడిపనిచేస్తున్న కూలీలు నేటికి పేదరికంలో మగ్గుతూనే ఉన్నారు.ఎకరం రొయ్యల చెరువు త్రవ్వకాలు చేపట్టాలంటే రూ.3 లక్షలు పైబడి ఖర్చు అవుతుం దని ఇదేవిధంగా భూయజమానులకు మొదటి 6 సంవత్సరాలకు ఎకరానికి రూ.25 వేలు మాత్రమే లీజు చెల్లించడం జరుగుతుందని ఈ విధంగా కోట్లాదిరూపాయిలు ఖర్చుకానున్నప్పటకి పట్ట ణాల నుండి వస్తున్న సంపన్నవర్గాలు కొత్తచెరువుల కోసం నోట్లకట్లను పరుస్తున్నప్పటకి గుర్తించని అదాయశాఖ అధికారులు బ్యాంకులలో రూ 2 లక్షలు డిపాజిట్ వేస్తేచాలు పలు అంక్షలను ప్రవేశపెడుతు న్నారని అక్వారంగం ద్వారా ప్రభుత్వానికి వచ్చే అదాయం కన్నా ప్రభుత్వానికి ఎగనామం పెట్టే సొమ్మే ఎక్కువని పలువురు బాహటకంగా తెలపడం జరుగుతుంది. చేపలచెరువుల ద్వారా గ్రామీణ ప్రాంతం కళాహీనంగా మారిందని ఉపాధిపనులు లేక వ్యవసాయకూలీలు గ్రామాలు వదిలి వలసలు వెల్లడంతో పాడిపంటలతో కళకళాడే పల్లెసీమలు కళాహీనంగా మారుతున్నాయి. త్రాగడానికి నీరులేదు పశువులు కూడా తిరిగే మార్గాలులేక పశుపోషణ కూడా అంతరించిపోతుందని రొయ్యల,చేపల వ్యాధు లతో మృతిచెందిన గ్రామాలు కూడా దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులను ఎదొర్కొంటున్నారు.గతంలో పట్టణాలలో త్రాగునీరు కొనుగోలుచేసినా పల్లె ప్రజలు నవ్వుకునేవారని నేడు పల్లెలో కూడా నీరు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడటం దారుణంగా మారిందని తెలుపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో చేపలచెరువుకు ధరఖస్తు చేసుకున్న అధికార యంత్రాంగం అ ప్రాంతానికి వెల్లి పంటభూములను పరిశీలించి వ్యవసాయానికి అనూకూలంలేని పరిస్థితులలో అనుమతులు ఇవ్వడం జరిగేదని ప్రస్తుతం ధరఖస్తు చేసుకున్న అ ప్రాంతానికి వెల్లి చూసే నాధుడే లేరని పంటభూముల మధ్య కూడా చెరువు త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని కొన్ని ప్రాంతాలలో చెయ్యి తడిపితేచాలు చెరువు ప్రత్యక్షమయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటాన్నరని అనుమతులు లేకున్నా అనుమ తులు వచ్చినట్లు రైతులను మభ్యిపెడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అక్వారంగం ద్వారా రహదార్లు పూర్తిగా ధ్వంసమై కోట్లాది రూపా యిలు ప్రభుత్వ అదాయాన్ని నిరూపయోగం చేస్తున్నాయ్యని పల్లెగ్రామాలు సైతం అక్వారంగం పూర్తిగా దెబ్బతినే విధంగా చేస్తున్నదని అభివృద్ధి ద్వారా కోట్లాదిరూపా యిలు సంపాదిస్తున్న గ్రామీణ ప్రజల అరోగ్యాలను కూడా అనారోగ్యాలను చేస్తున్నారని ప్రస్తుతం దేశంలోనే మొదటిస్థానం రోగాలు కూడా వెంటాడు తున్నాయ్యని అక్వారంగమా నీ అభివృద్ధి ఎవ్వరికి అనేది గ్రామీణ ప్రాంతాలలో లక్షడాలర్ల ప్రశ్నగా మారింది.

భారత్‌తో పాక్ క్రికెట్ మ్యాచ్‌లు ఆడొద్దు: మియాందాద్



ఇస్లామాబాద్: ప్రపంచ వేదికలపై భారత జట్టుతో మ్యాచ్‌లను బహిష్కరించాలని పాకిస్తాన్‌కి ఆదేశ మాజా క్రికెటర్ జావెద్ మియందాద్ సూచించాడు. గత కొంతకాలంగా పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడేం దుకు భారత్ అయిష్టత చూపుతుండటంతో కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు ఇదే తగిన సమయమని అతను వివరించాడు. ప్రపంచకప్ లాంటి టోర్నీలో ఈ దాయాది దేశాల మధ్య మ్యాచ్ లేకపోతే అవికళ తప్పుతాయని అప్పుడు దిగొచ్చి సమస్యని పరిష్కరిస్తుందని జావెద్ సూచించాడు. మాట నెగ్గించు కునేందుకు పాకిస్తాన్ ఇదే తగిన సమయం. ద్వైపాక్షిక సిరీస్‌లపై భారత్‌కి ఆసక్తి లేనప్పుడు, మ్యాచ్‌ల కోసం మనం తరుచూ అభ్యర్థించాల్సిన అవసరం లేదు. అన్ని ఐసిసి టోర్నీలో భారత్‌తో ఆడటాన్ని మొదట బహిష్కరించండి. ఇదే జరిగితే, ఆ టోర్నీలో ఐసిసికి ఆర్థికంగా నష్టం వస్తుంది. అప్పుడు అదే భారత్‌ను ఒప్పిస్తుంది. ఒక వేళ భారత్‌ని ఒప్పించడంలో ఐసిసి విఫలమైతే మనల్ని వారితో ఆడమని ఎలా అడుగుతుంది? అని మియందాద్ ప్రశ్నించాడు.

క్రికెటర్ శ్రీశాంత్‌పై నిషేధం ఎత్తివేత

కేరళ హైకోర్టువబిసిసిఐకి ఆదేశాలవ- సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బిసిసిఐ వెల్లడి

న్యూఢిల్లీ: టీమిండియా ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్‌కు కేరళ హైకోర్టులో ఊరట లభించింది. శ్రీశాంత్‌పై బిసిసిఐ విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలని కేరళ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 2013లో ఐపిఎల్‌లో స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో ఢిల్లీ పోలీసులు శ్రీశాంత్‌ను అరెస్టు చేయడంతో బిసిసిఐ అతనిపై జీవితకాల నిషేధం విధించింది. గతేడాది ఢిల్లీ పోలీసులు ఫిక్సింగ్‌పై సరైన ఆధారాలు చూపలేకపోవడంతో ఢిల్లీలోని ట్రయల్ కోర్టు కూడా స్పాట్ ఫిక్సింగ్ కేసులో శ్రీశాంత్‌ను నిర్ధోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు తర్వాత తనపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీశాంత్ బిసిసిఐని కోరినప్పటికీ బోర్డు తిరస్కరించింది. నిషేదంపై గత రెండేళ్లుగా బిసిసిఐతో పోరాడుతున్న శ్రీశాంత్ గత మార్చిలో కేరళ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చినా బోర్డు తనను కావాలని వేధిస్తోందని పిటిషన్ వేశాడు. నిర్ధోషిగా కోర్టు ప్రకటించిన తర్వాత కూడా తనపై నిషేధాన్ని ఎత్తివేయక పోవడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని అతను వాదించాడు. ప్రాథమిక సమాచారంతోనే ఢిల్లీ పోలీసులు తనను అరెస్టు చేశారని, ఆ సమాచారం ఢిల్లీ కోర్టు ముందు ఉంచగా తిరస్కరించినట్లు వెల్లడించాడు. నిషేధం ముందు కనీసం తన వాదనని కూడా బిసిసిఐ వినకపోవడం శోచనీయమని అప్పట్లో శ్రీశాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై స్పందించిన హైకోర్టు అతడు నిర్ధోషిగా తేలినా బోర్డు ఎలా నిషేధిస్తుంది..? సహజ న్యాయాన్ని తిరస్కరించడమే అవుతుందని తీర్పు సందర్భంగా కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది. 2013లో శ్రీశాంత్‌తోపాటు ఇద్దరు రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు అజిత్ చండీలా, అంకిత్ చవాన్‌లను స్పాట్‌ఫిక్సింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనేపథ్యంలో బిసిసిఐ శ్రీశాంత్‌పై నిషేదం విధించింది. దీంతో పాటు స్కాట్లాండ్ క్రికెట్‌లీగ్ 2017లో ఆడేందుకు చూసిన శ్రీశాంత్‌కి నిరభ్యంతర పత్రం జారీ చేయడానికి బిసిసిఐ నిరాకరించింది. తాజాగా హైకోర్టుతీర్పుతో శ్రీశాంత్ ట్విట్టర్‌లో ఆనందం వ్యక్తం చేశాడు.



హైకోర్టు తీర్పుపై స్పందించిన బిసిసిఐ: భారత ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్‌పై ఉన్న జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలని కేరళహైకోర్టు తీర్పునివ్వడంపై తాజాగా బిసిసిఐ స్పందించింది. కేరళ హైకోర్టు తీర్పు ఈరోజే ఇచ్చింది. బిసిసిఐ న్యాయ విభాగం దాన్ని పరిశీలిస్తుండటంతో ప్రస్తుతం ఏమి మాట్లడలేను. ఆ విభాగం ఇచ్చే సూచనల్ని బోర్డు సభ్యులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుం టామని బిసిసిఐ తాత్కాలిక అధ్యక్షుడు సి.కె. ఖన్నా వెల్లడించారు. మరోవైపు కేరళ క్రికెట్ అసో సియేషన్ ఈతీర్పుపై సంతోషం వ్యక్తం చేసింది. శ్రీశాంత్‌కి మొదటి నుంచి అసోసియేషన్ మద్ద తుగా నిలుస్తోంది. ఢిల్లీ పోలీసుల అరెస్టు, కోర్టు వ్యవహారాల్లో అతనికి తోడ్పాడునందించాం. శ్రీశాంత్ మళ్లీ కేరళ జెర్సీ ధరించి మ్యాచ్‌లు ఆడుతుంటే చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నామని అసోసియేషన్ సెక్రటరీ జయేష్ జియార్జ్ స్పష్టం చేశారు.

మహిళల 100 మీటర్ల పరుగులో విజేత టోరీ బోవి



లండన్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అమెరికాలో అథ్లెట్ టోరీ బోవి మహిళల 100 మీటర్ల పరుగులో కొత్త విజేతగా అవతరించింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈరేసులో టోరీ బోవి షినిష్‌లో నెగ్గింది. ఫైనల్లో కేవలం 0.01 సెకన్ల తేడాతో ఆమె ప్రత్యర్థిని వెనక్కినెట్టింది. టోరీ బావి ఈరేసును 10.85 సెకన్లలో సొంతం చేసుకుని స్వర్ణం గెలుచుకుంది. ఇదిలా ఉంటే ఇదే రేసులో పోటీ పడ్డ ఒలింపిక్ స్వర్ణపతక విజేత ఎలీన్ థామ్సన్ ఐదో స్థానంలో నిలవడం విశేషం. ఫినిష్ లైన్ దగ్గర టోరీ బోవి, మారీ జోసీటా లౌలలో ఎవరు ముందు ఫినిష్‌లైన్‌ను దాటారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. అయితే ఫినిష్‌లైన్ క్రాస్ చేసే సమయంలో మారీ జోసీ తన కాలును ముందుగా లైన్ దాటించినప్పటికీ, టోరీ బోవి మాత్రం తన తలను ముందుగా లైన్ దాటించింది. దీంతో రిఫరీలు ఫినిష్‌లైన్‌ను పరిశీలించి టోరీ బోవిని విజేతగా ప్రకటించారు. ఇక రేసులో మూడో స్థానంలో నిలిచిన డఫ్నె స్కిప్పర్స్ 10.96 సెకన్లతో కాంస్య పతకం గెలుచుకుంది. ప్రపంచఅథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే వంద మీటర్ల రేసులో అమెరికా రెండు పసిడి పతకాలను సాధించింది. శనివారం జరిగిన పురుగుల 100మీటర్ల పరుగులో అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ జమైకా పరుగుల చిరుత ఉసేన్ బోల్ట్‌కు షాకిచ్చి స్వర్ణం సాధించిన విషయం తెలిసిందే.

రాజీవ్ ఖేల్‌రత్న ఆలస్యమైంది

పారా అథ్లెట్ జజారియా



న్యూఢిల్లీ: భారత్‌లో క్రీడాకారులకిచ్చే అత్యున్నత పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్నకి ఎంపికైన తొలి పారా అథ్లెట్‌గా దేవేంద్ర జజారియా వారం క్రితం సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతనితో పాటు హాకీ జట్టు మాజీ కెప్టెన్ సర్దార్ కూడా ఈ పురస్కారానికి ఎంపికైన విషయం తెలిసిందే. అయితే ఈ పురస్కారం 12 ఏళ్ల క్రితమే దక్కాల్సి ఉందని, కానీ ఆలస్యమైంది, కనీసం ఇప్పటికైనా గౌరవం దక్కినందుకు సంతోషంగా ఉందని దేవేంద్ర తాజాగా వెల్లడించారు. 2016 పారా ఒలింపిక్స్‌లో 62.15 మీటర్లు జావలిన్ త్రోని విసిరి దేవేంద్ర బంగారు పతకం గెలిచిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనకి ప్రోత్సాహకంగా ఈ ఏడాది 'టైమ్స్ ఆఫ్ ఇండియా' స్పోర్ట్స్ అవార్డును కూడా జజారియా అందజేసింది. రాజీవ్ ఖేల్‌రత్న పురస్కారానికి ఎంపికవడం చాలా సంతోషంగా ఉందని. కానీ, వాస్తవంగా చెప్పాలంటే పురస్కారం 2..4-05లోనే నాకు రావాల్సి ఉంది. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో 63.97 మీటర్ల సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పి స్వర్ణపతకం గెలిచిన తర్వాత ఈ అవార్డు దక్కుతుందని ఆశించాను. అయితే 12 ఏళ్లు ఆలస్యంగా వస్తోంది. ఇక్కడ నేను ఎక్కువ సంతోషించే విషయం ఏంటంటే, ఒక పారా అథ్లెట్ పేరు ఖేల్ రత్నకి తొలిసారి సిఫారసు చేయడమేనని దేవేంద్ర ఆనందం వ్యక్తం చేశాడు.



అంకుల్ పెర్సికి కోహ్లీ సేన బహుమతి

కొలంబో: శ్రీలంకతో రెండో టెస్టు మ్యాచ్‌లో గెలిచిన అనంతరం శ్రీలంక జట్టు సూపర్ ఫ్యాన్ అంకుల్ పెర్సికి కోహ్లీసేన అరుదైన కానుకను అందజేసింది. ఇంతకీ అంకుల్ పెర్సి ఎవరా అనుకుం టున్నారా, టీమిండియా ఎక్కడ మ్యాచ్ ఆడినా త్రివర్ణ పతాకాన్ని చేతపట్టుకుని గ్యాలరీలో భారత క్రికెటర్లను ఉత్సాహపరచడం మనం చూశాం. అదే విధంగా శ్రీలంకకు అంకుల్ పెర్సి. అంకుల్ పెర్సి వయసు 81 ఏళ్లు. ఈ వయసులో కూడా శ్రీలంక ఎక్కడ మ్యాచ్ ఆడినా ఆ దేశ జాతీయ పతాకంతో సందడి చేస్తుంటాడు. పెర్సికి టీమిండియా అంటే కూడా గౌరవం. అంతేకాదు. భారత జట్టులో కోహ్లీ, రహానె, రైనా, రవిశాస్త్రి తదితరులంటే చెప్పలేనంత ఇష్టం. ఈక్రమంలోనే గాలెలో టెస్టు అనంతరం కోహ్లీ,ధావన్, పెర్సని కలిసి ముందుస్తుగానే పుట్టిన శుభాకాంక్షలు తెలిపారు. జట్టులోని ఆటగాళ్లతో పాటు కోచ్ రవిశాస్త్రి సంతకం చేసిన జెర్సీని శాస్త్రి పెర్సికి అందించాడు.

భారత్ రెజ్లర్ ది గ్రేట్ ఖలీని కలిసిన కోహ్లీ



న్యూఢిల్లీ: శ్రీలంకతో రెండో టెస్టు ముగిసిన అనంతరం ఆదివారం సాయంత్రం టీమిండియా సారథి భారత రెస్లింగ్ స్టార్ ఖలీని కలివాడు. ఆయనతో దిగిన ఫోటోను విరాట్ కోహ్లీ తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. వీరి ఫోటోపై నెటిజన్లు వ్యంగ్యంగా కామెంట్లు చేస్తున్నారు. ఖలీ పక్కన నువ్వొక చిన్న పిల్లాడిలా ఉన్నావ్..నీ టీమ్‌కు ఖలీ అంత పెద్ద బౌలర్ అవసరం అంటూ అభిమానులు తెగ కామెంట్లు చేస్తున్నారు. ట్విట్టర్ ఖలీతో దిగిన ఫోటోలను అభిమానులతో పంచుకున్న కోహ్లీ ద గ్రేట్ ఖలీని కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నాడు. పంజాబ్‌కు చెందిన ఖలీ భారత ప్రొఫెషనల్ రెజ్లర్. ఖలీ పూర్తి పేరు దలీప్ సింగ్ రానా. 7.1 అడుగుల ఎత్తు ఉన్న ఖలీ పక్కన కోహ్లీ చిన్నోడిలా కనిపిస్తున్నాడు. డబ్ల్యుడబ్ల్యులో ఖలీకి ఎంతో ఆదరణ ఉంది.

కీపర్ సాహా...నువ్వు ఇక ఫిక్స్



న్యూఢిల్లీ: భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని టెస్టులకి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, జట్టులో దొరికిన అవకాశాన్ని రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా. తాజాగా శ్రీలంక పర్యటనలో స్పిన్‌కి అనుకూలించిన పిచ్‌లపై ఊహించని బౌన్స్, టర్న్ అవుతున్న బంతుల్ని చాకచక్యంగా అందుకుంటూ అందరి చేత ప్రశంసలు అందుకున్నాడు. ముఖ్యంగా కొలంబో వేదికగా ఆదివారం ముగిసిన టెస్టులో డైవ్ చేస్తూ కుశాల్ మెండిస్, మాథ్యూస్ క్యాచ్‌లను సాహా అందుకోవడంపై కెప్టెన్ కోహ్లీ మాట్లాడుతూ ప్రస్తుతం టెస్టు క్రికెట్‌లో సాహా బెస్ట్ వికెట్ కీపర్ అంటూ కితాబిచ్చాడు. ఊహించని విధంగా బంతులు టర్న్ అయ్యే పిచ్‌ల వద్ద కీపింగ్ చేయడాన్ని నేను బాగా ఆస్వాదిస్తా. ముఖ్యంగా అశ్విన్, జడేజా బౌలింగ్‌లో ఎక్కువ బంతులు వికెట్ కీపర్‌కి వస్తుంటే సమస్యలేదు. కానీ తక్కువ బంతులు మాత్రమే వస్తుంటే, అతి జాగ్రత్తగా కీపింగ్ చేయాలి. బంతి బౌన్స్ అవుతుంటే వేగంగా స్పందిస్తే సరి, ఇవన్నీ కీపింగ్ నేర్చుకునే సమయంలోనే తెలుసుకున్నా, కానీ, కొలంబో పిచ్‌పై ఊహించిన దానికంటే ఒక్కోసారి బంతి ఎక్కువ బౌన్స అవుతూ వచ్చింది. కాబట్టి, నేను దానికి తగ్గినట్లు కీపింగ్ స్టైల్‌ని మార్చుకున్నా అని సాహా వివరించాడు.

గాట్లిన్...గొప్ప అథ్లెట్లలో అతనొక్కడు : బోల్ట్

లండన్: ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో భాగంగా జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో జమైకా చిరుత ఉసేన్ బోల్ట్ కాంస్యంతో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్, కోల్‌మన్ స్వర్ణ,రజతాలు సాధించారు. పోటీ అనంతరం బోల్ట్ మాట్లాడుతూ, నేను ఎదుర్కొన్న గొప్ప అథ్లెట్లలో గాట్లిన్ ఒకడు. గాట్లిన్ పట్ల నాకెప్పుడూ గౌరవమే ఉంటుంది. గొప్ప అథ్లెట్‌గా పేరు తెచ్చుకునేందుకు అతను ఎంతగానో శ్రమించాడు. నా సామర్థ్యం మేరకు నేను పరుగెత్తాను. పోటీల్లో గెలుపు ఓటములు సాధారణం. ప్రస్తుత ఛాంపియన్‌షిప్‌లో నేను స్వర్ణం సాధించలేదని నా పరుగు ఇక్కడితో ఆగిపోదు. దీని వల్ల నా కెరీర్‌లో ఎలాంటి మార్పులు ఉండవు అని అన్నారు. అనంతరం బోల్ట్ గురించి గాట్లిన్ మాట్లాడుతూ, ఉసేన్ బోల్ట్ గొప్ప అథ్లెట్..త్వరంలో అతను అథ్లెటిజం వదిలేస్తున్నాడు. అతన్ని నేనెప్పటికీ గౌరవిస్తూనే ఉంటాను. ఎప్పుడు పోటీల్లో పాల్గొన్నా, పోటీల అనంతరం నేను బోల్ట్‌ని అభినందిస్తాను. అంతేకాదు కౌగిలించుకుని అభినందనలు తెలుపుతాను అని గాట్లిన్ తెలిపాడు.



కోహ్లీ, వివిఎన్ రిచర్డ్స్‌ని తలపిస్తున్నాడు : అరవింద డిసిల్వా



కొలంబో: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీపై శ్రీలంక మాజీ ఆటగాడు అరవింద డిసెల్వా పొగడ్తల వర్షం కురిపించాడు. తన ఆటతీరుతో కోహ్లీ దిగ్గజ క్రికెటర్ వివిఎన్ రిచర్డ్స్‌ని తలపిస్తున్నాడని అన్నారు. భారత్-శ్రీలంక మధ్య రెండో టెస్టు అనంతరం డిసెల్వా మాట్లాడుతూ, కోహ్లీ తన బ్యాటింగ్ శైలితో వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు వివిఎన్ రిచర్డ్స్‌ను తలపిస్తున్నాడు. కోహ్లీ సారథ్యంలో టీమిండియా సరికొత్త శిఖరాలను అందుకోవడంలో ఏ మాత్రం అనుమానం లేదు అని డిసెల్వా అన్నాడు. ఆత్మవిశ్వాసం, దూకుడుతోనే కోహ్లీ తన ఆటలో మెరుగైన ఫలితాలు రాబట్టగులుగుతున్నాడని, ఈనేపథ్యంలోనే అతడు పటిష్టమైన ఆస్ట్రేలియా గడ్డపై రాణించగలిగాడని అన్నారు. మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్ ఇప్పటికే భారత క్రికెట్‌ను మెరుగైన స్థితిలో ఉంచారు. వీరందరినీ మించి కోహ్లీ ఆ దేశ క్రికెట్‌ను అత్యుత్తమ స్థానంలో నిలబెడతాడన్న నమ్మకం తనకు ఉందని డిసెల్వా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

భారత్ క్రీడాకారుల రాఖీ సంబరాలు







వీరేంద్ర సెహ్వాగ్

న్యూఢిల్లీ: సోమవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. పలువురు క్రీడాకారులు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు స్వయంగా రాఖీలు కట్టించుకుంటే మరికొందరు శుభాకాంక్షలతో సరిపెట్టుకున్నారు. ప్రస్తుతం లంక పర్యటనలో ఉన్న టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా ద్వారా అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాదు రాఖీ పౌర్ణమి నాడు తన సోదరిని మిస్సవుతున్నట్లు కోహ్లీ సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకున్నాడు. భారత మహిళా క్రికెటర్ స్మృతి మందాన తన సోదరుడికి రాఖీ కట్టి ప్రపంచలోనే నాబెస్ట్ బ్రదర్‌కి రాఖీ శుభాకాంక్షలు అని ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్ రెండు రోజుల ముందుగానే తన సోదరుడికి రాఖీ కట్టింది.

– ప్రపంచంలో రక్షా బంధన్ జరుపుకుంటున్న వారందరికీ ఇవే నా శుభాకాంక్షలు. ఈ రోజు అక్కతో పాటు ఇంట్లో ఉన్న అందర్నీ మిస్స వుతున్నాను : **విరాట్ కోహ్లీ**

– చిన్నతనంలో సోదరితో గడిపిన సమయాన్ని ఎవరూ మరిచిపోలేరు. అంజు, మంజు, గుంజుకి హ్యాపీ రక్షాబంధన్ శుభాకంక్షలు : **వీరేంద్ర సెహ్వాగ్**

– ప్రపంచంలోనే ఉత్తమ సోదరుడికి హ్యాపీ రక్షాబంధన్ : **స్మృతి మంధాన**

– ఈరోజు సోదరీమణులు చేతికి రాఖీలు కట్టి సోదరుడి పట్ల తమకు ఉన్న ప్రేమను తెలియజేస్తారు. ప్రతిఒక్కరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు.

– ప్రపంచ ఛాంపియన్‌సిప్‌కు ముందు కుటుంబసభ్యులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నా: **సాక్షిమాలిక్**

– నీ సోదరిని ఎలా చూసుకుంటావో ప్రతి మహిళను అలాగే చూసుకో : **మహ్మద్ కైఫ్**

– హ్యాపీ రక్షాబంధన్ : **సైనా నెహ్వాల్**

– ప్రతి ఒక్కరికి రక్షా బంధన్ శుభాకాంక్షలు. మీ సోదరీమణులను కాపాడుతూ, జాగ్రత్తగాచూసుకోండి : **రహానె**



సాక్షి మాలిక్



స్మృతి మంధాన

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.